ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, ఫిబ్రవరి 26, 2008

నాలుగవ సమావేశము, సంపుటము 2 నంబరు 6

సర్వజిత్ నామ సంవత్సర మాఘ బ. 5.

**TUESDAY, THE 26th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 2, NO.6**

**7 PHALGUN, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
# అధికార నివేదిక

## మంగళవారం, ఫిబ్రవరి 26, 2008

### విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ః

3. సభా సమక్షంలో ఉంచిన పత్రము.

4. ప్రకటన ః
   ఎయిడెడ్ కాలేజి లెక్చరర్ల సమ్మె గురించి.

5. అర్జీల సమర్పణ ః

6. ప్రకటన ః
   ప్రకాశం, గుంటూరు ఇతర జిల్లాలలో అకాల భారీ వర్షాలవల్ల నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజి గురించి.

7. ప్రకటన ః
   311వ నియమం క్రింద ప్రస్తావించబడు అంశాల గురించి.

8. ప్రకటన ః
   రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి

9. 2008-2009 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ ః


* * * * *

**ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్**

**మంగళవారం తేది 26 ఫిబ్రవరి, 2008**

**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).**

* * *

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

**కాపు కులాన్ని బి.సి.లో చేర్చుట**

ప్రశ్న నెంబరు: 111 (1171)

శ్రీ పల్లె ర ఘునాథరెడ్డి:

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గౌడ, పద్మశాలి, మున్నూరు కాపు, ముదిరాజ్ కులాలను వెనుకబడిన తరగతుల జాబితా నుండి తొలగించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా;

ఆ) కాపు కులాన్ని బి.సి.ల జాబితాలో చేర్చే ప్రతిపాదన ఉన్న విషయం వాస్తవమేనా;

ఇ) 94 బి.సి. కులాల సంక్షేమానికి ఉద్దేశించిన బడ్జెటును తగ్గించిన విషయం కూడా వాస్తవమేనా;

ఈ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి; ఈ విషయంలో చేపట్టాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

వెనుబడిన తరగతుల సంక్షేను శాఖ మంత్రి (శ్రీ యుం . ముఖేష్ గౌడ్): అధ్యక్షా,

అ) లేదండి.

ఆ) కాపు కులాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చవలసిందిగా ఒక విజ్ఞాపన చేయుడమయింది. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషను ఈ విషయాన్ని పరిశీలిస్తున్నది.

ఇ) లేదండి.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ. యం.యస్. నెంబరు: 23 లోని ముఖ్యమైన అంశంలలో మొదటిది, వెనుకబడిన తరగతుల జాబితాలో నుంచి ఎన్ని కులాలు తొలగించాలి. ఎన్ని కులాలు చేర్చాలి అని నిర్దిష్టమైన ప్రతిపాదన ప్రభుత్వం యొక్క పరిశీలనలో ఏమైనా వుందా. ఈ జి.ఓ .ను రద్దు చేసే ఆలోచన ఏమైనా చేస్తు వుందా. రెండవది ఈ రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ అభ్యుథయ యోజన' పథకం క్రింద 1300 కోట్లతో పది లక్షల మంది చేతి వృత్తుల వారికి ఉపాథి కల్పిస్తామని చెప్పారు. ఇంంతవరకు రాజీవ్ అభ్యుథయ యోజన పథకం క్రింద ఎన్ని కోట్లు ప్రతి ఏట వెచ్చించారు. ఎంత మందికి ఉపాథి కల్పించారు. బి.సి. సంక్షేమం కోసం మురళీధర రావు కమీషన్ 33 సిఫారస్సులు చేసింది. వాటిలో ఎన్ని అమలు చేశారు. మంత్రి వర్గం కూడా 16

సిఫారస్సులు చేసింది. వీటిలో ఎన్ని అమలు చేశారు. next అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకుంటే ప్రత్యేకమైన ప్యాకేజి ఇస్తామన్నారు. 55 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్యపు పెన్షన్ ఇస్తామన్నారు. 25 కేజీల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. దాదాపు 518 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ప్రత్యేకమైన ప్యాకేజి ఏమైనా అమలు చేస్తారా. వీరి పైన ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి. నేను ప్రశ్న అడుగుతున్నాను. నేనేమి ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 1429 వెనుకబడిన కులాల సంక్షేమ హాస్టళ్లు వున్నాయి. 700 పై చిలుకు ప్రవేటు భవనాల్లో వున్నాయి. వీటికి సంవత్సరం నుండి rent కట్టలేదు. కరెంటు ఛార్జీల బకాయి చెల్లించలేదు. ట్యూటర్సుకు జీతాలు ఇవ్వలేదు. వెనుకబడిన కులాల, వర్గాల పిల్లలకు సంబంధించిందే అడుగుతున్నాను. నేను షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు సంబంధించి అడగడం లేదు. అదే విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా 31 వున్నాయి. దీన్ని పెంచే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వుందా.

శ్రీ యం. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, ఇప్పుడు ఉప ప్రశ్న వేసింది. ఈ ప్రశ్నకు, దానికి అసలు ఏమి సంబంధం లేదు. రాజీవ్ అభ్యుథయ యోజన పథకానికి సంబంధించి ఏమి అడుగలేదు.

మిష్టర్ ఛైర్మన్: ర ఘునాథరెడ్డి గారు ఎప్పుడు కూడా డీవియెట్ అవుతారు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : సార్, బి.సి. సంక్షేమము గురించే మాట్లాడినాను. యస్.సి.యస్.టి. ల గురించి మాట్లాడనే లేదు. రైతుల గురించి మాట్లాడలేదు. మొత్తం రికార్డు చూడండి. బి.సి. సంక్షేమము గురించే మాట్లాడాను.

మిష్టర్ ఛైర్మన్: అది గాదండి, మీరు అన్ని క్వశ్చన్స్ వేస్తే ఎలా. బడ్జెట్ పై discussion కూడా వుంది కదా. మీరు పాల్గొంటున్నారు. you are diluting your own question. Minister will answer severally. Question మంచిదే కాని నీవు డైల్యూట్ చేసేశావు.

శ్రీ యం. ముఖేష్ గౌడ్: అధ్యక్షా, బి.సి. కమిషన్ కొరకు జారీ చేసిన ఈ జి.ఓ. యం .యస్ .నెం. 23 కోసం ఆయన ప్రస్తావించారు. ఇది జనరల్ ప్రాక్టిస్. ఏ కులాలు అభివృద్ధి చెందినాయి. ఏ కులాలు ఇంకా తక్కువ అభివృద్ధి చెందాయి అనేది, only Supreme Court direction మీద సమీక్ష కోసం వేసిందే తప్పితే ఈ కులాలను తీసి వేసి ఆ కులాలను చేర్చే విధంగా కాదు. ఇప్పుడు వున్న బి.సి.లో వున్న కులాలను వేటిని తీసివేసే ప్రసక్తి లేనే లేదు. అసలు ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదు. పోతే అది general practice. జి.ఓ. ను రద్దు చేస్తారా అనేది కాదు. సుప్రీమ్ కోర్టు డైరెక్షన్స్, హైకోర్టు డైరెక్షన్స్ పై పడిన జి.ఓ. అది. అది ఒక సమీక్షకు సంబంధించినది. ఆ జి.ఓ. కులాలను తీసివేసి, కులాలను చేర్చే దాని కోసం కాదు. పోతే ఆయన అడిగింది కాపు కులస్తులది. కాపు, తెలగ, బలిజ, వడ్డెర కులాలను బి.సి. జాబితాలో పొందుపర్చడానికి notification 4.7.2007న ప్రచురించటం జరిగింది. అభ్యర్థన ల స్వీకరణకు ఆఖరు తేది 25.07.2007. పబ్లిక్ హియరింగ్ 9.8.2007. కమిషన్ సిట్టింగ్ 10.08.2007లో చేయడం జరిగింది. ప్రస్తుతం ఇది కమీషన్ పరిశీలనలో వుంది. పోతే బడ్జెటు విషయానికి వస్తే, సంక్షేమము నకు సంబంధించిన దానికి ఆయన అడిగారు. దానికి సమాధానంగా 2004-05వ సంవత్సరములో 291 కోట్లు, 2005-06వ సంవత్సరములో 346 కోట్లు, 2006-07లో

430 కోట్లు, 2007-08లో 562 కోట్లు. ఈ సంవత్సరం బడ్జెటులో ఇంకా కాలేదు గాని, 896కోట్లరూపాయలు. గత తొమ్మిది సంవత్సరాలలో వాళ్లు చేసిన బడ్జెటు 1,826 కోట్ల రూపాయలు అయితే, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి బడ్జెటుతో సహామొత్తం 2,500 కోట్ల రూపాయలు. దానికి, దీనికి ఎంత వ్యత్యాసమో కొంచం మీరే గమనించాలి.

శ్రీ బి. చెంగల రాయుడు: అధ్యక్షా, గౌడ, పద్మశాలి, మున్నూరు కాపు, ముదిరాజ్ కులాలను ఒక విధంగా ఇలాంటి ప్రశ్న వేసి, వాళ్లను అవమానపరుస్తున్నారు. వాళ్ల మైండులో ఒక విధమైనటువంటి fear create చేస్తున్నారు. ఎంత message వెళ్లిపోతుంది వాళ్ల దగ్గరికి. కాబట్టి దయవుంచి ఇలాంటి ప్రశ్నలు వేయెద్దు. నా దృష్టిలో ఇదొక చెడ్డ ప్రశ్న.

శ్రీ యం . లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఈ ప్రభుత్వం జి.ఓ.యం .యస్.నెం . 23ను విడుదల చేసింది.ఆ జి.ఓ. యొక్క సారాంశము ఏమిటి. దానిని ఏవిధంగా విడుదల చేశారనేది గౌరవ మంత్రి వర్యులను తెలియజేయవల్సిందిగా కోరుతున్నాను. ఏ criteria, ఏ అంశాలు ప్రాతిపదికగా తీసుకుని ఆ నాలుగు కులాల మీద సర్వే చేసారనేది కూడా ప్రభుత్వం తరుపున వివరణ అడుగుతున్నాను.

శ్రీ యం.ముఖేష్ గౌడ్: అధ్యక్షా, ఇది జి.ఓ. యం .యస్.నెం . 23, నాలుగు కులాల మీద కాదు. మొత్తం బి.సి. కులాలకు చెందిన వారి మీద, ఏ కులాలు అభివృద్ధి చెందాయి. ఏ కులాలు ఇంకా తక్కువగా అభివృద్ధి చెందాయి. సమీక్షకు సంబంధించినది తప్పితే, ఏ కులానికి సంబంధించినది కాదు. వారు ఏదో అపోహపడి ప్రచారం చేయడానికై భావిస్తున్నారు.

ఉ. 10.10

రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ఏ కులాన్నీ ఇందులోంచి తీసివేసే ప్రశ్న లేదు అధ్యక్షా.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, నేను అడిగిన దానిలో ఒక్కదానికి కూడా ఖచ్చితమైన సమాధానం మంత్రి గారి నుంచి రాలేదు. జీవో నెం.23 రద్దు చేస్తారా లేదా అంటే రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్నారు. దానిని రద్దు చేస్తారా లేదా చెప్పాలి. రాజీవ్ అభ్యుదయ యోజన పథకం కింద మినిస్టరు గారు చెప్పాలి. చేనేత కార్మికుల గురించి చెప్పలేదు. మంత్రి వర్గ సిఫారసుల గురించి, కరెంటు ఛార్జీల గురించి చెప్పలేదు. వీటన్నిటి గురించి చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, రాజీవ్ అభ్యుదయ యోజనకి ఈ ప్రశ్నకి అసలు సంబంధమే లేదు. సంక్షేమ బడ్జెట్ తక్కువ అయిందని అడిగారు. తక్కువ కాలేదని చెప్పాము. మీరు 9 సంవత్సరాలలో ఎంత పెట్టారో, మేము 5 సంవత్సరాలలో ఎంత పెట్టామో చెప్పాము. అంతే గాని రాజీవ్ అభ్యుదయ యోజనకి వేరే ప్రశ్న వేస్తే తప్పకుండా సరైన సమాధానం చెబుతాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : బడ్జెట్ చాలా ఎక్కువ పెట్టామని చెబుతున్నారు. 2004-05 లో రూ.263 కోట్లు మాత్రమే పెట్టారు. పేపర్సు ఉన్నాయి. 2005-06 లో రూ.300 కోట్లు ఖర్చు చేశారు. 2006-07లో రూ.391 కోట్లు, 2007-08 లో రూ.533 కోట్లు ఖర్చు చేశారు. మాది ప్రణాళికా బడ్జెటు. ఇప్పుడు లక్ష కోట్ల బడ్జెటు. ఇందులో 0.5% కూడా లేదు. చాలా ఎక్కువ పెట్టామని గొప్పగా చెబుతున్నారు. 52% బి.సి.లు ఉన్నారు. అధ్యక్షా, తమరు కూడా బి.సి.కి సంబంధించిన వారే. 52% వారికి 0.5% కూడా లేదు. చాలా తక్కువ.

శ్రీ దాడి వీరభద్రరావు : జీవో 23 ని సుప్రీం కోర్టు ఆర్డరు ప్రకారం ప్రభుత్వం రెవ్యూ చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పుడు ఏ కులాన్నీ తీసివేసే ప్రసక్తి లేదని అన్నారు. జీవో 23 ప్రకారం రెవ్యూ చేసి, ఏ కులాన్నీ తీసివేసే అవసరం లేదని బైండింగ్ ఇచ్చి, ఈ 23 జీవోను ఎప్పటిలోగా రద్దు చేస్తారు?

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, ఇది జనరల్ ప్రాక్టీస్.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, అసలు జీవోలో ఏ కులాన్నీ తీసివేయమని లేదు. It is revision committee on Supreme Court direction. అధ్యక్షా, ఈ జీవో పంపుతున్నాను. దీనిలో ఏ కులాన్ని పెట్టమని గాని, తీసివేయమని గాని లేదు. జీవో చదవకుండా దాని మీద లేనిపోనివి రాజకీయ ఉపన్యాసం చేసి, తీస్తారా ఉంచుతారా అంటే? అసలు జీవో 23 ను చూశారా మీరు? ఎందుకు మాట్లాడతారు?

శ్రీ దాడి వీరభద్రరావు : సమీక్ష చేయమని ఉందా? దేనికి సమీక్ష చేస్తారు? స్పష్టం చేయండి. ఏం చేయమన్నారు? ఏదీ తీసివేయడానికి కాదా? మరి అనవసరమైన జీవో ఇష్యూ చేశారా?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : ఇది దేశానికి సంబంధించిన సమస్య. సుప్రీం కోర్టు డైరెక్షన్ ప్రకారం రెవ్యూ చేయాలన్నపుడు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ప్రశ్న. అన్ని రాష్ట్రాలూ కమిషన్స్‌ను ఎపాయింట్ చేశాయి to review for every 10 years. It is a mandatory.

శ్రీ బి. నారాయణ రావు : అధ్యక్షా, బి.సి. సంక్షేమ మంత్రి గారిని మాట్లాడనివ్వరా? చేతు లెత్తి దణ్ణం పెట్టి అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : నారాయణ రావు గారూ, ప్రశ్న వేసింది రఘునాథరెడ్డి గారు. ఇంతమందిని ఎలవ్ చేశాను. మీరూ మాట్లాడేరు. మినిస్టరు గారున్నారు. మిమ్మల్ని నలుగుర్ని ఎలవ్ చేశాను. Minister has got joint responsibility of the cabinet. How can you point out?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : బిసి మినిస్టరు గారు మాట్లాడలేదా? మాట్లాడేరు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు అడిగేరు, ఆయన సమాధానం చెబుతున్నారు. రాజీవ్ అభ్యుదయ యోజన కింద వేరే క్వశ్చన్ వేయమన్నారు. బడ్జెట్ తక్కువ చేయలేదని అన్నారు. మీరు అడిగిన వాటికి మినిస్టరు గారు సమాధానం చెప్పేరు కదా.

శ్రీ ఎం. లక్ష్మీనారాయణ : మినిస్టరు గారు సమాధానం చెబుతూ వుంటే, ఇతర మంత్రులు కలగజేసుకుని మాట్లాడుతున్నారు. అలా వేరే మినిస్టరు కలగజేసుకుని మాట్లాడవచ్చా? ఇది సభ సాంప్రదాయమా?

MR. CHAIRMAN: They have right to explain. మీరెట్లా మాట్లాడుతున్నారు లక్ష్మీ నారాయణ గారూ?

శ్రీ దాడి వీరభద్రరావు : జీవోని రద్దు చేస్తారా లేదా? సమీక్షని పూర్తి చేయించి, జీవోను ఫలానా తేదీ లోగా రద్దు చేస్తామని ప్రకటన చేస్తారా లేదా?

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, ఇది కోర్టుకు సంబంధించిన విషయం. జనరల్ ప్రాక్టీస్‌గా వారు బి.సి. కమిషన్‌ను అడిగేరు. మీ పని, వాళ్లను చేర్చడం, వీళ్లను తీసివేయడం తప్ప వేరే సమీక్ష చేస్తారా అంటూ అడగటం జరిగింది. దానికి స్పందించి, గవర్నమెంటు కమిషన్ వారికి రాయడం జరిగింది. దానికి సంబంధించి, సమీక్ష చేయమని జీవో నెం.23 ఇవ్వడం జరిగింది. దీనిని వీరు రాజకీయంగా వాడుకుందామనుకుంటున్నారు. ఏ కులాన్నీ తీసివేసే సమస్య లేదు. వారు అపోహ పడుతున్నారు. ఆ సమస్య లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సమాధానంలో స్పష్టత లేదు. సమీక్షకు మీరు పంపించారు. అటువంటపుడు వారు డెఫినిట్‌గా కొన్ని కులాలను తీసివేయవచ్చు, మానెయ్యవచ్చు. వారి చేతులలో పెట్టినట్లే లెక్క. సమీక్ష పూర్తి చేసి, ఎవరినీ తీసివేయమని చెప్పి, ఇన్ని రోజులలో, ఇన్ని నెలల్లో జీవోను తప్పని సరిగా రద్దు చేస్తామని స్పష్టంగా చెప్పడం లేదు.

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : ఇప్పటికీ సమీక్ష జరుగుతోంది. పోయిన రెండు మూడు నెలల కిందట కూడా సమీక్షలు జరిగాయి. ప్రతి జిల్లాలో కమిషను టూర్సు పోవడం జరిగింది. సమీక్ష కంటిన్యూ అవుతోంది. సమీక్ష అయినాక ఆయన అడిగిన దానికి ఆలోచన చేస్తాము అధ్యక్షా.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దయచేసి, మనం మామూలుగా ఈ విషయాన్ని ఒకరికొకరం సరిగా అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేద్దాము. ఈ జీవో ఇవ్వడం అనేది రాష్ట్ర ప్రభుత్వం తనంతట తానుగా ఒక రాత్రి ఆలోచించి, తెల్లారేసరికి ఇచ్చినది కానే కాదు. సుప్రీం కోర్టు డైరెక్షనును ఉద్దేశించి, వారు డైరెక్షను ఇస్తే అది దేశం మొత్తానికి సంబంధించింది అయినప్పటికీ, ఏ రాష్ట్రానికా రాష్ట్రం ఆ స్పిరిట్‌ను దృష్టిలో ఉంచుకుని, జీవో ఇవ్వాలి. ఈ జీవో చూస్తే, periodic revision of the list by the Government. The Government may at any time and shall at the expiration of ten years from coming into force of this act at every succeeding ten years and thereafter undertake revision of the list with a view to excluding such lists those classes which have ceased to be BC Classes or for inclusion of such list new

backward classes in pursuant to the directions of the Hon'ble Supreme Court of India, the State Government has issued the G.O.

సార్, ఇది మామూలుగా భారత రాజ్యాంగంలో ఇచ్చిన రిజర్వేషన్సును 10 సంవత్సరాల కొక సారి మరల ఆలోచించమని ఏ విధంగా అవకాశం ఇచ్చారో, అలాగే దీనిని సమీక్ష చేసుకోడానికి అవకాశం ఇచ్చినట్లు, అలాగే ఇప్పుడు కూడా సుప్రీం కోర్టు జడ్జిమెంటును దృష్టిలో ఉంచుకుని ఈ కమిటీ వేయడం జరిగింది. మన ఇష్టం వచ్చినట్లు క్లోజ్ చేయడం కాదు. For every 10 years రెవ్యూ చేసుకుంటారు. దయచేసి అర్థం చేసుకోండి.

ఉ. 10.20

బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌లో సంపన్నులై వీరు బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ట్రీట్ కావాల్సిన పనిలేదన్న వారిని మిన హాయించడం, లేదూ కొత్తగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌లో ఎవరైనా చేర్చాలి అన్న ఈ ప్రక్రియని రెండు వైపులా ఈ ప్రక్రియ చేయాలన్న ఆ స్పిరిట్‌తో ఇవ్వడం జరిగింది. దయచేసి అర్థం చేసుకోండి. ఇది రద్దు చేస్తే అయిపోతుందని కానీ, సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ని దృష్టిలో పెట్టుకొని దీంట్లో ఉన్న స్పిరిట్ అంత రార్థం అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఆర్థికంగా బాగా ఉంటే తీసివేయాలంటే తీసేస్తామని అన్నారు. దీంట్లో స్పష్టత కావాలి. ఎవర్ని తీసివేయడం లేదని మంత్రి గారు అంటున్నారు. తీసివేయాల్సి వస్తే తీసే స్తామని అంటున్నారు. దీంట్లో ఆంబిగ్యుటి ఉంది.

శ్రీ కె. రోశయ్య : మరో మారు నేను చెపుతున్నాను. భారతరాజ్యాంగం పది సంవత్సరాలకు ఒకసారి రిజర్వేషన్స్‌పై పునః సమీక్ష చేసుకోవాలని చెప్పింది. అంటే తీసేస్తున్నామా? తీసేశారా? ఏ ప్రభుత్వం వచ్చినా రాజ్యాంగాన్ని తీసిఅవతల పెట్టవచ్చునే మాట ఎట్లా మాట్లాడుతున్నారు?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : ఏ ఏ కులాలను చేర్చారు. ఏ ఏ కులాలను తీసి వేస్తారు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : రఘునాథరెడ్డి గారు మీరు చెప్పినట్లు నడవమంటారా? సుప్రీంకోర్టు జడ్జి మెంట్‌ని దృష్టిలో పెట్టుకొని ఒక కమిటి వేసి, ఆ కమిటి పరిశీలన చేయాలంటే, మీరు వేస్తారా, వేయరా, మాకు చెప్పండి అంటే ఎట్లా. మీలాంటి చదువుకొన్న వారిక, ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్న ఎట్లా ఉండాలి, సమాధానం ఎట్లా ఉండాలి తెలుసు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : నాలుగు కులాలను పరిశీలిస్తామని అన్నారు.

శ్రీ కే. రోశయ్య : అప్లికేషన్స్ అనేకం ఉంటాయి. వాటిని కమిటి పరిశీలన చేస్తుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఏ కులాన్ని ఉంచుతారు, ఏ కులాన్ని తీసేస్తారు అన్నదానిపై స్పష్టమైన హామీ ఇవ్వలేదు. ఇన్ని రోజుల్లోపల దీన్ని రద్దు చేస్తామన్న హామీ కూడా ఇవ్వలేదు. కాబట్టి ప్రభుత్వ వైఖరికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.సి.లు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎమ్. ముఖేష్ గౌడ్ : గౌరవ సభ్యులు కాపు అని ఒక క్వశ్చన్ వేశారు. దానికి చెప్పాను. 36 కులాల నుండి ఇటువంటి అభ్యర్థనలు వచ్చాయి. బి.సి. కమీషన్ పరిశీలిస్తున్నది. ఒక కులానికి సబంధించి కాదు.

**ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు**

ప్రశ్న నెం 112 (737). సర్వశ్రీ జూపూడి ప్రభాకరరావు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ఇంటర్మీడియెట్ పరీక్షలలో 60 శాతం మార్కులకు పైగా పొందిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు పొందడానికి అర్హులని సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ఒక సర్క్యులరును జారీ చేసిన విషయం వాస్తవమేనా ?

ఆ) దీనివల్ల, రాష్ట్రంలోని అనేక మంది ఎస్.సి/ఎస్‌టి విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతుందనే విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, 60 శాతానికి పైగా మార్కులు పొందడం కోసం ఎస్.సి/ఎస్‌టి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు తీసుకుంటున్న చర్యలేమిట?

<u>సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్)</u>

అ) అవునండీ.

ఆ) లేదండి. 60 శాతం మార్కు పరిమిత వర్తింపును కలిగివుంటుంది. కామన్ ఎంట్రెన్స్ టెస్టు ద్వారా కాకుండా 12వ స్టాండర్డ్ పరీక్ష మార్కుల ఆధారంగా అడ్మిషను జరిగే ప్రైవేటు విద్యా సరస్థలు నిర్వహిస్తున్న వృత్తికోర్సులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. అన్ని వృత్తి కర్సులలో కామన్ ఎంట్రెన్స్ టెస్టు ద్వారా మాత్రమే అడ్మిషన్లు వర్తిస్తుంది. అనిన వృత్తి కోరుసలలో కామన్ ఎంట్రన్స్ టెస్టు ద్వారా మత్రమే అడ్మిషన్లు జరుగుతున్నాయి. అందువల్ల, పై సర్క్యులరు ఆదేశాలు మన రాష్ట్రానికి వర్తించవు.

ఇ) 60 శాతానికి పైగా మార్కులు పొందడం కోసం ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు విద్యాశాఖ, ఎ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఇ.ఇ.ఎస్. అన్నీ చర్యలుతీసుకుంటున్నాయి.

★★★

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, కేంద్రంలో ఉన్న సోషల్ జస్టిస్ మంత్రి మీరాకుమారి గారు 24.10.2007న ఒక డి.ఓ. లెటర్ భారతదేంలోని అన్ని రాష్ట్రాలకు యూనియన్ టెరిటరీలకు పంపించడం జరిగింది. దీన్ని ప్రధానంగా స్పీడ్ పోస్టులో పంపించారు. దేశంలో ఉన్న దళిత విద్యార్థు లందరూ ప్రభుత్వాలు ఇచ్చె సాంఘీక సంక్షేమ హాస్టళ్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల ద్వారా, కాలేజీల ద్వారా విద్యని అభ్యశిస్తున్నారు. కాలేజీలను ఉపయోగించుకొని పైకి వస్తున్న సమయంలో ఇంటర్మీడి యట్‌లో 60 శాతం మార్కులు రాకపోతే డిగ్రీలో స్కాలర్‌షిప్ ఇవ్వడానికి వీల్లేదన్న జి.ఓ.ని కేంద్ర మంత్రి గారు చాలా స్పష్టంగా తెలియజేశారు. I am directed to refer this subject mentioned above and to say that the Government of India have decided to issue the centrally sponsored schemes of post-matric scholarship to students belonging to the SCs through the Eleventh Five Year Plan. (a) In the case of professional courses, it is available only to those students who are admitted against free seats whether in the Government or in Private Institutions (b) In the case of Private Institutions whether admissions on the basis of 12th standards maintaining marks minimum of 65%. అంటే 65% రాకపోతే Whether it is private or public whether free or fee. దళితులకు ఇవ్వరాదని ఒక దారుణమైన జి.ఓ.ని ఇవ్వడం జరిగింది. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న దళిత కుటుంబాలు, కాస్తో కూస్తో ప్రభుత్వ ఉద్యోగాలు అందుకొంటున్న తరుణంలో మా పైన రోకటి బండలాగా ఇంత భయంకరమైన జి.ఓ.ని జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి సాంఘీక సంక్షేమ శాఖకు కొంత ఫండ్ వస్తుంది. 65% మార్కులు లేకపోతే 35% మార్కులతో పాసైతే చాలని మన సర్టిఫికెట్స్ తీస్తున్నాము.

CHAIRMAN : What is your supplementary?

శ్రీ జూపూడి ప్రభాకరరావు : ఈ జి.ఓ.ని వెంటె విత్‌డ్రా చేయాలి డా. రాజశేఖరరెడ్డి గారు దళితుల కోసం....

మిస్టర్ ఛైర్మన్ : మీరే డైరెక్షన్ ఇస్తున్నారు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : చేయమని అడగుతున్నాము. డిమాండ్ సార్ ఇది.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, సెప్టెంబరు 24, 2007న సంవత్సరంలో ఆ జి.ఓ. ఇచ్చారు. కరక్టే. నేను మొదటే చెప్పాను. ఆ జి.ఓ. ప్రైవేటు విద్యా సంస్థల్లో పన్నెండవ తరగతికి డైరె క్టుగా అడ్మిషన్స్ పొందిన వారికి 60 శాతం మార్కులు నిబంధన ఉంది. కానీ ఈ జి.ఓ. మన రాష్ట్రానికి వర్తించదు. కాబట్టి గౌరవ సభ్యులు ఆందోళన చెందాల్సిన పనిలేదు. మిగతా రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉంటే ఉండవచ్చు. రాష్ట్రంలో వృత్తి విద్యా కోర్సుల్లో ప్రైవేటు విద్యా సంస్థల్లో, గవర్నమెంట్ విద్యా సంస్థల్లో కూడా through common entrance test pass అయిన వారికి అడ్మిషన్ ఇస్తాము. కాబట్టి ఏ విధమైన ఆందోళన చెందక్కరలేదు. మనకు సంబంధం లేదు. మన రాష్ట్రానికి అది వర్తించదు. దీన్ని రద్దు చేయాలంటారు ఎందుకు.

శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇంటర్మీడియట్ చదువుతారు, డిగ్రీ కాలేజీలో చేరడానికి కామన్ ఎంట్రెన్స్ ఎక్కడ ఉంది? కామన్ ఎంట్రెన్స్ లేదు కదా. అందువల్ల వారు తీవ్రంగా నష్టపో తారు.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ : ఈ జి.ఓ. వృత్తి విద్యా కోర్సులకు మాత్రమే. ఈ జి.ఓ. మన రాష్ట్రానికి వర్తించదు.

శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మన రాష్ట్రంలో యింప్లిమెంట్ కావడం లేదు కాబట్టి దాని గురించి పట్టించుకోవాల్సిన పనిలేదని చెపుతున్నారు. 60 శాతం మార్కులు ఉన్న వారికి స్కాలర్‌షిప్స్ ఇస్తారని అనడం దారుణం. ఎస్.సి.లకు మెరిట్ బేసిస్‌పై స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని లేదు. ఆర్థిక పరమైన, ఫైనాన్షియల్ స్టేటస్ చూసి ఇస్తారు. ఎస్.సి. విద్యార్థులకు గవర్నమెంట్ దయా దాక్షిణ్యాలపై ఆధారపడి స్కాలర్‌షిప్స్ తీసుకోవాల్సిన పని లేదు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి ఎస్.సి. లపై ఎంత చిత్తశుద్ధి ఉందో దీన్ని బట్టే తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కాబట్టి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకు వచ్చి జి.ఓ. రద్దు చేసే ప్రయత్నం చేస్తుందా? ఎప్పటిలోపు జి.ఓ. రద్దు చేస్తారో ప్రభుత్వం చెప్పాలి.

ఉ. 10.30

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఈ ప్రభుత్వం స్కాలర్‌షిప్స్ అచీవ్‌మెంట్‌కు అవకాశం కల్పిస్తున్నారు . మీరు అచీవ్‌మెంట్‌కు ఏమేమి పెరామీటర్సు గుర్తిస్తున్నారు?

శ్రీ పిల్లి సుభాస్ చంద్రబోసు: మేము ఏ ఒక్క విద్యార్థినీ మినహాయించడం లేదు. అసలీ జీవో మనకు వర్తించనపుడు ఎందుకు సభ్యులు ఇంత ఆందోళన పడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇది మన రాష్ట్రానికి అప్లికబుల్ కాదు.

శ్రీ సిహెచ్. సీతారాములు: అధ్యక్షా, ఈ జీవో మన రాష్ట్ర ప్రభుత్వానికి వర్తించదంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి జీవో ఇచ్చి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా ఉంది కాబట్టి, ఇది మన రాష్ట్రానికి వర్తించకుండా చర్యలు తీసుకోడానికి ఈ ప్రభుత్వం నుంచి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దయచేసి మనం ఉన్నటువంటి వాస్తవాన్ని గుర్తించాలి. ఈ జీవో కేంద్ర ప్రభుత్వం నుంచి జారీ అయింది. అయితే బోసు గారు చెప్పినటువంటి రీతిలో మనకు ఎంట్రన్సు టెస్టు ఉంది కాబట్టి, ఇది మనకు వర్తించదు. రెండవ సమాచారం కూడా చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వ జీవో కాబట్టి మనకు వర్తించదు అనే భావంతోనే ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు స్వయంగా మీరాకుమార్ గారితో ''అమ్మా ఇది మా రాష్ట్రానికి వర్తించదు, మాకు దీనితో సంబంధం లేదని'' స్పష్టీకరించడం జరిగింది. ఇది ఒక మాట ఒక రాష్ట్రం నుంచి చెప్పినంత మాత్రాన దేశం మొత్తాన్ని దృష్టిలో పెట్టుకుని వారిచ్చిన జీవోను విత్‌డ్రా చేస్తే బాగుంటుందని డిమాండు చేస్తే, రైట్ అవుతుందా? కాని మన స్టాండు స్పష్టంగా ముఖ్యమంత్రి గారు మీరా కుమార్ గారిని కలిసి

వ్యక్తీకరించడం జరిగింది. దయచేసి ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదు. మన రాష్ట్రంలో మన పద్ధతులు మనకు ఉన్నాయి. అందరికీ సహాయం చేసే ఉద్దేశ్యంతోనే దీనిని తీసుకోవడం జరిగింది.

**గిరిజన విశ్వవిద్యాలయ స్థాపన**

ప్రశ్న నెం. 113(1258)

సర్వశ్రీ చుక్కా రామయ్య, దాచూరి రామిరెడ్డి, ఎం.వి.ఎస్. శర్మ, బాలసుబ్రహ్మణ్యం విటపు.

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ). మధ్య ప్రదేశ్‌లో మాదిరిగా గిరిజన సంస్కృతి, ఆచారాల పరిశోధన, పరిరక్షణ కోసం ఒక గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ). అయితే ఆ వివరాలేమిటి?

గిరిజన సంక్షేమ శాఖా మంత్రి ( శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ ) :

అ). లేదండీ.

ఆ). ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, గిరిజనులలో చాలా విజ్ఞానం ఇమిడి ఉంది. ఇది నేనంటున్న విషయం కాదు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఒకతను రీసెర్చి చేసి, భారతదేశంలోని గిరిజనులలో ఎంతో సంస్కృతి, విజ్ఞానం ఇమిడి ఉందని, అతను తన ఆవేదనను వ్యక్తం చేశాడు. చేయడమే కాదు, నాకు సోర్సెస్ ఎక్కడా దొరకడం లేదు. సెకండరీ సోర్సెస్ నుంచి నేను తీసుకువస్తున్నానని అతను తన ఆవేదనను వ్యక్తం చేశాడు. కాబట్టి దీని దృష్ట్యా ప్రభుత్వం ఒక గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ఏమైనా నిర్ణయం తీసుకుంటే, సమంజసంగా ఉంటుందని మంత్రి గారిని దీనిపై రియాక్టు కావాలని అడుగుతున్నాను.

డా. శ్రీమతి కె. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, మనకి 33 గిరిజన తెగలున్నాయి. అందులో మెజారిటీ ఫారెస్టులో ఉంటున్నాయి. ఇప్పుడు మనం ఆల్టర్నేట్ మెడిసిన్‌లాగా ఆయుర్వేదాన్ని దృష్టిలో పెట్టుకుని, దానిని తీసుకుంటున్నపుడు మనకు కావలసిన వనరులు ఫారెస్టులో ఉన్నాయి. కావలసిన చెట్లూ అవీ ఒక గిరిజనులు మాత్రమే గుర్తించగలరు. మామూలు వాళ్లు ఎవరూ గుర్తించలేరు. ఎవరైనా ఏదైనా ప్రత్యేకమైన వృక్ష సంపద కావాలంటే మనం ఆ గిరిజనులనే ఆశ్రయించాల్సి ఉంటుంది. వాళ్ల సంస్కృతిలో ఉన్నటువంటి వృక్ష సంపద ప్రయోగాలు వాటి గురించి తెలుసుకోవడం చాలా అవసరం. వీటిని దృష్టిలో పెట్టుకుని మనం గిరిజనుల ఆచారవ్యవహారాలు, సంస్కృతి పెంపొందించడానికి మనకు

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా కూడా వారు ఇంకా ఇంత అట్టడుగున ఎందుకు ఉన్నారో ఆలోచించడానికి ఒక గిరిజన విశ్వవిద్యాలయాన్ని పెట్టాలని, ఆ విషయమై తమరు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : నిన్న గవర్నరు గారి ప్రసంగంలో ప్రతి జిల్లాలో ఒక యూనివర్సిటీని పెట్టడానికి ప్రభుత్వం సుముఖంగా ఉంది అన్న మాట వారు చెప్పడం జరిగింది. కేవలం ఒక భాష కొరకే ద్రవిడ యూనివర్సిటీని కుప్పంలో పెట్టారు. గిరిజన ప్రాం తాలు మొత్తానికి సంబంధించిన, గిరిజనుల కల్చరును కాపాడటానికి సంబంధించిన యూనివర్సిటీని పెట్టడానికి ప్రభుత్వం ముందుకు వస్తే దేశానికి అంతటికీ ఇది ఆదర్శం అవుతుంది. మనకంటే ముందుగా అడ్వాన్సు అయి మధ్యప్రదేశ్‌లో దీనిని పెట్టారు. కాబట్టి, దానిని గురించి ఆలోచించవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వి. ఎస్. శర్మ: అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది, మనం ఫారెస్టు కన్సర్వేషను ఎన్విరాన్‌మెంట్ చాలా సీరియస్ ఇష్యూస్‌గా మన ముందుకు వస్తున్నాయి. ఈ రెండింటిలో గిరిజనులకు స్వాభావికంగా నైపుణ్యం ఉంది. వాళ్లు ఉన్న ప్రాంతాలలో అడవులు, వన్య మృగాలు సంరక్షించబడుతున్నాయి. సాంప్రదాయకమైన ఆయుర్వేదం కొండవాగు ప్రాంతాలలో నీటి వనరుల పరిరక్షణ వీట న్నింటిలోనూ గిరిజనులకు సహజమైన శక్తిని వెలికితీయాలంటే తప్పనిసరిగా ప్రత్యేకమైన యూనివర్సిటీని పెట్టవలసిన అవసరం ఉందని, ఆ ప్రాంతాలలో చదువుకున్న గిరిజనులు కోరుతున్నారు. అలాగే గిరిజనులను స్టడీ చేస్తున్న మేధావులందరూ కూడా, ఆంధ్రా యూనివర్సిటీలో ఉన్న వారు కూడా దీనిని ఆంధ్రాయూనివర్సిటీ నుంచి చేయలేమని చెబుతున్నారు. వారందరి విజ్ఞప్తిని మంత్రి గారు పరిశీలించి, ఈ విషయమై తప్పనిసరిగా సానుకూలంగా ప్రకటన చేయాలని వారిని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా గౌ. గిరిజన శాఖా మంత్రి గారిని ఒక మాట అడుగుతున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి జిల్లాలో ఒక యూనివర్సిటీని పెట్టాలని సంకల్పించడం చాలా మంచి సంకల్పం. మంచి ఉద్దేశ్యం. ఇప్పుడు పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో గిరిజన విశ్వవిద్యాలయం కూడా నెలకొల్పడానికి తప్పకుండా మీరు చర్యలు చేపట్టాలని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

SRI B. KAMALAKER RAO: Mr. Chairman, sir, I would like to bring to the notice of the Hon'ble Minister for Tribal Welfare, Government of Andhra Pradesh that we have a major chunk of tribal population spread over various parts of the State particularly in remote and agency areas. Various educational institutions have been set-up for providing education to the tribal people. As suggested by the earlier speakers and while agreeing with their views and versions, on the lines of the State of Madhya Pradesh which had already set-up an exclusive University for the benefit of the tribal students, I also request the Government to kindly initiate immediate necessary action and establish a separate University for the Tribal students so as to promote and encourage their hidden talent and skills in various walks of life. Further, by virtue of identifying the hidden skills and

specialized talent of the tribal students, the society at large would be benefited a lot.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చుక్కా రామయ్య గారు, వారితో బాటు చాలా మంది పెద్దలు గిరిజనుల కొరకు ప్రత్యేకంగా ఒక యూనివర్సిటీ కావాలని అడిగేరు. మంచి సలహాలు ఇచ్చారు. వారికి నా ధన్యవాదాలు. గిరిజనుల మీద మీ అందిరికీ ఈ ఉద్దేశ్యం ఉండటం చాలా సంతోషదాయకం. నా వద్ద ఉన్న సమాచారం చెబుతున్నాను. ఇప్పుడు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వారు గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చారు. దేశంలో ఉన్నత విద్యలో నూటికి 10 మంది మిగతా వర్గాల వారు చదువు కోడానికి పోతూ వుంటే, గిరిజనులలో వెళ్లే వారి సంఖ్య 4.86 శాతం మాత్రమే. వారే కాలేజీలకు విద్యకై వెడుతున్నారు. అదే విధంగా మహిళలైతే 3.4 శాతం మాత్రమే వెడుతున్నారు. ఇటువంటి సందర్భంలో ప్రత్యేకంగా ఒక గిరిజన యూనివర్సిటీని ప్రారంభిస్తే బాగుంటుందని మానవ వనరుల అభివృద్ధి శాఖ వారు సలహా ఇచ్చారు. దానిని దృష్టిలో పెట్టుకుని, పోయిన డిసెంబరులో కేంద్ర ప్రభుత్వం మధ్య ప్రదేశ్‌లో అమర్‌కంటక్‌లో ఒక గిరిజన విశ్వవిద్యాలయాన్ని పెట్టడానికి ఇందిరా గాంధీ గిరిజన విశ్వవిద్యాలయం పేరిట దానిని నెలకొల్పడానికి ఒక బిల్లు పెట్టారు. ఆ బిల్లు పాసయింది. 11 వ పంచవర్ష ప్రణాళికలో అమర్‌కంటక్‌లో ఈ విశ్వవిద్యాలయాన్ని పెట్టాలని, మొదటి సంవత్సరం దానికి రూ.60 కోట్లు ఖర్చు పెట్టాలని, తర్వాత ప్రతి సంవత్సరం రికరింగ్ ఎక్స్‌పెండిచర్ రూ.12 కోట్లు ఖర్చు చేయాలని ఒక బిల్లు పాస్ చేశారు. ఎందుకంటే దేశంలో ఉన్న ఈ గిరిజన ప్రాంతాలను రెండు భాగాలుగా చేయడం జరిగింది. ఈశాన్య ప్రాంత రాష్ట్రాలలో ఉన్న గిరిజనులు ఎక్కువ ఉన్నారు. 90 శాతం మంది గిరిజనులు అక్కడ ఉన్నారు. అందువల్ల దానిని 6వ షెడ్యూలులో చేర్చడం జరిగింది. ఇకపోతే, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ,ఛత్తీస్‌ఘడ్, మహరాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ ఇవన్నీ కలిపి, భారతదేశంలో ఉన్న గిరిజనులను 5వ షెడ్యూలులో చేర్చారు.

ఉ.10.40

ఈ 5వ షెడ్యూల్డులో ఉన్న ఈ గిరిజనులకొరకు ఈ యూనివర్శిటీని అమరకంట, మధ్య ప్రదేశ్‌లో బిల్లుపాస్ అయిపోయింది. దానికి 11వ పంచవర్ష ప్రాణాళికలో దానికోసం ఏర్పాటు చేయడంజరుగుతుంది. దానికి ఎంత నిధులు ఇవ్వాలో కూడా నిర్నయం తీసుకోవడం జరిగింది.

అందులో కూడా ఇంకొక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎక్కడైతే గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు, ప్రాంతం ఉందో. అటువంటి చోట రీజినల్ సెంటర్స్‌ను కూడా పెట్టుకోవచ్చు. ఈ యూనివర్శిటీకి అనుసంధానం చేస్తూ, వాళ్లు నిర్నయం తీసుకోవడం జరిగింది. ఈ రీజినల్ సెంటర్స్ ఇక్కడ మన యూనవర్శిటీతోటి కూడా మనం అనుసంధానం చేసుకోవచ్చు. అటువంటి అవకాశం కూడా వాళ్లు కల్పించారు. మనం ఆ యూనివర్శిటీ నెలకొల్పగానే, మన ప్రభుత్వం నుంచి ప్రతిపాదన పంపించి, మన రాష్ట్రంలో ఒక రీజినల్ సెంటర్ ఏర్పాటు చేయడానికి తప్పక ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

ఆ విధంగా మనం, ఈ గిరిజనుల యొక్క సంస్కృతిగాని, వాళ్ల ఆచారవ్యవహారాలు గాని. గౌరవనీయులైన రాజ్యలక్ష్మీగారు చెప్పినట్లుగా, వైద్యం, ఆరోగ్య విషయంలో అన్నీ కూడా మనం

చూసుకోవడానికి ఆయుర్వేదిక్ ఇవన్నీ కూడా సంబంధించిన విషయాలు చాలా ఉన్నాయి. ఉన్నతవిద్య విషయం, పరిశోధన అవకాశాలు పెంపొందించుకోవడం కానివ్వండి, గిరిజన కళలు కానివ్వండి, సంస్కృతి గానివ్వండి, సాంప్రదాయాలు, భాషలు, వైద్య విధానం, ఆచార వ్యవహారాలు గాని, ఆటవీ వ్యవస్థ మీద ఆధారపడ్డ ఆర్థిక వ్యవస్థ గురించి గాని, ప్రకృతివన రులను ఏవిధంగా మనం ఉపయోగించుకోవచ్చు అనే విషయం మీద కానివ్వండి. ఆ అంశాల మీద ప్రచారం చేయడం కానివ్వండి. ఈ విధంగా ఎన్నో కార్యక్రమాలు చేసుకోవడానికి అందులో అవకాశం ఉంది.

తప్పనిసరిగా, ఈ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేయడానికి, తప్పక ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. తీసుకురావడానికి గట్టిగా చర్యలు చేపడుతుంది. ఇంకా మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా ప్రతి జిల్లాకు ఒక యూనివర్శిటీ నెలకొల్పి, మనయొక్క విద్యా రంగాన్ని అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతోటి, ఒక గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగిందనే విషయం మీకందరికీ తెలుసు. ఇప్పటికే రాష్ట్రంలో చాలా యూనివర్శిటీలు కూడా క్రొత్తగా నెలకొల్పడం జరిగింది. ఈ ప్రభుత్వం నిజంగా దేశంలో ఎక్కడా జరగనటువంటి కార్యక్రమాలు విద్యారంగంలో చేస్తున్న విషయం మీకు కూడా తెలియనిది కాదు. కాబట్టి వీలుంటే నేను గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి మీరు కోరిన డిమాండ్స్‌ను కూడా వారి దృష్టికి తీసుకువచ్చే దాని కొరకు నేను ప్రయత్నం చేస్తాను.

SRI INDRASAIN REDDY: The House is unanimous. Why not we have a University in our own State because lot of tribals are there? It will be better to see that this House recommends to the UGC. అక్కడ అవసరం ఉంటే కూడా యం.పీస్ వాళ్లందరూ ఉన్నారు, వాళ్లందరినీ కలిసి తప్పకుండా మనకు కూడా ఒక యూనివర్సిటీ వచ్చేవిధంగా ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని నా కోరిక, మంత్రిగారు దానికి స్పందించాలి.

మిస్టర్ ఛైర్మన్: ఇంత సప్లిమెంటరీ అవసరం అంటారా?

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, రీజినల్ సెంటర్ యూనివర్శిటీ ప్రయోజనాన్ని నెరవేర్చదు. మనకు కేవలం కొండప్రాంతాలలోనే కాకుండా, మొత్తం రాష్ట్రం అంతా గిరిజనులు వ్యాపించి ఉన్నారు. మనకు ఒక యూనివర్శిటీ పెడితేనే ఎక్కువ శ్రమ ఉండేంత పని ఉన్నప్పుడు, వాళ్లను అడుక్కొని, వాళ్ల పెత్తనం క్రింద రీజినల్ సెంటర్ పెట్టుకోవడం ఏమాత్రం మంచిది కాదు. అంతా హౌస్ యొక్క అభిప్రాయం దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారికి చెప్పి కనీసం వచ్చే సంవత్సరం ప్రారంభమైనా చేయండి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యా వ్యాప్తికోసం ప్రతి జిల్లాలోనూ ఒక యూనివర్శిటీ ఇచ్చే కార్యక్రమం చేపడతున్నారు. మా విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతాన్ని పాడేరుని జిల్లాగా ప్రకటించాలనే ఆలోచన ప్రభుత్వంలో ఉంది. ఇటువంటి పరిస్థితులలో ఆ ఏజన్సీ ప్రాంతంలో ఈ యూనివర్శిటీ ఇచ్చే కార్యక్రమం ఏదైతే ఉందో, గిరిజనుల కోసం ఇచ్చినట్లయితే, విద్య ద్వారా సామాజికాభివృద్ధి సాధించి. కొన్ని అరాచక శక్తులు కూడా

అడ్డుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి. మన సభద్వారా తీర్మానం చేసి గౌరవ ముఖ్యమంత్రిగారి ద్వారా .......(మైక్ కట్ అయినది)

మిస్టర్ ఛైర్మన్: మీరు చెప్పిందే చెపుతున్నారు.

శ్రీ చుక్కా రామయ్య: విద్యా వ్యాప్తికొసమై గిరిజన యూనివర్శిటీ అడగడం లేదు. గిరిజనులలో ఉన్న విజ్ఞానాన్ని బయటకు తీసుకురావడానికి, సమాజానికి ఉపయోగించడం కోసం నేను యూనివర్శిటీ అడుగుతున్నానని మనవిచేస్తున్నాను. ఈలాటి యొక్క విజ్ఞానం అదిలాబాద్ నుండి భద్రాచలం వరకు ఒక ప్రత్యేకమైన విజ్ఞానంతో ఇక్కడ ఉన్నదని నేను చెపుతున్నాది కాదు. మన యూనివర్శిటీ యొక్క వైస్ చాన్సిలర్ చెప్పిన విషయం, దాని మీద ఉన్న పుస్తకం తీసుకువచ్చి ఇప్పుడు మీ ముందు పెట్టాను. కాబట్టి, ఆంధ్ర ప్రదేశ్‌కి ఉన్న ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి అవకాశం పోగొట్టుకోవద్దని ప్రభుత్వాన్ని నేను హెచ్చరిస్తున్నాను.

శ్రీ డి.రెడ్యానాయక్: అధ్యక్షా, రీజినల్ సెంటర్ పెడితే నిధులు వస్తాయి, కాస్త సహకారం వస్తది, దానికేమి మనం అడ్డుపడాల్సిన అవసరం లేదు కాని. నేను తప్పనిసరిగా గిరిజన సంక్షేమ శాఖామంత్రిగా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి, ఒక ట్రైబల్ యూనివర్శిటీని పెట్టండని చెప్పి, తప్పక ప్రయత్నం చేస్తాను.

**తూర్పు గోదావరి జిల్లా, పేరూరులో బాలుర పాఠశాల స్థాయిపెంపు**

ప్రశ్న నెం.(114) 938:

శ్రీ గిడుగు రుద్రరాజు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాంఘిక సంకేషమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం, పేరూర్ లోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను 400 నుండి 1100 లకు పెంచడం ద్వారా ఆ పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, సదరు సంస్థను నిర్వహించడానికి తగినంత భూమి, వసతి లభ్యంగా ఉన్నాయా:

ఇ) లేనట్లయితే, ఈ విషయంలో చేపట్టాలని ప్రతిపాధించిన చర్యలు ఏమిటి?

<u>సమాధానం</u>

గౌరవనీయులైన సాంఘిక సంకేషమ శాఖ మంత్రిగారు (పిల్లి సుభాష్ చంద్రబోస్)

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ప్రస్తుతం వున్న 5 ఎకరాల భూమికి అదనంగా మరో 10 ఎకరాల భూమిని గురించడం ద్వారా వచ్చే 5 సంవత్సరాలలో 1120 మంది విద్యార్థులకు వసతి కల్పించడం కోసం దశల వారీగా శాశ్వత కాంప్లెక్సును నిర్మించాలని ప్రతిపాధించడమయింది.

శ్రీ గిడుగు రుద్రరాజుః అధ్యక్షా, ప్రప్రథమంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారికి, సాంఘిక సంక్షేమ శాఖకు ఈ బడ్జెట్‌లో సుమారు రూ.2,251 కోట్లు కేటాయించిన ఘనత దక్కుతుంది కాబట్టి. ముఖ్యమంత్రిగారికి సభాముఖంగా నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూన్నాను. జి.వో.ఎం.ఎస్.నెం.124 ప్రకారం మా అమలాపురం సమీపంలో పేరూరు కొంగాపిలి అనే గ్రామంలో ఒక సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పెట్టడం జరిగింది. 1996లో దీనిని ఏర్పాటు చేసినప్పుడు 150 మంది స్ట్రెంత్, ఇవాళ్ల ఉన్నటువంటి పరిస్థితులలో సుమారు 450 మంది విద్యార్థులు అక్కడ ఉన్నారు. వీళ్ల సంక్షేమానికి సరైన వసతి సౌకర్యాలు లేని మాట వాస్తవమా? అయితే, నేను వెళ్లినప్పుడు ఒక అయిదు ఆరు గదులు మాత్రమే ఉన్నాయి. దాంట్లోనే వాళ్లు క్లాస్‌లు రన్ చేసుకోవాలి. దాంట్లోనే వాళ్లు హాస్టల్ ఎకామడేషన్ చేసుకోవాలి. దీనిని కనీసం ప్రభుత్వం భవనాలు ఏర్పాటు చేసేలోపల, ఏదైనా అద్దె భవనంను తీసుకొని దాంట్లోకి షిఫ్ట్ చేసి, వాళ్లకు కొన్ని ముఖ్యమైన వసతులు ఏర్పాటు చేస్తారా? లేకపోతే డార్మెటరీ లాంటిది నిర్మించే దాని కొరకు తగు చర్యలు తీసుకుంటారా? అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి.రెడ్యానాయక్ః అధ్యక్షా, ఈ పేరూరు గ్రామంలో 1996న మొట్టమొదట అమలాపురంలో ఈ స్కూలు ప్రారంభించడం జరిగింది. 1997వ సంవత్సరంలో the school is shifted to Peruru village. వారితో నేనూ ఏకీభవిస్తున్నాను. This school is functioning in a rented building. The accommodation is insufficient. ఇప్పటికీ ఒక అయిదు ఎకరాలు సేకరించడం జరిగింది. మరోచోటికి మార్చాలన్నా అక్కడ అదో చిన్న గ్రామం, అక్కడ ఎక్కడా ఎకామడేషన్ లేదు. వారు అక్కడగాని లేదా ఆ పరిసరప్రాంతాలలో ఎక్కడైనా సరే. ఒక రెండు మూడు కిలోమీటర్ల ఇంచుమించులో, వారు 15 ఎకరాలు చూసి ఇచ్చినట్లయితే. తప్పకుండా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రోగ్రాం తీసుకున్నారు. అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్‌ని కూడా, ఒక అయిదు సంవత్సరాల లోపల సుమారు రూ.6 వేల కోట్లతో (అప్-గ్రేడ్) చేసి, వాటినన్నింటిని ఆధునికీకరించాలని ఒక ప్రతిపాదన అమలు చేస్తున్నారు.

తప్పకుండా, వారిని కూడా సహకరించమని కోరుతున్నాను. అక్కడ ఆ గ్రామంలో మరో 10 ఎకరాలు గాని, లేకపోతే ప్రక్కన గ్రామాలలో ఒక 15 ఎకరాల స్థలం చూసినట్లయితే. తక్షణం ఆ పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజుః నేను మంత్రిగారిని అడిగేదేమిటంటే ఇప్పుడున్న ఎకామడేషన్ సరిపోవడం లేదనే వాస్తవ విషయాన్ని వారు కూడా అంగీకరించారు కాబట్టి. కొంచెం రెంటలేమైనా పెంచి వాళ్లకు మెరుగైన సౌకర్యాలు కోసం, ప్రక్కన ఇంకో రెండు బిల్డింగ్స్ తీసుకోవడం గాని,

అటువంటిదేమైనా చేసి, ఎందుకంటే విద్యార్థులకు ఎగ్జామ్స్ అవి ఉన్నాయి వాళ్లు చాలా కష్టపడుతున్నారు. కొంచెం ఆవిధంగా ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ వి.బాలసుబ్రమణ్యంః అధ్యక్షా, ఈ మధ్య నేను ప్రకాశం జిల్లా దర్శి రెసిడెన్సియల్ స్కూల్‌కి వెళ్లి వచ్చాను.

మిష్టర్ ఛైర్మన్ః ఇది ఈస్ట్ గోదావరికి సంబంధించిన విషయం.

శ్రీ వి.బాలసుబ్రమణ్యంః అవునండి, అన్నీ రెసిడెన్షియల్ స్కూల్స్ పరిస్థితి అదే. రెసిడెన్షియల్ స్కూల్ పెట్టినప్పటి నుంచి 12 ఏళ్ల నుంచి పక్క చిన్న బిల్డింగ్ కూడా కట్టకుండా, నాగార్జున సాగర్ దాంట్లో పెడుతున్నారు. మీరు రు.6 వేల కోట్లతో దీనిని అత్యుత్తమ సంస్థలుగా చేస్తామంటున్నారు. మాకు చాలా సంతోషం. కాని చాలా హడావుడిగా వచ్చే సంవత్సరమే 140 మంది పిల్లలను అదనముగా చేరుస్తామంటున్నారు. మేము భయపడుతున్నాము.

ఏ సౌకర్యాలు లేకుండా, మీరు ఆ పిల్లలను అందులో, 5వ తరగతి పిల్లలను మొట్టమొదట చేరుస్తామంటున్నారు. చాలా చిన్న పిల్లలను, దాంట్లో సౌకర్యాలు ఏమిచేసి వాళ్లను చేర్చడానికి మీరు పూనుకుంటారో దయవుంచి చెప్పమని కోరుతున్నాను. ఇప్పుడు పరిస్థితి చాలా ధారుణంగా ఉంది.

ఉ. 10.50
06.26.02.08

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప: సార్, ఆ స్కూలుకు అయిదు ఎకరాల స్థలం 1996లో సేకరించడం జరిగింది. అక్కడనే బిల్డింగ్ స్టార్ట్ చేశారు. ఆ యొక్క అయిదు ఎకరాలలోనే స్కూలు, హాస్టల్ పెడితే సరిపోతుంది. అయిదు ఎకరాలు సాంక్షన్ చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: నేను మొదలే చెప్పాను సార్. అక్కడ అకామిడేషన్ సరిపోవడం లేదు. ఆ గ్రామంలో మరియొక్క భవనం ఎక్కడా లేదు . మాకు ఏ విధమైన అభ్యంతం లేదు సార్. ఇంకా అడీషనల్‌గా వారికి అద్దె పెంచడమే కాదు ఇంకా అద్దె కూడా ఇస్తాం . దయచేసి వారిని కూడా ప్రయత్నం చేయమని అడుగుతున్నాం . ఒకవేళ అక్కడ్ర లేకపోతే ఆ ప్రక్కన రెండు మూడు విలేజెస్‌లో ఎక్కడైనా సరే సార్ . మాదీ అదే జిల్లా . ఆ స్కూలును బాగా అభివృద్ధి చేయాలనే అభిప్రాయంతో ఉన్నాం .

<u>పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సౌకర్యాలు</u>

ప్రశ్న నెం . 115 (879) పోచింరెడ్డి సుబ్బారెడ్డి

గౌరవనీయులైన ఆర్థిక శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా!

అ) రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులకు చెల్లిస్తున్న గఅంత్యక్రియల ఖర్చుల మొత్తాన్ని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ) పింఛనుదారులకు, కుటుంబ పింఛనుదారులకు ఇండ్ల స్థలాలు, వైద్య రీయింబర్స్‌మెంటు, ఆర్టీసీ బుస్సులలో రవాణా రాయితీ మొదలైనటువంటి సౌకర్యాలను విస్తరింపజేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ కె.రోశయ్య)

అ) అటువంటి ప్రతిపాదన ఏదీ లేదు.

ఆ) పింఛనుదారులకు, కుటుంబ పింఛనుదారులకు అట్టి సౌరక్యాలను విస్తరింపజేసే ప్రతిపాదన ఏదీ లేదు .

ఇ) పైన తెలిపిన (ఆ ) సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ పి. సుబ్బారెడ్డి: అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రిగారికి పింఛనుదారుల మీద ఎందుకో కోపం ఉన్నట్టుంది . మనమంతా రిటైర్ అయినవాళ్లమే . ఈ మధ్యన రిటైర్డ్ ఎంప్లాయిస్ ఒక సదస్సు పెట్టిన నేపథ్యంలో ముఖ్యమంత్రిగారిని వారి తరఫున కొన్ని విషయాల మీద రిఫరెండ్ చేయడం జరిగింది . ఇప్పుడు రిటైర్ అయిన వాళ్లకు వసతులు ఉన్నాయి . ఫ్యామిలీ పెన్షన్ తీసుకున్న వాళ్లకు ఆ సౌకర్యాలు లేవు . దయచేసి ఇప్పుడైనా వాళ్లకు బస్సుల్లో రాయితీలు, ఇళ్ల స్థలాలు, వైద్య ఖర్చులకు సంబంధించిన రీయింబర్స్‌మెంటు విషయాలలో ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని చెప్పి మీ ద్వారా నేను కోరుతున్నాను . దయచేసి ప్రభుత్వం ఆలోచన చేయాలి . అన్నిటికీ లేదండీ, కాదండీ అంటే దయచేసి ఈ రాష్ట్రంలో నిన్ననే గౌరవ ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ పింఛన్లు విపరీతంగా పెరుగుతున్నాయి, ఆరోగ్యం బాగా పెరిగిపోయింది, ఎక్కువ కాలం బ్రతుకుతున్నారు . ఈ పింఛను చాలా ఇబ్బందికరమైంది కాబట్లే కేంద్ర ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పింఛను అమలు చేసే పరిస్థితికి వచ్చింది, పెన్షన్ బడ్జెట్ విపరీతంగా పెరుగుతుంది అని చెప్పారు . అందులో నేను ఏం కాదనలేదు కానీ............................

శ్రీ కె.రోశయ్య: సార్ నేను ఒక మాట కరెక్ట్ చేయాలి . ఎక్కువ కాలం బ్రతుకుతున్నారు అని నేను పొరపాటున కూడా అనలేదు . సుబ్బారెడ్డిగారు ఎక్కువ కాలం బ్రతుకుతున్నారు అనడం వేరు, మనుషుల లాంగ్విటీ పెరిగింది అనేది వేరు . రెండవది ప్రతి సంవత్సరానికి నంబరు పెరుగుతోంది అని చెప్పాను కాని వీళ్లంతా ఎక్కువ కాలం బ్రతుకుతున్నారు అని అనలేదు . దయచేసి ఆ విధంగా అనవద్దు.

శ్రీ పి. సుబ్బారెడ్డి: అధ్యక్షా, నేను అట్లా కాదు సార్ . వాస్తవం ఏమిటంటే ఇప్పుడున్నటువంటి మెడికల్ ఫెసిలిటీస్ దృష్ట్యా వారు కూడా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనే నేపథ్యంలో బాగా కార్యక్రమాలతో వాళ్లు ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు . అయితే, ఈ నేపథ్యంలో వృద్ధులకు ఎన్నో కార్యక్రమాలు చేసేటప్పుడు ఆ వృద్ధులకు సంబంధించి వాళ్లు వీళ్లు కాబట్టి వీళ్లకు కనీస వసతులు

మనం మెడికల్ రీయింబర్స్‌మెంటు ఫ్యామిలీ పెన్షనర్స్‌కు కూడా వర్తింపజేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ బి. మోహన్‌రెడ్డి: రోశయ్యగారు చాలా అనుభవస్థులు . రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోంది . మేం కోరితే మొన్ననే అంత్యక్రియల కోసం అయిదు వేల రూపాయలు పెంచారు .

శ్రీ కె. రోశయ్య: సార్, నేను సవివరంగా ప్రశ్నకు సమాధానం టెక్నికల్‌గా చెప్పాను . ఇటీవలి వరకు మేం ఏం చేశామనేది చాలా దండకం ఉంది, అది చదివి వినిపిస్తాను . సార్, ప్రభుత్వ ఉద్యోగులు మా కుటుంబ సభ్యులని భావిస్తాను . రిటైర్ ఉద్యోగులు కూడా మా కుటుంబంలో పెద్ద సభ్యులని భావిస్తాను . ప్రభుత్వ ఉద్యోగులకు గాని, రిటైర్ ఉద్యోగులకు గాని వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవడం ప్రభుత్వం ధర్మం . ఇది ఏదో ఉదారంగా చేయడం కాదు అనే భావన ఉన్నటువంటి ప్రభుత్వం . మా ప్రశ్న ఏమిటంటే టెక్నికల్‌గా సమాధానాలు వస్తాయి . ఇది వరకు అయిదు వేలకు ఎప్పుడు పెంచారు అనేది తారీఖు ఉంది . దాని తర్వాత పెంచింది ప్రశ్న ఏమొచ్చింది ఇళ్ల స్థలాలు ఇస్తారా ? ఇప్పుడున్నటువంటి చార్జీలను పెంచుతారా అని అంటే మా వాళ్లు మరీ టెక్నికల్‌గా ఇప్పుడు ఇంకా మళ్లీ పెంచేది లేదని చెప్పారు . సుబ్బారెడ్డి గారు అడిగిన దానికి నేను వివరణ చేసేటప్పుడు, ఏం చేస్తున్నాం, ఎన్ని రకాల పెన్షన్‌దారు ఉన్నారు, ఎంతమంది ఉన్నారు? సంవత్సరానికి ఎంత అవుతుంది అని మీరు అడిగినా అడగకపోయినా నేనే చెప్పేస్తాను .

శ్రీ బి.మోహన్‌రెడ్డి: సార్, మనం ఇచ్చాం . ఇంకా ముఖ్యంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను . పెన్షనర్స్ అంటే ప్రభుత్వానికి చాలా ప్రేమ ఉంది . పని చేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వకుండా రిటైర్ అయిన వాళ్లకు అయిదు వేల రూపాయలు దహన సంస్కరణలకు ఇచ్చారంటే చాలా గ్రేట్ . ఇది ఎన్నడూ ఏ ప్రభుత్వమూ చేయనటువంటి విషయం . నేను వెళ్లి రికమండ్ చేశాను . ఇప్పుడు బ్రతికి ఉన్న వాళ్లకు, పని చేస్తున్న వాళ్లకు కూడా ఇవ్వండి సార్ . రిటైర్డ్ వాళ్లకు అయిదు వేల రూపాయలు ఇచ్చారు . ఇప్పుడు పని చేస్తున్న వాళ్లరు రెండు వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు . మరి వాళ్లకు కూడా అయిదు వేల రూపాయలు చేయాలి . సర్వీస్ ఉన్నవాళ్లకు కూడా మొన్ననే ఇచ్చారు, చాలా సంతోషం . మెడికల్ రీయింబర్స్‌మెంటులో చాలా ఇబ్బందులు ఉన్నాయి . రిటైర్ అయిన వాళ్లు తిరిగి తిరిగి చాలా ఇబ్బందులపాలౌతున్నారు . గతంలో కూడా నేను చెప్పాను . ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నుంచి కూడా నాలుగు లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు . రోశయ్య గారికి డబ్బులు ఏ విధంగా పోతున్నాయి, గవర్నమెంటు నుంచి ఎట్లా ఇస్తున్నారు? ఇచ్చేదేదో సకాలంలో ఇస్తే బాగుంటుంది కాబట్టి స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లో ఒక సెక్షన్ ఆఫీసర్‌ను, ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌ను మెడికల్ డిపార్టుమెంటుకు పెడితే వెంటనే బిల్స్ పాస్ అయి సకాలంలో రిటైర్ అయిన వాళ్లకు మెడికల్ రీయింబర్స్‌మెంటు దొరకడానికి అవకాశం ఉంటుందని చెప్పి వారి దృష్టికి తీసుకు వస్తున్నాం.

రెండవది ఆర్టీసీలో రిటైర్ అయినటువంటి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు కొంత రాయితీని ఇస్తే బాగుంటుందనేది మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను .

శ్రీ కె.నాగేశ్వర్: అధ్యక్షా, పెన్షనర్స్, ఓల్డ్ ఏజ్ పర్సన్స్‌కు అనేక సమస్యలు ఉన్నాయి . అందుకే సమయం వృధా కాకుండా ఇప్పుడు జాతియ స్థాయిలో నేషనల్ పాలసీ ఆన్ ఓల్డ్ ఏజ్ పర్సన్స్ అని ఉంది . రాష్ట్ర స్థాయిలో కూడా ఓల్డ్ ఏజ్ పర్సన్స్, పెన్షనర్స్ పైన ఒక విధానాన్ని, ఒక పాలసీని రూపొందించడానికి ప్రభుత్వం ఏమైనా పూనుకుంటుందా? అందుకు ఒక లెజిస్లేటివ్ కమిటీని వేసి అయినా మనం ఒక డ్రాఫ్ట్ పాలసీని తయారు చేయగల్గితే ఒక మంచి కంట్రిబ్యూషన్ ఉంటుంది అధ్యక్షా . ఇందులో ఇప్పుడు యంగ్ ఓల్డ్, ఓల్డ్, ఓల్డ్ అంటున్నారు అధ్యక్షా . అరవైనుంచి యనడభై సంవత్సరాల మధ్య వాళ్లు యంగ్ ఓల్డ్ అని, యనభై తర్వాత ఓల్డ్, ఓల్డ్ అంటున్నారు . ఇలాంటి అనేకు ఇష్యూస్ వల్ల మీరు దయచేసి ఒక లెజిస్టేటివ్ కమిటీ వేయండి . ప్రభుత్వం ఒక విధాన ముసాయిదా తయారు చేయవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, మెడికల్ రీయింబర్స్‌మెంటు రిటైర్ అయిన వాళ్లకు ఒక మొత్తం, సర్వీసులో ఉండే వాళ్లకు ఒక మొత్తం కాకుండా వాళ్లు సమానం చేయమంటున్నారు . అది ఒక చిన్న కోరికగా అంగీకరించాలని నేను కోరుతున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, తమిళనాడులో, మహారాష్ట్రలో, పంజాబులో సీనియర్ సిటిజన్స్‌కు ఆర్టీసీ బస్సులలో రాయితీలు కల్పిస్తున్నారనే చాలా మంది దరఖాస్తులు పెట్టుకున్నారు . మన రాష్ట్రం నుంచి కూడా ప్రతిపాదనలు, మెమోరాండంలు కూడా పెట్టుకోవడం జరిగింది . ఈ విషయంలో ప్రభుత్వం ఏమైనా ఆలోచనలు చేస్తున్నదా? తగిన విధంగా న్యాయం చేయాలని కూడా మేం కోరుతున్నాం అధ్యక్షా .

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు సర్వీసు చేస్తుంటారు . కాని రిటైర్‌మెంటు అయ్యే నాటికి వారికి ఆ బెనిఫిట్స్ అందడంలో చాలా జాప్యం జరుగుతున్నది . దయచేసి నూతన టెక్నాలజీని ఉపయోగించుకుని రిటైర్‌మెంటు తేదీ నాటికి దాచుకున్న డబ్బులు పెన్షన్ ఫిక్షేషన్ చేయడానికి ఏమైనా ప్రతిపాదన పెడితే మనకు మంచి పేరు వస్తుందని చెబుతున్నాను అధ్యక్షా .

ఉ.11.00

శ్రీ కె . రోశయ్య: అధ్యక్షా, ప్రశ్న వేసింది సుబ్బా రెడ్డిగారు. వారి ప్రశ్నలో పెన్షనర్స్ కంటే కూడా, పెన్షనర్స్ ఫ్యామిలీ గురించి ప్రధానమైనటువంటి stress అది. 2008వ సంవత్సరం మార్చి 31 నాటికి ఈ రాష్ట్రములో 4,63,233 మంది పెన్షనర్స్ వున్నారు. 4,63,233 మంది. మనం పెన్షను క్రింద పే చేస్తున్నటువంటి మొత్తం రూ.4,524 కోట్ల 13 లక్షలు ఇస్తున్నాము. 2008-09 ప్రారంభమైంది. దీంట్లో ఎంత మంది ఉంటారో తెలియదు. ఏమైన కూడా పెన్షనర్స్ eight varieties వున్నారు. ఒకటి సర్వీసు పెన్షన్, సార్ నేనేమన్న పొరపాటుగా చెప్పినట్లయితే I stand correct. This is the correct figure. తర్వాత దీనిలో రకరకాలు ఉన్నారు. అయితే basicగా మన వాళ్లు అడిగినటువంటి ప్రశ్నలు మొత్తం స్థూలంగా కలిపితే రిటైర్డు అంటే పెన్షనర్‌లుగా వుండి అతను అనుభవించే దానికి గాని పరిస్థితి వేరు. Family pension వేరు. Sir, pensionersకు కూడా కొన్ని సౌకర్యాలు వున్నాయి. కాని వాటిని family pension అంటే ఆ పెన్షనర్ మృతి చెందిన తరువాత వారి వారసులైనటువంటి వారికి కూడా ఈ సౌకర్యాలు వర్తించాలి అనేది ప్రధానమైనటువంటి demand. ప్రభుత్వం దీని మీద ఉన్నటువంటి ఖర్చు ఇవన్నీ చూసి, ఆలోచించవల్సిన విషయం . బడ్జెటు మీ

అందరి ఆమోదం కోసం ప్రవేశపెట్టడం జరిగింది. ఇప్పుడైతే అట్లాంటి scope లేదు. బడ్జెటులో additionality పెట్టలేము ఒకటి. రెండవది, మన రాష్ట్రములో పెన్షనర్స్‌కు ఇస్తున్నటువంటి సౌకర్యాలు కూడా వారికి తెలియనటువంటి మాట కాదు. నేను ఒక్క మాట గుర్తు చేస్తున్నాను సుబ్బారెడ్డి గారు. 2001 నుండి 2003 వరకు ఐదు instalments D.A. ని పే చేయకుండా withheld చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొత్తం సార్, చిన్న మొత్తం కాదు, 366 కోట్ల 38 లక్షల రూపాయులు. గతంలో వారెవరో పరిపాలన చేసినపుడు withheld చేసిపోతే, ఈ గవర్నమెంటు అంటే ఈ ఉద్యోగుల పట్ల వున్నటువంటి సరైనటువంటి సదావగాహన తోటి 366 కోట్ల 38 లక్షల రూపాయల వ్యయం అయ్యే విధంగా మేము ఇవ్వడం జరిగింది. దీన్ని దయచేసి అందరు కూడా అర్థం చేసుకోండి. తరువాత ఇప్పుడు funeral charges అవన్నీ కూడా పెంచారు. ఎపుడంటే 4.10.2005న పెంచడం జరిగింది. అంతకు ముందు వున్న రెండు వేల రూపాయలను ఐదు వేల రూపాయలకు పెంచడం జరిగింది. అందు వల్ల ఇప్పుడేమన్న వుందా అంటే generalగా మా Department తీసుకునేటటువంటి వ్యూహం ఏమంటే ఐదు వేల నుంచి ఇంక ఏమన్న పెంపుదల వుందా అని. దానికి నో అని చెప్పాను. తరువాత ఇపుడు ఒక మాట మన లక్షణ రావు గారు, సుబ్రమణ్యం గారో, some body చెప్పారు. ఒక మాట ఏమని అంటే వీళ్లకు medical reimbursement bills చాలా ఆలస్యం అవుతున్నాయని. సార్, Finance Departmentకు సంబంధించినంత వరకు నేను హామీ ఇస్తున్నాను. particularగా నా దగ్గరకు reimbursementకు సంబంధించి file వస్తే, నేను ఊరిలో వుంటే 24 గంటలకు మించి నా దగ్గర ఏ file pendingలో వుండదు. మా Department వారికి కూడా చెబుతూ వుంటాను. ఆఫ్ట్రాల్ వాళ్లంత రిటైరు అయినటువంటి వాళ్లు, వాళ్ల files priority మీద, మిగిలినవి కొంచెం పెద్ద, పెద్ద files అన్నీ ప్రక్కన పెట్టి చిన్న, చిన్న వాటిని clear చేయమని. But, ఒక suggestion చెప్పారు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటులో ఒక ఆఫీసరును ప్రత్యేకంగా పెట్టి ఈ మెడికల్ రీఎంబర్స్‌మెంటు చేయమని సలహా ఇవ్వడం మంచిదన్నారు. నేను వారితో మాట్లాడతాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: Files మీ డిపార్టుమెంటుకు రానే రావు సార్. కేవలం మీ డిపార్టుమెంటుకు వచ్చేది లక్షల్లో వుండేవి మాత్రమే. కొన్ని మాత్రమే. other hospitalsలో ఆపరేషన్లు, చికిత్స చేసుకున్నవి మాత్రమే మీ దగ్గరకు వస్తాయి. కాని ఇప్పుడు జరుగుతుండేది ఏమంటే Medical & health Departmentకు పోయి చాలా రోజులు అక్కడే పెండింగ్‌లో వుంటున్నాయి. ఒక ఆఫీసరును School Education Directorateలోనే వుండే ఏర్పాటు చేస్తే, పెండింగ్ అనేది వుండకుండ అందరికి ఉపయోగపడే అవకాశం వుంటుంది.

శ్రీ కె. రోశయ్య: మీ అందరి సలహాలను, విజ్ఞాపనలను దృష్టిలో పెట్టుకుని చెబుతున్నటువంటి సమాధానం ఒకటే మామూలు School educcationలో delay అవుతున్నాయన్నారు. School Educationలో delays cut చేసి expedite చేయడానికి మార్గమేమిటో నేను వారితో మాట్లాడుతాను. అలాగే Higher Education లో వున్నటువంటి problems ఏమన్న వుంటే వీటిని త్వరగా చెల్లించేటట్టుచూడమని చెబుతాను. మా దగ్గరకు వచ్చే కేసులను గురించే చెప్పాను. రానటువంటి వాటిని గురించి చెప్పడం లేదు. రెండవది Professor K. Nageswar గారు ఒక మాట అన్నారు. Old citizens గురించి, Government of India

levelలో ఒక ఆలోచన వుంది అని నేననుకుంటున్నాను subject to correction, నాగేశ్వర్ గారు, అది old ageలో వున్నటువంటి సిటిజన్స్ అందరికి గాను, పెన్షనర్స్‌ను గురించి ఒక్కటేకాదు నాకు తెలిసినంత వరకు. కనుక అది ఒక వేరే ప్రతిపాదన. అంటే ఒక particular age వచ్చిన తరువాత 65 సంవత్సరాలు వస్తే, రైల్వేస్‌లో senior citizenక్రింద మన identity చూపించి టికెట్ అడిగితే ఇస్తారు. RTC బస్సుల్లో కూడా ఇవ్వమని సీతారాములు గారు అన్నారు. సార్, ఇప్పటికే RTC ప్రభుత్వం సలహా చెప్పి ఇస్తున్నటువంటి concessions బరువు ఎక్కువై తరుచు RTC చర్చల్లోకి వస్తుంది. వారు భరించే పరిస్థితుల్లో లేరు. వారికి సలహా చెబితే దీని మీద ఎంత అవుతుందో approximate గా లెక్క వేసి నీవు రీఎంబర్స్‌మెంటు చెయ్యమని. ఇప్పటి వరకు రీఎంబర్స్‌మెంటు చాలా వరకు మరచిపోయారు. కాని గవర్నమెంటు వచ్చిన తరువాత RGCని మెరుగుపరచాలి, RTCని బలోపేతం చేయాలి, అది దెబ్బతినిపోకూడదు అనే ఉద్దేశంతో reimbursement conditionalగా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరంగా లెక్క కట్టి ఇస్తువున్నాం. ఇంకా క్రొత్త additionality అవుతుంది. అందువల్ల ఇప్పుడు నేను దాని గురించి మాట్లాడడానికి వీలు లేదు.

మిస్టర్ ఛైర్మన్: Ex. Legislatorsకు కూడా ఇవ్వడం లేదు.

శ్రీ కె . రోశయ్య: చాలా ఇచ్చాం. అలాగే Ex. Legilsatorsకు ఇచ్చాం. Legislatorsకు అందరికి ఇస్తున్నాం .అలాగే freedom fightersకు ఇచ్చాం . ఇలా కొన్ని categoricalగా ఇచ్చాం . తరువాత ఎవ్వరన్నా lady గర్భిణిగా వుండి ఆసుపత్రికి రావాలంటే freeగా RTC బస్సులల్లో ప్రయాణిం చేసేందుకు సౌకర్యం కల్పించాం . ఇవన్ని కూడా కలిపి వారికి reimbursement వాళ్ల లెక్క ప్రకారం ఎంతైతే అంత reimbursement ఇస్తున్నాం . అందువల్ల RTC మీద మరొక సలహా చెప్పి తల మీద బారం వయడం కొంచెం కష్టమవుతుంది. సుధాకర్ రెడ్డి గారు ఒక మాట అడిగారు. లక్ష రూపాయలను రెండు లక్షలు చేయమని. లక్ష రూపాయలు ఇస్తున్నాం . ఆరోగ్యం కూడా బాగుండాలని అందరం కూడా కోరుకుందాం . ఇంకా రెండు లక్షలంటే డబుల్ అవుతుంది. మంచి రోజులు వచ్చినపుడు ఆలోచిద్దాం ఇట్లాంటివన్ని.

## పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల ప్రకటనలు

ప్రశ్న నెంబరు: 116 (972)

సర్వ శ్రీ కునికుల జనార్ధన రెడ్డి, డి.రాజేశ్వరరావు

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ప్రకటనల కోసం గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను, ఇతర మునిసిపలు కార్పొరేషన్లు, మునిసిపాలిటీలకు కేటాయించిన బడ్జె ఎంత;

ఆ) ఆ నిధులు పెద్ద మొత్తంలో దుర్వినియోగం జరిగిన మాట వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చ ర్య ఏమిటి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ కోనేరు . రంగారావు) :

అధ్యక్షా, అ) వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| సంవత్సరం | కేటాయించిన బడ్జెటు (రూపాయలు లక్షలలో) | | |
|---|---|---|---|
| | జి.హెచ్.ఎం .సి. | మునిసిపలు కార్పొరేషన్లు | మునిసిపాలిటీలు |
| 2003-04 | 319.18 | 150.68 | 105.90 |
| 2004-05 | 180.17 | 160.45 | 153.88 |
| 2005-06 | 283.18 | 217.40 | 220.88 |
| 2006-07 | 451.71 | 296.76 | 284.02 |
| 2007-08 | 496.33 | 351.85 | 304.74 |
| మొత్తం | 1730.57 | 1177.14 | 1069.02 |

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.11.10

శ్రీ కనుకుల జనార్దన రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు 3 కేటగిరీలుగా 5 సంవత్సరాల బడ్జెటు – ప్రకటనల గురించి కేటాయించినట్లు చెప్పారు. చాలా సంతోషం. ఇందులో ఇన్ని వేల కోట్ల రూపాయలు ప్రకటనల కోసమే అని ఇచ్చారు. అక్కడ జరుగుతున్నదేమిటంటే, ఏ విధమైన ప్రకట నలు లేవు. ప్రకటనలు మినహాయించి, కొన్ని మునిసిపాలిటీలలో మెయింటెనెన్సు వేరే దానికి ఖర్చు చేస్తున్నది వాస్తవమా? అది చేసినచో దాని మీద ఏం చర్యలు తీసుకున్నారని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : గౌరవ జనార్దన రెడ్డి గారు మెయింటెనెన్సు అంటే, కొంచెం క్లారిఫికే షను చెప్పాలి. ఇది బడ్జెట్ అంటే బడ్జెట్ కాదు. కొన్ని మునిసిపాలిటీలలో ఉన్న నిధులను అవసరాలను బట్టి, చేసే పనులకన్నింటికీ అడ్వర్‌టైజ్‌మెంటు ఇస్తారు. నిజానికి వారి వద్ద నున్న నిధులు కూడా మెయింటెనెన్సు కిందకే వస్తాయి. అందుకని మెయింటెనెన్సుకి ఉపయోగించడం జరుగుతుంది అవ సరాన్ని బట్టి, కార్యక్రమాలను బట్టి. అలాగే, అవకతవకలు జరిగాయన్నారు. మీరు మునిసిపాలిటీకి సంబంధించిన వారు కాబట్టి, అవకతవకలు జరిగేయని స్పెసిఫిక్‌గా కొన్ని విషయాలు చెబితే వాటి మీద తప్పకుండా విచారణ జరిపిస్తాము.

## హుడా పరిధిలోని భూముల వేలం

ప్రశ్న నెం. 117 (726)

సర్వశ్రీ ఆర్. సత్యనారాయణ, కపిలవాయి దిలీప్‌కుమార్, కసుకుల జనార్దన్ రెడ్డి, డి. రాజేశ్వర రావు

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ)హైదరాబాదు పరిసర ప్రాంతాలలో విస్తరించి వున్న భూములను హుడా పరిధిలోకి తీసుకువచ్చారన్న మాట వాస్తవమేనా?

ఆ) అయితే, అట్టి భూముల జిల్లా వారి వివరాలు ఏమిటి?

ఇ) ఇంతవరకు హుడా వేలం వేసిన భూముల జిల్లా వారితో పాటు, అందువల్ల వచ్చిన ఆదాయం ఎంత?

ఈ) ఆ జిల్లాల అభివృద్ధి కోసం ఆ నిధులను కేటాయించే ప్రతిపాదన ఏదైనా వున్నదా? ఐతే ఆ వివరాలేమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు) :

అ) అవునండీ. హుడా పరిధిని విస్తరింపజేస్తూ తేది 20-4-2007 మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి (ఎ1) శాఖ జీ.ఓ.ఎంఎస్ నెం. 274, 8-6-2007 తేది మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 430 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

ఆ) జిల్లా వారీగా హుడా పరిధి విస్తీర్ణం ఈ క్రింది విధంగా వుంది:

హైదరాబాదు – 212.77 చ.కి.మీ.
మెదక్ – 1744.14చ.కి.మీ.
రంగారెడ్డి జిల్లా – 3740.18 చ.కి.మీ.
మహబూబునగర్ – 291.21 చ.కి.మీ.
నల్గొండ జిల్లా – 1116.75 చ.కి.మీ.

ఇ) హుడా వేలం వేసిన భూముల జిల్లా వారి వివరాలు, వాటిపై వచ్చిన ఆదాయ వివరాలు క్రింది విధంగా వున్నాయి :

1. మెదక్ – 9 ఎకరాలు 11 గుంటలు రూ.25.99 కోట్లు
2. హైదరాబాదు – 21 ఎకరాలు 00 గుంటలు రూ. 551.67 కోట్లు
3. రంగారెడ్డి జిల్లా – 389 ఎకరాలు 32 గుంటలు రూ. 3057.21 కోట్లు

ఈ) అవునండీ. సమీకరించిన వనరులను కొంత భాగాన్ని ఈ జిల్లాలలో ఓ.ఆర్.ఆర్., పి.వి.ఎన్.ఆర్. ఎక్స్‌ప్రెస్ వే – వంటి భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపట్టడం కోసం వినియోగించడమవుతుంది.

SRI B.KAMALAKER RAO : Sir, for the Answer D, part of the resources utilized for the purpose of undertaking, what sort of percentage that might be spent on the local areas. Whether lands are sold and whether this is a major part or meager part for the lands which have been sold in different districts near

the Hyderabad. Whether major part of the resources are taken out of the local areas.

SRI MALKUD MANIK RAO: More than 3000 acres have been taken and So much crores of Rupees have been spent. Have we spent any money for the Ranga Reddy District? Any road has been improved? Nothing. Because once we go out of the Municipality we won't touch. But we are selling and getting cores of Rupees. Is there any justification. selling lands in Ranga Reddy District and spending money for the greater Hyderabad? That is why I want to take all the lands in Ranga Reddy District. I want justification sir.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, రూ.3,057 కోట్లు 389 ఎకరాలు అమ్మడం వల్ల రంగారెడ్డి జిల్లాలో వచ్చింది. జిల్లాలలో ఖర్చు పెడుతున్నామన్నారు. మేము ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అడిగితే ఇవ్వము అన్నారు. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా లేని జిల్లా ఏదైనా ఉందీ అంటే అది రంగారెడ్డి జిల్లాయే. ప్రధాని మన్మోహన్ సింగ్ గారు చెబుతున్నారు, జిల్లాకొక్క డిగ్రీ కాలేజీ అయినా ఉండాలని. ముఖ్యమంత్రి గారు ప్రసంగిస్తున్నపుడు అడిగితే, I will come to it afterwards అన్నారు. పాలసీ డెసిషన్ అంటున్నారు. నేను శాసనమండలిలో అడిగేను. రంగారెడ్డి జిల్లాలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పెట్టమని. లేదు, పెట్టే ఆలోచనే లేదు అన్నారు. రూ.3,057 కోట్లు ఆదాయం మా జిల్లాలో భూమి అమ్మి తీసుకుని, ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పెట్టలేరా? కనీసం మీరైనా ఆదేశించండి అధ్యక్షా. ఆదేశించకపోతే, ప్రభుత్వం హామీ ఇవ్వకపోతే, ఇదే శాసనమండలి ఆవరణలో మేము ఆమరణ నిరాహార దీక్ష చేసి అయినా సాధించుకుంటాము అధ్యక్షా.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, పురపాలక శాఖా మంత్రి గారు హైదరాబాదు జిల్లాలో 21 ఎకరాలు, రంగారెడ్డి జిల్లాలో 389 ఎకరాల 32 కుంటలు అమ్మినట్లు, రంగారెడ్డి జిల్లాలో అమ్మినందువల్ల రూ.3,057.21 కోట్లు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లేదు. ఒక్క పాలిటెక్నిక్ కాలేజీ లేదు. హైదరాబాదుకు పూలు, కూరగాయలు సమకూరుస్తున్నాము. కూరగాయల్ని స్టోర్ చేసుకోడానికి కనీసం ఒక పరిశ్రమ లేదు. కూరగాయలు, పూలు స్టోర్ చేసుకోడానికి ఏర్పాటు చేయమన్నా చేయలేదు. మునిసిపల్ శాఖా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను, పూలు, కూరగాయలు స్టోర్ చేసుకోడానికి ఏవైనా ప్రతిపాదనలు మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా చేస్తున్నారా?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్మగా వచ్చిన ఆదాయాన్ని అవుటర్ రింగ్ రోడ్డుకు రూ.5 వేల కోట్లు రంగారెడ్డి జిల్లాలో ఖర్చు చేస్తున్నాము. రోడ్లకు రూ.200 కోట్లు, డ్రైనేజీకి రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నాము. చెరువులు మొదలైన వాటి మరమ్మతులకు రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నాము. అధ్యక్షా, ఎక్స్‌ప్రెస్ హైవే చాలా ప్రధానమైనటువంటిది. మీకందరకూ తెలుసు. పి.వి. నరసింహారావు గారి పేరు మీద ఎక్స్‌ప్రెస్ హైవే ఫ్లైవోవర్ బ్రిడ్జి కడుతున్నాం. చాలా పెద్ద బ్రిడ్జి. దానికి రూ.450 కోట్లు ఖర్చు చేస్తున్నాం. అదే విధంగా ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్సు మీకు తెలుసు.

డా.కె. నాగేశ్వర్ : డిగ్రీ కాలేజీ కావాలి.

ఉ. 11.20

శ్రీ పి. సుధాకరరెడ్డి : ఒక డిగ్రీ కాలేజీ ఇవ్వమని అంటే ఇవ్వరా?

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నార్మల్‌గా వారు డిగ్రీ కాలేజీ గురించి, నో అని నాకు తెలిసినంత వరకు ముఖ్యమంత్రి గారు కూడా చెప్పి ఉండరు. నేను మొన్న ఆదివారం వికారాబాద్ వెళితే, అక్కడ ఉండే చుట్టుప్రక్కల వారు మాట్లాడుతూ, మా రంగారెడ్డి జిల్లాలో ఒక్క డిగ్రీ కాలేజీ కూడా లేదన్న విషయం చెప్పారు. గవర్నమెంట్ పాలసీ ప్రకారం కొత్త డిగ్రీ కాలేజీలు పెట్టడం లేదు. కానీ as a exceptional case రంగారెడ్డి జిల్లాలో ఒక్క డిగ్రీ కాలేజీ కూడా లేదు కాబట్టి, దీన్ని కూడా దృష్టిలో పెట్టుకొని, మీ ఆలోచనతో బాటు ముఖ్యమంత్రిగార్కి నా ఆలోచనగా కుడా చెపుతాను. మీరంతా విద్యాధికులు. ఈ సభలో ఒక కాలేజీ ఇస్తానా ఇవ్వవా అంటే, మంత్రి రంగారావు గారు కానీ నేను కానీ అంటే ఇస్తామని కానీ, లేదని కానీ చెప్పడం సాధ్యం కాదు. మీరు చెప్పిన మంచి మాటలను దృష్టిలో పెట్టుకొంటాను. అప్రాప్రియేట్ టైమ్‌లో డెసిషన్ తీసుకొనేప్పుడు ఆ ఆలోచనకు ఒక రూపు ఇవ్వాలి. అంతేకానీ, ఇప్పుడు ఇస్తావా ఇవ్వవా అంటే ఎట్లా. ఈ డబ్బు అంతా జనరల్ పూల్‌లోకి వెళుతుంది. అక్కడ నుండి ఖర్చు చేయాలి. సాంక్షన్ చేయడానికి అనేకరకాలైన పద్ధతులు ఉంటాయి. అందువల్ల ఇడుపుల పాయలో చేశారనో, హైదరాబాద్ సెంటర్స్‌లో చేస్తున్నారనో, లేక హైదరాబాద్ సెంటర్‌లోఏదో చేస్తున్నారనో కాదు. మీరు అడగాల్సింది, మాకు ఒక డిగ్రీ కాలేజీ ఎక్సెప్షన్‌గా అయినా ఇవ్వండని అడగండి. ఆ డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసకు వెళతాము.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఈ సమావేశాల్లోపైనా ఇస్తామని ఒక హామీ ఇప్పించమనండి. నేను ముఖ్యమంత్రి గార్ని అడిగినా ఆయన నుండి సమాధానం లేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇక్కడ కాలేజీ లేదు. ఒక జిల్లా మొత్తం మీద కావాలని అడిగిన డిమాండ్ చాలా రీజనబుల్ డిమాండ్. దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారితో మాట్లాడతాము. పాలసీ వేరుగా ఉన్నా దీనికి ఎక్సెప్షన్ ఇచ్చి ఇవ్వండని చెపుతాను అని చెప్పాను. అది ప్రభుత్వం తరఫున హామీనే. ప్రైవేటు కాలేజీలో చదువుకొనే విద్యార్థులకు ఎలిజిబిలిటీ ప్రకారం, గవర్నమెంట్ ఫీ రీఇంబర్స్‌మెంట్ చేస్తోంది కదా. ఇస్తున్నాము కదా. కనుక, పేద వారు కొంత మంది గవర్నమెంట్ కాలేజీకి వెళ్లి చదువుకొనేప్పుడు, గవర్నమెంట్‌కి పెద్ద భారమో మోయలేనిదో కాదు. ఎక్కడ చదువుకొంటున్నా వారికి ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఉంది. స్కాలర్‌షిప్స్ రీఇంబర్స్‌మెంట్ చేస్తున్నాము. దయచేసి ఆవేశుడవద్దు. ముఖ్యమంత్రి గారితో సాధ్యమైనంత త్వరలో మాట్లాడి we will come before the House with a proper answer.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు : From the beginning నేను రోశయ్య గార్ని డైరెక్టుగా అడగలేదు కానీ, ముఖ్యమంత్రి గార్ని అడిగాను. Being a Legislature ఇప్పుడు ఉన్న మునిసిపాలిటీలో తాండూరు మునిసిపాలిటీ ఏమీ బాగా లేదు. నేను 1970 నుండి ప్రైవేటు కాలేజీ నడుపుతున్నాను. మీరు ఎవరైనా వచ్చి ఇన్‌స్పెక్ట్ చేయండి. రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ మరియు తాండూరు రెండే మునిసిపాలిటీలు ఉన్నాయి. I request the Minister to Tandur. చేవెళ్లలాగా అవుతుంది. ప్రాణ

హిత నీళ్లు అడుగుతున్నాము. తాండూరుకి నీటి గురించి అడుగుతున్నాము. I am requesting కానీ ఎక్కడ అవుతోంది. మా ఫైనాన్స్ మినిస్టర్‌ని రెక్వెస్ట్ చేసేది ఏమంటే, ఆయన ఏ విధంగా సహాయం చేస్తారో గానీ తాండూరు, వికారాబాద్‌లకు సహాయం చేయాలని కోరుతున్నాను.

**SEEDS AND PESTICIDES TESTING LABORATARIES**

Q No. 118 (758)

Sri KR AMOS

**Will the Minister for Agriculture be pleased to state :**

a) the number of cases of pesticides and seeds testing conducted to help the farmers;

b) the number of cases booked against the dealers for supplying spurious seeds and pesticides in each district during 2007; and

c) whether there is any proposal to set-up Seeds and Pesticides Testing Laboratories at Mandal and District level?

MINISTER FOR AGRICLTURE (SRI N. RAGHUVEERA REDDY) :

a) The total number of pesticides samples tested were 5,199 numbers and 8,478 numbers of seed samples were rested during 2007-08 (upto January, 2008).

b) The number of cases booked against suppliers of sub-standard seed were, 50 and 46 cases are registered as misbranded in case of pesticides.

c) No Sir.

శ్రీ కె.ఆర్. ఆమోస్ : అధ్యక్షా, లక్షలాది మంది రైతులు ఉంటే, స్యాంపుల్స్ మాత్రం ఐదు వేలే తీసుకొన్నారు. టెస్టింగ్ ల్యాబ్స్‌లో చేసింది చాలా తక్కువ ఉంది. నేను కోరేదేమంటే అన్ని జిల్లాల్లో, అన్ని మండలాల్లో ఈ శ్యాంపిల్స్ తీసుకోవడమే కాకుండా, రైతులకు సరైన విధంగా సీడ్స్ సప్లై చేయడానికి, ల్యాబ్స్, టెస్టింగ్ సెంటర్స్ పెడితే బాగుంటుందా అని ప్రశ్న వేస్తే దానికి సమాధానం నో అని చెప్పారు. నో అని మరి ఎందుకు అన్నారో తెలియదు. రైతులకు మంచి సీడ్స్ లభ్యమౌతున్నాయా? టెస్టింగ్ అవ సరం లేకుండా పెస్టిసైడ్స్ ఇస్తున్నారా తెలియజేయాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఒక కోటి 15 లక్షల మంది రైతులు ఉన్నారు. శ్యాంపిల్స్ 8478 చేశారు. ఇంకా ఎక్కువ చేయాలని చెప్పారు. 2003 సంవత్సరంలో తీసుకొంటే 3800 శ్యాంపిల్స్ ఉండేవి. ఇప్పుడు ఎక్కువ చేశాము. గౌరవ సభ్యుల సూచన మేరకు శ్యాంపిల్స్ ఎక్కువ చేయడానికి వచ్చే సంవత్సరం నుండి చర్యలు తీసుకొంటాము. ల్యాబ్స్ పెడతారా అని అన్నారు. టెక్నిక ల్‌గా వారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా లేదు అని చెప్పాను. కానీ, కొత్తగా హైదరాబాద్‌లో చాలా అధునాతనమైన సమైతీ లో ఎన్.డి.ఏ. ఫింగర్ ప్రింట్స్ ల్యాబ్ వస్తోంది. ఇది భారతదేశంలోనే it will be of its kind. ఇప్పటికే, అన్ని జిల్లాల్లో కూడా 23 సీడ్ టెస్టింగ్ ల్యాబ్స్ ఉన్నాయి. మేము శ్యాంపుల్స్

చేసిన తరువాత గతంలో కంటె నాసి రకమైనవి, నకిలీలు తగ్గాయి. Sub standard after samples 2007-08 లో ఒక శాతానికి తగ్గింది. గతంలో ఇటువంటివి వచ్చినప్పుడు అరెస్ట్ చేసే పరిస్థితి లేదు. గత సంవత్సరం 57 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం 11 మందిని అరెస్ట్ చేయడం జరిగింది.

ఉ.11.30

ఇది సీడ్‌కుసంబందించిన విషయం. ఇప్పుడు పెస్టిసైడ్సుకు సంబంధించి రాజేంద్ర నగర్, గుంటూరు, అనంతపురం వరంగల్, తాడేపల్లి గూడేలలో ల్యాబ్స్ ఉన్నాయి. మరో రెండు ల్యాబ్స్‌ను విశాఖపట్నం, కర్నూలలో త్వరలో ఏర్పాటు చేయబోతున్నాము. గౌరవ సభ్యులు సూచించిన ప్రకారం రైతులకు టైమ్‌లీ అండ్ క్వాలిటీ ఇన్‌పుట్స్ ఇవ్వడంలో ప్రభుత్వం రాజీపడదు.

శ్రీ కె.ఆర్.అమోస్ : అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కీమ్స్ ప్రకారం కిసాన్ క్లినిక్స్ పెట్టాలి. అవి పెట్టడం వల్ల మన రాష్ట్రానికి లాభం అవుతుంది. మరి వాటిని ఎందుకు పెట్టలేక పోతున్నారు? ఆ సబ్సిడీని ఎందుకు ఉపయోగించుకో లేకపోతున్నారు అన్నది క్వశ్చన్ అధ్యక్షా.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మేం కూడా చాలా ప్రాపగేట్ చేస్తున్నాము. అన్‌ఫార్చ్యునేట్లీ అగ్రికల్చర్ బిఎస్‌సి చదివిన వారు దానికి ఎక్కువ మంది రావడం లేదు. వచ్చినచోటల్లా వారందరికీ కూడా మేం సహాయం చేస్తున్నాము. ఎందుకంటే వారికి ఈ రోజు గవర్నమెంట్‌లోను, ప్రైయివేటులోనూ మంచి అవకాశాలూ, మంచి శాలరీలూ ఉన్నాయి కాబట్టి వారు ఆ విధంగా వెళ్లడం లేదు. వచ్చిన వారికి తప్పకుండా మేం ఎంకరేజ్ చేస్తున్నాం .

## పంటల భీమాపథకం

ప్రశ్న . 119 (1143)

సర్వశ్రీ నిమ్మకాయల చినరాజప్ప, పల్లె రఘునాథ రెడ్డి, దాడి వీరభద్ర రావు, మల్లుల లక్ష్మీ నారాయణ:

గౌరవనీయులు వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) 2006-07,2007-08 సంవత్సరాలలో పంట బీమా ప్రీమియం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డు బ్యాంకులు, కో-ఆపరేటివ్ బ్యాంకులకు చెల్లించిన వాటా మొత్తం ఎంత?

బి) పంట బీమా ప్రీమియం నిమిత్తం తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలలోని ఆంధ్రా బ్యాంకుకు చెల్లించిన మొత్తం ఎంత?

గౌ. వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి ):

ఎ) ఏమీ లేదు.

బి) ఏమీ లేదు.

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప: అధ్యక్షా, 2006 సంవత్సరంలో వరదలు వచ్చి ఈస్టు గోదావరి జిల్లాలోని ఏడు మండలాలలో క్రాప్ అంతా డ్యామేజ్ కావడం జరిగింది. ఆ సందర్భంలో ప్రభుత్వం ఈ 7 మండలాలలోని పంటలు నష్టపోయిన రైతులకు కోపరేటివ్ సొసైటీల ద్వారా డబ్బును ఇన్స్యూరెన్సు కంపెనీల ద్వారా ఇప్పించడం జరిగింది. అయితే ఆంధ్రా బ్యాంకుకు ప్రభుత్వం జమ కట్టవలసినది రూ. 5 కోట్లు. అది జమకట్ట లేదు. దాని మీద ప్లానింగ్ బోర్డు వద్దకు, కలెక్టరు గారి వద్దకు పోయి కలవడం జరిగింది. వారికి వివరించడం, డిస్కషన్ చేయడం జరిగింది. కాని అధికారులు ప్రభుత్వాన్ని తప్పుతోవ పట్టిస్తున్నారు. ఒకసారి డబ్బిచ్చి కూడా ఇవ్వలేదంటున్నారు. ఒకసారి ఇవ్వడం లేదంటున్నారు. రెండు సందర్భాలు ఆ విధంగా ఉన్నాయి. కాబట్టి దానిని పరిశీలించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ప్రశ్నను బట్టి సమాధానం వుంటుంది. ప్రశ్నలో వున్నది ఏమిటంటే 2006-07, 2007-08 లో పంటల బీమా ప్రీమియం వాటా ప్రభుత్వం తరపున షెడ్యూల్డు బ్యాంకులకు, సహకార బ్యాంకులకు చెల్లించిన మొత్తం ఎంత అని అడిగేరు. ప్రభుత్వం బ్యాంకులకు ప్రీమియం చెల్లించదు. బీమా కంపెనీకి చెల్లిస్తుంది. అందువల్ల అతను అడిగిన ప్రశ్నకు సమాధానం ఆ విధంగా వచ్చింది. రెండవది, పంటల బీమా ప్రీమియం నిమిత్తం తూర్పు గోదావరి కృష్ణా జిల్లాలలో ఆంధ్రాబ్యాంకుకు చెల్లించిన మొత్తం ఎంత అని అడిగేరు. ఇది కూడా ప్రభుత్వం బ్యాంకుకు చెల్లించదు. ఇన్సూరెన్సు కంపెనీకే చెల్లిస్తుంది. అందువల్ల లేదని అన్నాము. గౌరవ సభ్యులు అడిగేరు, కృష్ణా జిల్లాలో ఆంధ్రాబ్యాంకు జోనల్ ఆఫీసుకు రూ. 6 కోట్ల 83 లక్షల 68 వేలు ఇవ్వవలసి ఉంది. అదే విధంగా తూర్పు గోదావరి జిల్లా ఆంధ్రాబ్యాంకు జోనల్ ఆఫీసు కాకినాడలో రూ.5 కోట్ల 2 వేలు. మొత్తం రూ.11 కోట్ల 83 లక్షల 70 వేలు ఇంకా రైతులకు 2006 వ సంవత్సరంలో ఏ రైతులైతే పంట నష్టపోయారో వారికి ఈ డబ్బు చేరవలసిన అవసరం ఉంది. 2006 సంవత్సరానికి సంబంధించి, 6 లక్షల 43 వేల మంది రైతులకు రూ.539 కోట్ల 89 లక్షల డబ్బు మంజూరు అయింది. ఇన్సూరెన్సు కంపెనీ వారు పే చేశారు. ఈ రూ.11 కోట్లు పెండింగు ఉంది. అందులో రు.6 కోట్లు పెండింగు ఉంది కృష్ణా జిల్లాకు సంబంధించి విజయవాడలో. మరో రూ.5 కోట్లు పశ్చిమ గోదావరి జిల్లాలో పెండింగు ఉంది. ఈ రెండు ఖరీఫ్ మరియు రబీ పంటలకు సంబంధించి కొంత కమ్యూనికేషను గ్యాప్ భారత ప్రభుత్వానికి, ఇన్సూరెన్సు కంపెనీకి రావడం వల్ల లేటు అయింది. ప్రస్తుతం ఆ అవరోధాలన్నీ తొలగిపోయాయి. నిన్ననే ఇక్కడ మన ఫైనాన్సు డిపార్టుమెంటు కూడా మనం విడుదల చేయాల్సిన డబ్బు కూడా విడుదల చేయడం జరిగింది. ఒక వారం రోజుల లోపు ఆ డబ్బు రైతుల అకౌంటుకి జమ చేయడం జరుగుతుంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : రైతులు చెల్లించే ప్రీమియంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం సబ్సిడీ ఇస్తున్నది. చిన్నకారు, సన్నకారు రైతులకు వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో 10 శాతం ప్రీమియం సబ్సిడీని పెంచే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తున్నదా? అదే విధంగా అగ్రికల్చర్ డిపార్టుమెంటులో గాని, డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్సులో గాని, స్టాటిస్టికల్ స్టేటస్ చాలా

తక్కువగా ఉంది. దీని వల్ల క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరిమెంట్సు గాని, రైతుల కిచ్చే బీమా గాని స్టాఫ్ తక్కువ ఉండటం మూలంగా వారికివ్వడం ఆలస్యం అవుతున్నది. కాబట్టి, స్టాఫ్‌ను పెంచేందుకు ఉన్న పోస్టులను ఫిలప్ చేసేందుకు ప్రభుత్వం ఏమైనా ఆలోచన ఏమైనా చేస్తున్నదా? పైలట్ ప్రాజెక్టులో 22 జిల్లాలలో విలేజ్ యూనిట్‌గా ఏ క్రాప్‌కు తీసుకుంటున్నారో చెప్పాల్సిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవ సభ్యులు ఈ ప్రీమియంలో ప్రభుత్వ షేరు ఎంత అని అడిగేరు. మన రాష్ట్ర ప్రభుత్వం నుండి 10% ఉంది అన్నారు. 10% లేదు. 5% మాత్రమే ఉంది. 5% షేరు సెంట్రల్ గవర్నమెంటు ఇస్తే, మనం 5% ఇస్తున్నాము. 90% ప్రీమియం రైతులే కడుతున్నారు. అన్‌ఫార్చ్యునేట్లీ గత ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఈ సన్‌సెట్ అనే దానిని తీసుకువచ్చి గతంలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఉన్నపుడు 50% ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కట్టేవాళ్లు. మిగిలిన దానిని రైతులే కట్టేవారు. గత ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకున్నదాని ఫలితంగా సంవత్సరం సంవత్సరానికి ఇది తగ్గుతున్నది. రాబోయే రోజులలో ఇది కూడా ఉండదు. 100% రైతులే కట్టవలసి ఉంటుంది. ప్రీమియం అన్నటువంటిది ఒక చిన్న పోర్షను. ఈ రాష్ట్ర ప్రభుత్వం డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ చేయనటువంటి విధంగా గత నాలుగు సంవత్సరాలుగా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఇన్సూరెన్సు 5 జిల్లాలలో చేయడం జరిగింది. మళ్లీ గత సంవత్సరం 10 జిల్లాలలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని చేయడం జరిగింది. ఈ సంవత్సరం నుంచి, అంటే 2008 ఖరీఫ్ నుంచి 22 జిల్లాలలో కూడా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఇన్సూరెన్సు చేయబోతున్నాము. దీనివల్ల ఉపయోగం ఏమిటంటే, ఇందాకా గౌరవ సభ్యులు చెప్పారు. ఈ క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరిమెంట్స్ అనేవి మండలంలో ఏదో 8, గాని 10 గాని చేస్తారు. దాని వల్ల రైతులకు న్యాయం జరగడం లేదు. నేనొక ఉదాహరణ ఇస్తాను. 2005లో కేవలం 5 జిల్లాలలో మాత్రమే ఇన్సూరెన్సుకు village as a unit ఉంది. మిగిలిన 17 జిల్లాలలో మండలం యూనిట్‌గా ఉంది. Village as a unit గా ఉన్న 5 జిల్లాల్లో పంట నష్టపోయిన వారికి రూ.292 కోట్లు రైతులకు ఇన్సూరెన్సు ద్వారా లబ్ధి కలిగింది. 5 జిల్లాలకు రూ.292 కోట్ల లబ్ధి కలిగితే 17 జిల్లాలలో అదే కరువు, వరదలు వస్తే అక్కడ మండలం యూనిటగా ఉంది కాబట్టి, కేవలం రూ.201 కోట్లు మాత్రమే లబ్ధి కలిగింది. 2006 వ సంవత్సరంలో అదే 5 జిల్లాలలో గ్రామం యూనిట్‌గా ఉంది కాబట్టి, రూ. 392 కోట్లు ఇన్సూరెన్సు కంపెనీల ద్వారా రైతులకు లబ్ధి కలిగింది. మండలం యూనిట్‌గా ఉన్న 17 జిల్లాలలో రూ.147 కోట్లు మాత్రమే లబ్ధి కలిగింది. ఈ అనుభవంతో గౌ. ముఖ్యమంత్రి గారు ఇది తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వనికి కూడా దీని వల్ల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. అయినాకూడా ఫరవాలేదన్నారు. ఇన్సూరెన్సు అనగానే కేవలం ప్రీమియం డబ్బు, రైతుల కట్టినటువంటి డబ్బు పోను, మిగిలిన డబ్బులో సగం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. సగం కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. రైతులు ఉప్పెనలలో గాని, వరదల్లో గాని, కరువుల్లో గాని నష్టపోయినపుడు వారికి బాసటగా ఉండాలని గ్రామాన్ని యూనిట్‌గా మొత్తం రాష్ట్రం, రాష్ట్రాన్నే తీసుకోవడం జరిగింది. దాని ద్వారా రాష్ట్రంలో రైతుల కడగండ్లు తీరుతాయని తెలియజేస్తున్నాను.

Q.No.120 (1114)
MR. CHAIRMAN: Question No.120(1114) is post poned.

ఉ.11.40

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## శ్రీ వెంకటేశ్వర సహకార భవన నిర్మాణ సొసైటీకి సంబంధించిన సవరించిన లేఔట్

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.10-వి

సర్వ శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, బి.కమలాకర్ రావు, షేక్ హుస్సేన్:

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) బంజార హిల్స్, రోడ్డు నెం.12 వద్ద ఎం.ఎల్.ఏల కోసం ఉన్న శ్రీ వెంకటేశ్వర సహకార భవన నిర్మాణ సొసైటీకి కేటాయించిన అదనపు 4 ఎకరాలు (100+ 4) భూమిని చేరుస్తూ, 1993వ సంవత్సరంలో సొసైటీ సవరించిన లేఔట్‌ని సమర్పించిన విషయం వాస్తవమేనా:

ఆ) అయితే, సవరించిన లేఔట్ స్థితి ఏమిటి:

ఇ) సొసైటీ సభ్యుల ప్రయోజనం కోసం 104 ఎకరాల (100 + 4) సవరించిన లేఔట్ ఆమోదించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)

అ) అవునండీ.

ఆ) భూమి స్థాయిలో చేపట్టిన పనులు అంటే రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, ప్లాట్లు మొదలయిన వాటి సవివరమైన కొలతలతో పాటుగా ఆక్రమణల వివరాలతో ఒక సమగ్ర ప్లాన్‌ను సమర్పించవలసిందిగా సొసైటీ కార్యదర్శిని కోరడం జరిగింది. వారి నుండి ఆ ప్లాన్ అందవలసి ఉంది.

ఇ) సమగ్ర ప్లాను అందిన వెంటనే, లేఔట్ నియమాల ప్రకారం, సవరించిన లేఔట్‌ను ఆమోదించడానికి తదుపరి చర్యలు తీసుకోనబడుతుంది.

SRI B. KAMALAKER RAO : Sir, Society in 1993 has requested to approve the revised plan. 15 years have elapsed. Since 15 years, there is no action and the Government has allotted 4 more acres to the Society. What happened during these 4 years.? Government do not know. Neither the society cared to have come with the revised plan nor the Government received the revised plan. 15 years time is given to the society. Why? Then what is the fate of other people? In the society, some extent of land was occupied by some members. I request the Hon'ble Minister to take drastic action instead of waiting for the society to come with the revised plan. In this context, why not the Government, get it revised with the details available with it?

SRI PALVAI GOVARDHANA REDDY : Sir, Is it a fact that there was a meeting with the Hon'ble Speaker to sort out all these problems? Number of times, the Speaker had a meeting with the Commissioner, Municipal Corporation, Hyderabad ,Principal Secretary and all other concerned officials. ఛైర్మన్‌గారు తమతోకాదుసార్, స్పీకర్‌గారితో ఒక మీటింగ్ జరిగింది. Principal Secretary, Municipal Commissioner and various other people have come. వచ్చినాక, మొత్తం డిస్‌కస్ చేసినారు, చేసి మొత్తం సర్వే చేపించి, దానిని శాంక్షన్ చేస్తామని అన్నారుసార్. ఇటువంటి మీటింగులు అయిదారు జరిగినాయి. So far they have not taken any action మళ్లా మున్సిపల్ కమీషర్ ఎందుకు ఒప్పుకొని పోతున్నాడు? ఎందుకు చేయడం లేదు?

అదేవిధంగా హుడా వాళ్ళు, కలెక్టర్ గారు కూడా ఒప్పుకొని పోతున్నాడు. But nothing is being done. Therefore, I only request the Minister to immediately fix a meeting. తమరి ఆధ్వార్యంలో కూడా మీటింగ్‌కు పిలిచారు, కాని పాతవన్నీ వాళ్లు మరచిపోయి తిరిగి క్రొత్తవి చెపుతుంటారు. ఆవిధంగా కాకుండా మంత్రిగారు ఒక మీటింగ్ ఏర్పాటుచేసి కలెక్టర్‌ని, హుడాను, మున్సిపల్ కమీషనర్‌ని పిలిచి మొత్తం సార్టౌట్ అయ్యేటట్లు చూడాలి.

ఇంకొకటి అధ్యక్షా, ప్లాట్ లేని దగ్గర బిల్డింగులు కట్టేశారు, రోడ్లు బంద్ చేసి బిల్డింగులు కట్టారు, పార్క్‌లు ఆక్యుపై చేసి బిల్డింగులు కట్టారు. But Municipal Commissioner, Municipal Corporation has not taken any action. ఇంత డల్ మున్సిపల్ కమీషనర్ మన మున్సిపల్ కార్పోరేషన్‌లో ఉంటే ఎట్లాగండి? They have to take action. ఎవరన్నా ఇల్లీగల్‌గా బిల్డింగులు కట్టినట్లయితే, వాటిని కూలకొట్టాలి. కాబట్టి, I only request that whether he is going to take proper action on people who have not taken action and also implement all the accepted demands.

MR.CHAIRMAN : Mr. Goverdhana Reddy, You are a member of the Society and I am also residing there. I will speak to the Hon'ble Speaker and fix a date.

శ్రీ కనుమూరు బాపిరాజుః అధ్యక్షా, మీ చాంబర్‌లో మీటింగ్ పెట్టండి సార్.

MR.CHAIRMAN: స్పీకర్‌గారు కూడా ఉన్నారు, స్పీకర్‌గారి చాంబర్‌లో మీటింగ్ పెడతాము. Leave it to the Minister.

శ్రీ కనుమూరు బాపిరాజుః రిక్వెస్ట్ చేస్తున్నాం సార్, తరువాత వారి ఇష్టం మీ ఇష్టం.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, కొన్ని వివరాలు తమ సమక్షంలో వివరిస్తాను. తమరి అనుమతితో మొట్టమొదటి సొసైటీ వారు 1982లో లే-అవుట్ నెంబర్.153/77న మంజూరు పొందినారు. ఆ లే-ఔట్ రెండవ సారి 1984వ సంవత్సరంలో మార్పులు చేయించినారు. మళ్లీ అదే సంవత్సరం అనగా 1984లో మరొకసారి మార్పుచేయించి LP No.19/82ను మంజూరు

పొందినారు. ఆ తరువాత 1985వ సంవత్సరం మళ్లీ మార్పు చేయించి, LP No.71/22న శాంక్షన్ చేయించుకున్నారు.

ఆ తదుపరి 1987వ సంత్సరంలో తిరిగి ఆ లే-అౌట్ మార్పుచేసి LP No.140/92లో మంజూరు చేయించుకున్నారు. ఆ తదుపరి 1983లో, 1988లో ఇచ్చిన లే-అౌట్‌ను సవరించాల్సిందిగా అర్జీ దాఖలు చేసి ఉన్నారు. ఇవన్నీ కూడా సొసైటీ వాళ్లు అధికారులతో చేయించుకున్నవే. మేము కాని మా అధికారులు గాని వారి దగ్గరకు వెళ్లి ఇది అట్లా వుంది, ఇది ఇట్లా వుందని, దానిని ఏదో చేసిన కార్యక్రమం కానేకాదు. అది అందరికీ తెలిసినటువంటి విషయమే.

అదేకాకుండా, మేము ఏమి చెప్పామంటే, లే-అౌట్ మళ్లీ ఇవ్వమంటే, దానికి సంబంధించిన వివరాలు-- చాలా encroachments -- ఉన్నాయని పెద్దలు చెప్పారు. Encroachment కి Government is not responsible, society వుంది, Department is also not responsible. ఆ సొసైటీ తమకు తెలియనిది కాదు. ఆ విషయాలు మేము మాట్లాడినాము. ఒకసారి వారిని ఆఫీసుకు పిలిచి హియరింగ్ కూడా చేశాము. మీరు ఉన్న దానిని ఒక లే-అౌట్ తయారు చేయించి, మీ సొసైటీ ద్వారా మాకు ఇప్పించండి. అప్పుడు మేము దానిలోకి వచ్చి, ఏవిధంగా ఉందో వివరంగా తెలుసుకొని మీ అందరినీ కూర్చోపెట్టి మాట్లాడి. మీ అనుమతితో సరైన యాక్షన్ తీసుకుంటాము.

లోగడ కూడా సొసైటీ అధ్యక్షులు మా దగ్గరకు వచ్చారు. ప్రభాకర్ రెడ్డిగారు అనుకుంటాను ఆ సొసైటీ అధ్యక్షులు, వారు వస్తే మేము స్పష్టంగా చెప్పాము. ఇంతవరకు వారు మాకు ఆ లే-అౌట్ పంపిచలేదు. తరువాత మేము కొన్ని లేఖలు వ్రాశాము. 30.04.2002 లో ఒక లేఖ వ్రాశాము, 16.08.2004 లో వ్రాశాము, 29.10.2004 మరో లేఖ వ్రాశాము. అదేవిధంగా 10.04.2007లో కూడా వారికి మీ లే-అౌట్‌ని సబ్‌మిట్ చేయండని, మీకు అక్కడున్నటువంటి పరిస్థితులన్నింటినీ ఒక లే-అౌట్ చేయించి రికార్డు ఇచ్చినట్లయితే దానిమీద యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని మేము చెప్పాము. అయినా, ఇంతవరకు వారు ఇవ్వడం జరగలేదు. వారు కోరిన ప్రకారం తమ సమక్షంలో మళ్లా మా అధికారులను కూడా పిలిచి దానిని పరిష్కారం చేయడానికి మాకు ఏవిధమైన అభ్యంతరం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR. CHAIRMAN : You give your suggestion only. When the Minister has agreed for a meeting with you, what is the problem?

(Sri Palvai Goverdhana Reddy rose to speak)

Mr.Goverdhana Reddy, please bear with me. He has understood the problem.

**PERMANENT MINORITY WELFARE OFFICERS IN 12 DISTRICTS**

S.N.Q.No.10-Y

Sri Shaik Hussain, Sri B.Changal Rayudu, M.L.Cs.,

Will the Minister for Energy, Minorities Welfare be pleased to state:

a) The number of permanent Minority Welfare Officers working in 12 districts in which Urdu is being continued as 2nd official language:

b) The number of those who are on deputation: and

c) the reasons for which permanent Minority Welfare Officers not being appointed?

MINISTER FOR Energy, Minorities (Sri Md.Shabbir Ali)

a) Nil

b) Seven (7)

c) In G.O.Ms.No.37, MW(OP) Department, dated.13.3.1996 and G.O.Ms.No.161, M.W(M&R) Department, dated.09.07.1999 while sanctioning 84 posts including 12 posts of District Minority Welfare Officers, it has been ordered to fill up them by redeployment from the surplus manpower already available with Finance Department and the District Collectors, the posts of District Minorities Welfare Officer and other supporting staff are filled up on deputation basis (O.D) from the employees working in the departments of State Government who are eligible and willing to work on deputation.

ఉ.11.50

శ్రీ షేక్ హుస్సేన్:- అధ్యక్షా, 2003-2004లో కేవలం మైనారిటీల సంక్షేమానికి 36 కోట్లు మాత్రమే ఆ ప్రభుత్వం కేటాయించింది . ఈ రోజు డా. వై.యస్.రాజశేర రెడ్డి గారి ప్రభుత్వం అంతకు అయిదు అంతలు అంటే 181 కోటి రూపాయలు కేటాయించింది. నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను పాత చట్టాల ప్రకారం ఒక వేళ డెప్యూటేషన్ మీద పని చేసే వాళ్లు ఉంటే ఇంత ఉన్నతమైనటువంటి అభివృద్ధిని కాంక్షించేటువంటి మన ప్రభుత్వం మైనారిటీలలో ఖచ్చితంగా పర్మేనెంట్ ఉద్యోగులను నియమించి ఈ సంక్షేమాన్ని ఇంకా హితోధికంగా ముందుకు తీసుకుపోవలసిన అవసరమూ, అగత్యమూ ఇంకా ఎంతైనా ఉంది. అంతే కాదు ఒక కమీషనరేట్‌ను కూడా ఏర్పాటు చేసి ఈ సంక్షేమాన్ని చాలా సూక్ష్మంగా పరిశీలించి దీన్ని పురోగమింపచేయాల్సిన అవసరం ఉంది అని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను .

శ్రీ చంగల్ రాయుడు:- అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటటి ఒక ఉర్దూకు, ముస్లింకు సంబంధించిన భాషే కాదు, అందరూ కూడా తెలంగాణా ప్రాంతకలోనైతేనేమీ, కడప, కర్నూలులో కూడా ఎక్కువ మంది మాట్లాడుతున్నటువంటి భాష. ఇప్పుడే షేక్ హుస్సేన్‌గారు చెప్పారు నిధులు పెరిగినాయి, ఎక్కువ డబ్బులు మంజూరు చేయడం జరిగింది కాని అధికారుల సంఖ్య తగ్గిపోతున్నది దానికి పర్మేనెంట్‌గా ఉద్యోగస్థులను తీసుకువస్తే ఖచ్చితంగా వాటిని అమలుచేసుకోవడానికి వీలుంటుందని చెప్పి మంత్రిగారికి మీద్వారా తెలియచేస్తున్నాను .

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు షేక్ హుస్సేన్‌గారు చెప్పినట్లు వాస్తవమే. 1999లో అప్పుడు సాంక్షన్ చేసినారు కేవలం 15 శాతం కంటే ఎక్కువ ఉర్దూ భాష మాట్లాడే జిల్లాలు ఉన్నచోట 12 జిల్లాలు ఉండేవి, ఆ 12 జిల్లాలకు డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ సాంక్షన్ చేశారు.

కాని ఇప్పుడు 12 జిల్లాలు పోయి 15 జిల్లాలకు పెంచాము. కరీంనగర్ అండ్ నల్గొండ కూడా పోయిన సంవత్సరం ఈ రెండు జిల్లాలకు సెకండ్ ఉర్దూ భాషగా ట్రీట్ చేయడం జరిగింది . దాని తర్వాత బడ్జెట్ కూడా గౌరవ సభ్యులు షేక్ హుస్సేన్‌గారు చెప్పినట్లు 3 & 4 లో కేవలం 36 క్రోర్స్ బడ్జెట్ ఉండేది అధ్యక్షా అండ్ స్కాలర్ షిప్స్‌లో కేవలం 3. 8 crores ఉండేది కాని ఇప్పుడు బడ్జెట్ 181 కోటి అయింది, మరి స్కాలర్‌షిప్ బడ్జెట్ కూడా సుమారు 121 కోటి కావడం నిజంగా ఈ స్టాఫ్ తక్కువ అవుతుంది దానిని తప్పనిసరిగా మేము డిపార్టుమెంటుని ఆల్‌రెడీ వర్క్ చేయమని డైరెక్షన్ ఇచ్చాము. తొందరగా డిపార్ట్‌మెంటు పైజుగా పర్మెనెంట్ ఆఫీసర్ చేయాలి, ఒక కమీషనరేట్ విషయంలో కూడా గౌరవ సభ్యులు చెప్పినారు ఈ విషయం ఇంకా అండర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ పరిశీలనలో ఉన్నది అని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను .

MR.CHAIRMAN:- The paper included in the agenda is deemed to have been placed on the table of the House. I

A copy of the 45th Annual Administration Report for the year 2004-2005 pertaining to Andhra Pradesh State Road Transport Corporation under Section 35 (3) of the Road Transport Corporation Act, 1950.

ప్రకటన

ఎయిడెడ్ కాలేజ్ లెక్చరర్ల సమ్మె గురించి

శ్రీ డి . శ్రీనివాస్:- అధ్యక్షా, నేను అసెంబ్లీలో ఉన్నప్పుడు ఎయిడెడ్ కాలేజ్ టీచర్సు యొక్క అండర్ స్ట్రైక్ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు నాకు రోశయ్యగారు నా దృష్టికి తీసుకు వచ్చారు . దాని మీద వాస్తవంగా వాళ్ల రిప్రజెంటేటివ్స్ నా దగ్గరకు సుమారు 50 మంది వచ్చారు . I have a detailed discussion with them for about one hour. దానికి తప్పకుండా ఏదైనా మార్గాన్ని కనిపెడతామని చెప్పాము . అయినా కూడా for the convenience of the members we have raised the issue yesterday . రేపు ఉదయం 9.30 కు రోశయ్య గారి చాంబర్స్‌లో మా ఆఫీసర్సును పిలిపిస్తాను . We can have an interaction in principle రేపు ప్రిలిమినరీ మీటింగు రేపు మేము చేసిన తర్వాత దాని పైన ఏం చర్యలు తీసుకోగలుగుతాము అనేది మేము further గా దాని మీద మీటింగు పెడతాము . We will have a preliminary meeting tomorrow at 9.30 A.M in the Chambers of the Hon'ble Finance Minister in the council premises itself.

శ్రీ వి . బాలసుబ్రహ్మణ్యం:- సార్, రోశయ్య గారు మాకు ఇచ్చిన హామీ మేరకు మేము వాళ్ల దగ్గరకు వెళ్లి వాళ్ల నిరాహార దీక్షను విరమింప చేశాము. మేము ఆ విధంగా విరమింప చేసిన దానికి న్యాయమైన రిజల్ట్స్ కనుక రాకపోతే మేము బదనాము అవుతాము. రోశయ్య గారు చెప్పిన దాని మేరకు మేము వెళ్లి స్వయంగా వాళ్ల దీక్షను విరమింప చేశాము. దానికి తగిన రిజల్ట్స్ రావాలని కోరుతున్నాను .

MR.CHAIRMAN:- Now Tea Break for 15 minutes.

(Then the House adjourned at 11.55 a.m. for Tea for 15 minutes.)

మ.12.20

**(THE HOUSE REASSEMBLED AT 12.20 NOON WITH THE HON'BLE CHAIRMAN**

**IN THE CHAIR)**

**అర్జీల సమర్పణ**

శ్రీ వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్: అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరులో యం .పి.టి.సి.లపై జరిగినటువంటి దౌర్జన్యానికి సంబంధించి యం .పి.టి.సి.ల సం ఘ సభ్యులు మీకు ఒక పిటిషన్ ఇవ్వడం జరిగింది. దానిని మీకు సమర్పిస్తున్నాం . దయచేసి న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాము.

**ప్రకటన**

**ప్రకాశం, గుంటూరు ఇతర జిల్లాలలో అకాల భారీవర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజి గురించి**

శ్రీ యన్.ర ఘువీరారెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి: సార్, దయచేసి ఆ copies సభ్యులకందరికి circulate చేయండి both If necessary Telugu and English రెండు కూడా వున్నాయి.

అధ్యక్షా, '' ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఇతర జిల్లాలలో అకాల భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజి'' దీనిపై గౌరవనీయులైన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు చేయు వివరణపై ఈ స్టేటుమెంటును సభ ముందు వుంచుతున్నాను. గత 100 సంవత్సరాల కాలంలో కేవలం మూడు సార్లు మాత్రమే అరుదుగా సంభవించిన ఇట్టి అకాల భారీ వర్షాలను దృష్టిలో వుంచుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింద వివరించిన పరిమాణం ప్రకారం ప్రత్యేక ప్యాకేజీతో రైతులకు ఉదారంగా సహాయం అందించాలని నిర్ణయించింది.

| వరుస సంఖ్య | ప ం ట | నష్ట స్వభావం | హెక్టారు ఒక్కొంటికి ప్రత్యేక ఆర్థిక సహాయం (రూ.) |
|---|---|---|---|
| 1. | వరి | పూర్తిగా నష్టపోయిన | 4,500/- లు . |
| 2. | పప్పుధాన్యాలు (శెనగలు, కందులు, పెసలు, మినుములు, ఇతర పప్పుధాన్యాలు | పూర్తిగా నష్టపోయిన | 3,750/- లు. |
| 3. | మొక్కజొన్న | పూర్తిగా నష్టపోయిన | 3,750/- లు . |
| 4. | వేరుశనగ | పూర్తిగా నష్టపోయిన | 4,500/- లు . |
| 5. | సన్‌ఫ్లవర్ | పూర్తిగా నష్టపోయిన | 3,750/- లు . |
| 6. | మిర్చి | పూర్తిగా నష్టపోయిన | 4,500/- లు . |
| 7. | కూరగాయలు | పూర్తిగా నష్టపోయిన | 4,500/- లు . |

పంట పూర్తిగా నష్టపోయిన సందర్భంలో హెక్టారుకు రూ. 5,000/- ల చొప్పున, పంట పాక్షికంగా నష్టపోయిన సందర్భంలో హెక్టారుకు రూ.2,000/-ల చొప్పున పొగాకు రైతులకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చడానికి పొగాకు బోర్డు ముందుకు వచ్చింది. వీరు తక్షణమే పంపిణీ ప్రారంభిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఐ. తో సంప్రదింపులు జరుపుతున్నది. దెబ్బతిన్న వరి సేకరణ కోసం స్పెసిఫికేషన్ల సడలింపుకు కేంద్ర ప్రభుత్వం నుండి ఆమోదం రావలసి వుంది. దెబ్బతిన్న ప్రాంతాలలో వారం రోజుల లోనే ఎఫ్.సి.ఐ. తన సేకరణ కేంద్రాలను ప్రారంభిస్తుంది.

రైతుల అభ్యర్థనను అంగీకరిస్తూ, రాష్ట్ర చరిత్రలోనే మొదటి సారి ప్రత్యేక ప్యాకేజిగా, దెబ్బతిన్న శెనగ, సేకరణను ప్రారంభించవలసిందిగా మార్క్‌ఫెడ్‌కు ఆదేశాలను జారీ చేయడమయింది. దెబ్బతిన్న శెనగను క్వింటలు ఒక్కింటికి రూ.1700/- ల చొప్పున సేకరించడమవుతుంది. ఈ చర్యలో మార్క్‌ఫెడ్‌కు వచ్చిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.

దెబ్బతిన్న జిల్లాలలో భారీ పంట నష్టాలకు గాను పంట రుణాల రీ-షెడ్యూలు, కొత్త రుణాల జారీ మొదలగు విషయాలలో జిల్లా స్థాయిలో ఇప్పటికే ప్రత్యేక బ్యాంకర్స్ సమావేశాలు జరిగాయి.

శ్రీ జి. వెంకటరమణారెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు కూడా అడిగాను. మా దగ్గర మేడారం జాతర వున్న కారణంగా రిపోర్టు పంపినట్లు లేదు మా జిల్లా నుండి అధికారులు. వరంగల్ జిల్లాను కూడాఇతర జిల్లాలకు వర్తించే విధంగా నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజి క్రిందకు చేర్చి అకాలవర్షాల వల్ల నష్టపోయినవారికి వర్తింపజేసే రాయితీలను వరంగల్ జిల్లా రైతులకు కూడా వర్తింపజేయాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా శాసనసభ మరియు శాసన మండలి జరుగుతున్నాయి కాబట్టి ఈ అకాల వర్షాలు కూడా శాసన సభ, మండలి సమావేశాలు మొదలైనప్పటి నుండి మొదలయ్యాయి. రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురిసి రైతాంగాన్ని చాలా తీవ్రంగా నష్టం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని ఆదుకోవడానే నిర్ణయానికి రావడం హర్షించదగినటువంటి పరిణామంగా మేము భావిస్తున్నాము. దాన్ని అభినందిస్తున్నాము. (చప్పట్లు) అదే సందర్భంగా వారు భాద్యతగా కొన్ని జిల్లాలు మాత్రమే మెన్షన్ చేస్తారు .మరోసారి కూడా మీకు చెప్పాను. పది సెంటిమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం కురిసినటువంటి ప్రాంతాలు, భద్రాచలం, ఏటూరు నాగారం, పోలవరం, ఉభయగోదావరి జిల్లాలు, ఇంకా చాల వున్నాయి. వరంగల్ జిల్లా కూడా బాగా దెబ్బతినింది. కొంత అది, ఇదే అనిప్రాంతాలనే కాకుండా వర్షాలు ఎక్కడైతే తీవ్రంగా కురిసి దెబ్బతిన్నాయో, ఆ ప్రాంతం గాని, ఈ ప్రాంతం గాని, కోస్తా గాని, ఆంధ్ర గాని, తెలంగాణా గాని, సైక్లోన్స్ ఎక్కువగా కోస్తా నుండి వస్తాయి. నేను మొన్న కూడా చెప్పాను. తూర్పు ,పశ్చిమ కనుమల పరిసర ప్రాంతాల నుంచి వచ్చెటటువంటి వర్షాలు అన్ని కూడా ఆ ప్రాంతాలకు ఎక్కువగా వస్తు వుంటాయి. అందుకనే తెలంగాణా ప్రాంతములో, ఆంధ్ర ప్రాంతములో రైతాంగం దెబ్బతినింది. మన రైతులు damage అయ్యారు. మిరపరైతులైన, పొగాకు రైతులైనా తప్పితే ఇంకొక

పంట రెడ్ గ్రామ్, గ్రీన్ గ్రామ్, ఈ పంటలు పండించేటటువంటి రైతాంగంనకు చేసేటటువంటి సహకారం,రాగద్వేషాలకు అతీతంగా, పార్టీలకతీతంగా చేసి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవడానికి అవకాశం వుంటుంది. I hope the Government will rise to the occasion.

శ్రీ వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్: అధ్యక్షా, మంత్రి గారు ప్రకటన చేసినందుకు చాలా సంతోషం .కాకాపోతే జరిగిన నష్టం చాలా తీవ్రంగా మా కృష్ణా జిల్లాలో కానివ్వండి, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో జరిగింది. దీనిపైన నిన్న మన గౌరవనీయులైన మంత్రిగారు రోశయ్య గారు మాట్లాడడం టి.వి.లో చూసాను. వారు మాట్లాడుతూ, ఎప్పుడు కని,విని ఎరగనటువంటి నష్ట పరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని చెబితే, చాలా సంతోషించాం . భారీ యెత్తున ఇస్తారని ఆశించాం . రాష్ట్రంలో రైతాంగం అంతా ఆశగా దాని కోసం ఎదురుచూస్తుంది. మరి ఈ రోజున మంత్రి గారి ప్రకటన చూస్తే వరికి హెక్టారుకు 4,500/-రూపాయలన్నారు. అంటే సుమారు ఎకరానికి 1700/- లేదా 1800/- రూపాయలు వస్తుంది.

మ.12.30

అది ఏ మూలకూ సరిపోదు. కనీసం నారుకి కూడా సరిపోదు. మా కృష్ణా జిల్లా రైతాంగం అడుగుతున్నారు. మినిస్టరు గారు చెప్పిన దాని ప్రకారం కనీ వినీ కాకపోయినా రూ.10 వేలు గాని, రూ.15 వేలు గాని హెక్టారుకి మినిమం ఇస్తే బాగుంటుంది. అలాగే పప్పుదినుసులు మొక్కజొన్న, వేరుసెనగకు పెంచితే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. కనీ వినీ అంటూ భారీ ఎత్తున అన్నారు కాబట్టి చెబుతున్నాను. అధ్యక్షా, దయచేసి, గౌరవనీయ మంత్రి గారిని దీనిపైన పునరాలోచించి పెంచితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ గిడుగు రుద్రరాజు : గతంలో ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగినపుడు గత ప్రభుత్వం ఏమైనా ఇచ్చిందా? ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజికి రైతుల పక్షాన అభి నందిస్తూ గతంలో జరిగిన సందర్భాలలో ఇటువంటి ప్యాకేజీలు ఇచ్చారా? పంట నష్టపరిహారం ఎంత చెల్లించారు? ప్రత్యేక ప్యాకేజి ద్వారా ఎటువంటి ఏర్పాట్లు చేశారని మినిస్టరు గారిని అడుగుతున్నాను. తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి అక్కడ కూడా పంట నష్టం జరిగింది. దానిని కూడా మినిస్టరు గారు పరిగణనలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా. రాయపాటి శ్రీనివాస్ : మీ ద్వారా ప్రభుత్వాన్ని అడిగేది, గతంలో ఇచ్చిన నష్టపరిహారం కంటే స్పెషల్ ప్యాకేజి ద్వారా ఈనాడు ఎక్కువ మొత్తాన్ని ఇస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ నష్ట పోయిన రైతాంగానికి పొగాకు బోర్డు ఇచ్చిన సహకారం గాని, సెనగని మార్క్‌ఫెడ్ ద్వారా కొని పించేందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, మిర్చికి రూ.50 వేలు, రూ.60 వేలు పెట్టుబడి అవుతుంది. పంట చేతికి వచ్చే సమయంలో కళ్లంలో ఉండగా వర్షాల వల్ల బాగా తడిసి, వాటి కలర్ ఫేడ్ అవుతోంది. వాటిని మార్కెట్‌లో తక్కువ రేటుకు కొంటారు. కాబట్టి మార్క్‌ఫెడ్ ద్వారా ఇంటర్‌వెన్షన్ స్కీము ద్వారా మిర్చిని కొనుగోలు చేయించాలి.

శ్రీ కనుమూరి బాపిరాజు : ఛైర్మన్ సార్, ఈ భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతుల విషయంలో ప్రభుత్వపరంగా యుద్ధప్రాతిపదిక మీద శాసన సభను, కౌన్సిల్‌ను వదలిపెట్టి ప్రజాప్రతినిధుల యొక్క సహకారం లోకల్‌గా తీసుకుని, వాళ్ల కష్టాలలో పాలు పంచుకోవడం గొప్ప విషయం. గౌరవనీయులు నాగేశ్వర రావు గారిని అభినందించాలి. కష్టం వచ్చినపుడు పాలు పంచుకోవడం మానవత్వం. ప్రభుత్వపరంగా చేయడం చాలా సంతోషం. గతంలో కిసాన్‌మోర్చాకి ఛైర్మన్‌గా ఉన్నపుడు బలరామ్ జక్కర్ గారి లాంటి వ్యక్తి వచ్చి పర్యటించి చేసిన కార్యక్రమం ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు. అది బ్యాడ్ లక్. అయినా ఒకళ్లని నిందించడం కాదు. ఉన్నంతలో చాలా ఎక్కువ ఇస్తున్నారు. ఎంత ఇచ్చినా రైతుకి తక్కువే అని గుర్తుంచుకోవాలి. ఏ ప్రభుత్వమైనా సరే. రైతులు చేసే శాక్రిఫైస్ చూస్తే, వారు ప్రజల్ని, దేశాన్ని బ్రతికించడానికి ఎండనక వాననక అనేక రకాలక కష్టాల కోర్చి, పురుగు మందులు, ఎరువులు వేస్తూ, ఈనాడు దేశం బ్రతికి బట్టకడుతోంది అంటే ఆ మహానుభావుల చలవే. వారికి ఇంత ఇచ్చాం కాబట్టి సరిపోతుంది అని అనుకోకూడదు. వారికి ఎంత ఇచ్చినా తక్కువే. యుద్ధ ప్రాతిపదిక మీద త్వరగా శాసనసభలో వారికిచ్చే డబ్బు గురించి ఎనౌన్సు చేయడం చాలా ఆనందదాయకంగా ఉంది. మంత్రి గారిని ఇది పేపరు మీదనే కాకుండా డిస్ట్రిబ్యూషన్ కూడా కొద్ది రోజులలో అయ్యే విధంగా చూసి, అవసరమైతే రెక్టిఫికేషను చేయడానికి ఇక్కడున్న కౌన్సిల్ మెంబర్సు ఇచ్చిన సలహాలను కూడా తీసుకుని న్యాయం చేయడానికి మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, గతంలో కూడా గవర్నమెంటు నష్టపరిహారం పెంచిన మాట వాస్తవం. అయితే అదే సందర్భంలో ఎకరాల లెక్క చెప్పాలి. హెక్టారుకు లెక్క అంటే రెండున్నర ఎకరాలు ఒక హెక్టారు. ఇప్పుడు లెక్క చూస్తే ఎక్కువ పెంచినట్లు ఉంటోంది. కాని ఎకరాల లెక్క చూస్తే తక్కువ ఉన్నట్లు ఉంది. అందుకని ఎక్కువ పెంచలేదని రైతులు అనుకుంటున్నారు. ఇంకా పెంచడానికి అవకాశం ఉందేమో ఆలోచించాలి. ఇంకొక విషయం. న్యాచురల్ కెలామిటీస్‌కి సంబంధించి జీవోలో చాలా లోపాలు ఉన్నాయి. నష్టం 50 శాతం కన్నా పెరిగితే అని అందులో ఉంది. పాక్షికం అంటే ఎంత పర్సంటేజి? దీనికి సంబంధించిన వివరాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. పోయిన సంవత్సరం హెక్టారుకు వెయ్యి రూపాయలు ఉంది. తర్వాత 25% పెంచి, రూ.1250 చేశారు. ఇప్పుడు రూ.4,500 అంటున్నారు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలతో జీవో ఇవ్వడం అవసరం. అదే విధంగా నేచురల్ కెలామిటీస్‌కి సంబంధించి జీవోలొ చాలా లోపాలు ఉన్నాయి. అవి స్పెషల్‌గా డిస్కస్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గొర్లె హరిబాబు నాయుడు: అధ్యక్షా, ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారానికి చాలా అభినందనీయం. గతంలో ఏ ప్రభుత్వమూ కూడా ఇవ్వని రీతిలో ఈ ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తాన్ని వరికి గాని, మొక్కజొన్నకు గాని, వేరుసెనగ, సన్‌ఫ్లవర్, మిర్చి, కూరగాయలకు ప్రకటించడం అభినందనీయం. ప్రభుత్వం తర పున వ్యవసాయ మంత్రి గారిని అభినందిస్తూ మా శ్రీకాకుళం తీర ప్రాంతంలో ఉప్పు మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వేలాది మంది రైతులు ఉప్పు పంటమీద చాలా తీవ్రంగా నష్టపోయారు. వారి విష యంలో గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారిని ఏదైనా ఉపశమనం కలిగించే దానికి ప్రయత్నం చేసి, సహాయం ప్రకటిస్తారని వారు ఎదురు చూస్తున్నారు. మేము కూడా ఆశిస్తున్నాము. దాని కోసం

ఇందులో ఎక్కడా మెన్షన్ లేదు. ఇతర పంటలన్నింటికి ఉంది గాని ఉప్పు పంటను మాత్రం నిర్లక్ష్యం చేయడం జరిగింది. ప్రభుత్వానికి మీ ద్వారా కోరేది, ఉప్పు పంట నష్టానికి రైతుకు ఉపశమనం కలిగించడానికి నష్టపరిహారం లేకపోయినా, రాయితీ అయినా ఇచ్చేలా, కనీసం వారు వినియోగిస్తున్న డీజిల్ మీద సబ్సిడీ అయినా ఇచ్చి, ఉప్పు పంటను పునరుద్ధరిస్తూ, పండించుకోడానికి వీలు కల్పించాలని కోరుతున్నాను. మంత్రిగారు ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, మా నాగేశ్వర రావు గారు చెప్పినట్లు, మంత్రి గారు మంచి ప్యాకేజిని ప్రకటించారు. దీనిలో పండ్లతోటలకు సంబంధించి ముఖ్యంగా మామిడి తోటలకు సంబంధించిన అంశాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఇదే సందర్భంలో విపత్తు జరిగినపుడు రెవిన్యూ పునరావాస శాఖా మంత్రి వెళ్లారు. పేద ప్రజల గుడిసెలు చాలా దెబ్బ తిన్నాయి. రోడ్లు దెబ్బతిన్నాయి. గుడిసెలకు సంబంధించి పునరావాస చర్యలు చేపట్టాలి. ఎందుకంటే, ఇది రైతులకు సంబంధించిన ప్యాకేజీఅయినప్పటికి పేద ప్రజలకు జరిగిన నష్టాన్ని కూడా గమనించి వారికి చేస్తున్న సహాయాన్ని కూడా ఇందులో చేర్చాలని కోరుతున్నాను.

మ. 12.40

శ్రీ బి. చంగల్‌రాయుడు : మంత్రి గారు చాలా తీపి కబురు అందించారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాకు మాత్రం అది చేదు కబురే. మ్యాంగో గురించి ఎక్కడా చెప్పలేదు. హార్టీకల్చర్ డ్యామేజీని కూడా ఒకసారి కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. 1994-99 మధ్యలో ఉప్పెన వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు....సారీ 1989-94 లో ప్రతిపక్షనాయకులు ఒక కొబ్బరిచెట్లుకి... దయచేసి వినండి. నిజం వినాలంటే ధైర్యం ఉండాలి. ఆనాడు ఒక కొబ్బరి చెట్టు పడిపోతే ఎంత నష్టం వస్తుందన్న విషయమై లెక్కవేసి అరవై వేలు కట్టించాలని చెప్పారు. తరువాత మళ్లీ వారు అధికారంలోకి వచ్చిన వెంటనే, ఉప్పెన వచ్చి కొబ్బరి చెట్లు పడిపోయాయి. మేము అరవై వేలు కాదు, ఆరు వేలూ కాదు, ఆరు వందల చొప్పున ఇవ్వమంటే, మూడు వందల రూపాయలు ఇస్తామని అన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు చెప్పడం కాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా నిజాలు చెప్పడం కూడా నేర్చుకోవాలి. చెట్టుకి అరవై వేల రూపాయలు వారు ఆనాడు అడిగారు. పెద్దలు నాగేశ్వరరావు గారు, సీతారాములు గారు పెద్ద హృదయంతో ఇచ్చింది మంచిది అని చెప్పారు. ఆ పార్టీ వారికి మాత్రం అది చాలా చిన్నదిగా కనిపిస్తున్నది.

మిస్టర్ ఛైర్మన్ : మీరు క్లారిఫికేషన్ అడుగుతారా, స్పీచ్ ఇస్తారా.

శ్రీ బి. చంగళరాయుడు : మామిడి పంటకు కూడా ఆ క్రాప్ డ్యామేజీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోకూడా నష్టపరిహారం ఇవ్వడం, పాడైపోయిన వాటిని ప్రొక్యూర్ చేసి తగిన మార్కెటింగ్ అరేంజ్‌మెంట్స్ చేయడం జరిగింది. ఇప్పుడు మీరు కూడా త్వరగానే ఈ రిలీఫ్ ని అనౌన్స్ చేసినందుకు సంతోషం. బడ్జెటు గతంలో కంటే విపరీతంగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో మరికొంత పెంచే అవకాశం ఉంటే పరిశీలించాలని కోరు

తున్నాను. వరి మొదలైన వాటికి ఇచ్చిన రిలీఫ్ ఏమాత్రం సరిపోదు. మంత్రి గారు మాట్లాడుతూ, రైతాంగం పూర్తిగా నష్టపోయిన పరిస్థితి కనిపించిందని, చాలా బాధగా ఉందని అన్నారు. కాబట్టి దీన్ని పెంచే ప్రయత్నం చేస్తారా? ఉప్పు పోయిన వారు ఉన్నారు. వీరి గురించి రాఘవరావు గారు చెప్పడం జరిగింది. వీరికి కూడా నష్ట పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉంది. ఇటీవల నష్ట పరిహారాన్ని కొన్ని చోట్ల ఇచ్చారు. కానీ విశాఖపట్టణం జిల్లాలో రైతులకు, నష్టపోయిన వారికి ఇవ్వలేదు. ఎమ్.ఆర్.ఓ. ఆఫీస్ దగ్గర మేము, కాంగ్రేస్ కార్యకర్తలు, రైతు సంఘాలు ఆందోళన చేసిన విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏమి ఇచ్చాం, ఎంత ఇచ్చామన్నది కాదు. రైతులకు కరెక్టుగా అందిందా, లేదా అనిచూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఐలాపురం వెంకయ్య : అధ్యక్షా, పోయిన సారి మీటింగ్‌లో కూడా చెప్పాను. ప్రకాశం, శ్రీకాకుళం, విజయవాడ, గుంటూరులలో ఇటుకరాయి బట్టీలు చాలా దెబ్బతినడం జరిగింది. వీటికి కూడా నష్ట పరిహారం ఇప్పించాలి. అందరికి అన్ని రకాల మంచి ఏర్పాట్లు చేస్తున్నట్లు గానీ ఈ ఇటుక రాయి బట్టీల వారికి నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు చాలా మంది సభ్యులు మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందే శాసనసభలో స్టేట్‌మెంట్ ఇచ్చారు. దానికి క్లారిఫికేషన్స్ రెవెన్యూ మంత్రి గారు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తరఫున , ముఖ్యమంత్రి గారి తరఫున చేసిన స్టేట్‌మెంట్ వివరాలు, అభినందించినందుకు అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎక్స్‌టెంట్ గురించి అడిగారు, 2,66,754 హెక్టార్లు, ఇందులో ప్రకాశం, గుంటూరు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, కృష్ణా, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాలు, నిజామాబాద్, కడప, కర్నూలు ఈ అన్ని జిల్లాలు ఉన్నాయి. వరంగల్ నుండి ఇంకా వివరాలు రాలేదు. వస్తే, వారికి ఇవ్వడం జరుగుతోంది. ఖమ్మం, వర ంగల్, మిగిలిన జిల్లాల్లో కూడా.. కలక్టర్స్‌కి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నష్టపోయిన ఏ ఒక్కరూ మిస్ కావడానికి వీల్లేదు. పారదర్శకంగా జరగాలి. ఆ లిస్ట్‌లను కూడా గ్రామసభల్లో చదవాలి. ఎక్కడైనా తప్పులు ఉంటే, సవరించాల్సిన అవసరం ఉందని స్పష్టంగా చెప్పాము. ప్రభుత్వం తరఫున నష్టపోయిన ప్రతి ఎకరానికి ఈ ఇన్‌పుట్ సబ్సిడీపెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకొంటుందని మనవి చేస్తున్నాను. కొంత మంది సభ్యులు బాగానే పెంచారని చెప్పారు, ఇంకా పెంచితే బాగుంటుందని అన్నారు. రైతులు నష్టపోయిన దాని కనుగుణంగా లేదని అన్నారు. నేను కూడా రైతునే. మేము ఇచ్చిన ప్యాకేజీతోనే నష్టపోయిన వారికి పూర్తిగా కాంపెన్సేట్ అవుతుందని నేను అనుకోవడం లేదు. ఈ పెంచిన దానితో కూడా అంతా వస్తుందని మేము కూడా అనుకోవడం లేదు. వీలైనంత వరకు ఎక్కువగా పెంచడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేశారు. ఇంత పెద్ద ఎత్తున గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఈ రాష్ట్రంలో, ఈ భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంతపెద్ద ప్యాకేజీ లేదు. ఇది గర్వంగా చెప్పేది కాదు. ఇది రైతు ప్రభుత్వం, కాబట్టి పెంచడం జరిగింది. 2003-04వ సంవత్సరంలో వరి పంట నష్టపోతే రూ. 1500 హెక్టారుగా ఉంది. దాన్ని 2005వ సంవత్స రంలో రూ.1875గా చేశాము. 2007వ సంవత్సరంలో రూ. 2250 లుగా చేశాము. ఈ రోజు 4500 రూపాయలు చేశాము. అంటే వరికి మూడు సంవత్సరాల క్రితం కేవలం రూ.1500లు ఉంటే ఈ రోజు రూ.4500లు ఒక హెక్టార్‌కి చేశాము. అంటే మూడు వందల శాతం పెరుగుదల. ఇంకా పెంచితే బాగుంటుంది. ఇంత పెద్ద ఎత్తున పెంచడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిగిలిన అన్ని విషయాల్లో కూడా 300% input subsidy డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం పెంచి రైతాంగానికి ఇస్తున్న విషయం మీకు తెలియజేస్తున్నాను. ఈ పరిహారం చెల్లించే విషయంలో గతంలో పాలించిన వారికి అనుభవం ఉండే ఉంటుంది. పేరు ఎల్లయ్యది అయితే ఊళ్లో ఉన్న మల్లయ్య భోజనం చేసేవాడు. కొంత మంది కుమ్మక్కై చేసుకొనేవారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మొదటి ఏడాదిలో అలాగే ఇచ్చాము. కానీ కొన్ని విషయాలు మా దృష్టికి వచ్చిన తరువాత, ఎక్కడ కూడా క్యాష్ ఇచ్చే పరిస్థితి లేదు. రైతులతో బ్యాంక్ అకౌంట్ తెరిపించి ఇచ్చాము. వారి పేరున చెక్కులు ఇవ్వడం వల్ల ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. ఇప్పుడు కూడా అదేప్రకారం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

మ. 12.50

ఏ విధంగా ఇది ప్రత్యేకమైన ప్యాకేజి అని అన్నారు? ఇందాకనే చెప్పాను. 300% ఇన్‌పుట్ సబ్సిడీ పెంచడం అనేది గాని, టొబాకో బోర్డుతో మాట్లాడి వారికి రూ.5 వేలు పూర్తిగా నష్టపోతే, పాక్షకంగా నష్టపోతే రూ.2 వేలు వెంటనే చెల్లించే విషయంలో గాని, అలా కొనడమే కాకుండా రంగు మారిన ధాన్యాన్ని ఎఫ్‌సిఐతో మాట్లాడి తప్పకుండా కొనడం జరుగుతుంది అధ్యక్షా. ఏ ఒక్క గ్రామం కూడా వదిలే సమస్య లేదు. ఇది కాకుండా సెనగ. ఇప్పుడు దాని ధర రూ.1100 ఉందని వ్యాపారస్థులు కొంటున్నారు. మేము నిర్ణయించింది కాదు. రైతులు రూ.1700 లకు కొనాలంటే, నష్టమైనా గాని కొనాలని ముఖ్యమంత్రి గారన్నారు. ప్రభుత్వం ఈ రోజు రూ.20-25 కోట్లు నష్టమైనా గాని దానిని భరించడానికి సిద్ధంగా ఉంది. రఫ్ ఎస్టిమేషను రూ.20-25 కోట్లు. ఇంకా ఎక్కువైనా కూడా కొనడానికి సిద్ధంగా ఉన్నాము.

ఇందాకా సభ్యులు చెప్పారు, మిర్చి కూడా ఈ విధంగా ఉందని. తడిసిపోయిందని, దానిని కొనగలుగుతారా అని అడిగేరు. మాకున్న ఇన్ఫర్మేషను – దానికి కూడా మంచి ధర వచ్చింది. రైతులు అమ్ముకోగలుగుతున్నారంటున్నారు. నిజంగా అటువంటి ఇబ్బంది ఉంటే, తప్పకుండా మిర్చిని కొనడానికి పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ బ్యాంకర్సు వాళ్లకు అప్పులు ఇవ్వడం అనేది, లేక రీషెడ్యూలు చేయడం అనేది, జరుగుతుంది.

తర్వాత ఈ హార్టీ కల్చర్ క్రాప్సు గురించి చెప్పారు. వాటి వివరాలు రావాలి. వివరాలు వచ్చేక ఎక్కడైతే నష్టపోయారో వాటికి కూడా ఇదే దామాషాతో ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

తర్వాత ఉప్పు రైతులను గురించి చెప్పారు. అక్కడ అసెంబ్లీలో కూడా గౌ. ముఖ్యమంత్రి గారు అనౌన్సు చేశారు. ఎక్కడైతే ఈ ఉప్పు రైతులు నష్టపోయారో వారికి కూడా నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. కేవలం ఈ పంటల గురించే కాదు. రోడ్ల గురించి, బీద వారికి గుడిసెలు అవీ పోయి వుంటే వాటి గురించి, నా వద్ద వివరాలు లేవు. నిన్నటి రోజు గౌ. ముఖ్యమంత్రి గారు సంబంధిత ఇంజనీర్సుకు, కలెక్టర్లకు కూడా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. భారీ వర్షాల వల్ల ఎక్కడెక్కడ ప్రభుత్వ ఆస్తులు గాని, ప్రజల ఆస్తులు గాని నష్టపోయిందో దానికి సంబంధించి కూడా ప్రభుత్వం ఆ గైడ్‌లైన్సు ప్రకారం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఒక విషయం నేనిక్కడ మనవి చేయాలి. నిన్నటి రోజు గౌ. ముఖ్యమంత్రి గారు ఒక సమావేశం పెట్టారు. అసెంబ్లీలో జరుగుతున్నపుడు నేనిక్కడ ఉండవలసిన అవసరం ఉంది. మీరు పోయిరండి అని అంటే, నేను, రెవిన్యూ మినిస్టరు గారు, ఇన్‌ఛార్జి మినిస్టరు గారు పోయి వచ్చాము. నిజంగా చాలా బాధ కలిగించే విషయాలు. ఇటువంటి వర్షం అనేది ఈ వంద సంవత్సరాలలో మూడవ సారి. అకాలమైన వర్షం అని పెద్దలు రోశయ్య గారు కూడా అంటున్నారు. చూసిన తర్వాత చాలా బాధ కలిగింది. వచ్చేక ముఖ్యమంత్రి గారికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా కేంద్రం నుంచి వెంటనే సహకారం పొందుదామని అన్నారు. సహాయం అర్ధిద్దామని అన్నారు. కేంద్ర బృందం కూడా వెంటనే వచ్చింది. 10,11,12 వ తేదీలలో వర్షాలు వస్తే, 13వ తేదీన మేము వెళ్లాము. 15 వ తేదీన ఆ బృందం వచ్చింది. వాళ్ల నుండి సహాయం అందవలసిన అవసరం ఉంది. నిన్న ఒక సమావేశం ఏర్పాటు చేసి, రెవ్యూ చేస్తే, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఇవన్నీ నిర్ణయాలు తీసుకుంటే, నేను ఒక మాట అన్నాను. ఒక నాలుగు రోజులు ఆగుదాము. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వం కూడా ఏ విధంగా సహాయం చేస్తుందో చూసిన తర్వాత చేద్దామని అంటే, ముఖ్యమంత్రి గారు చాలా కోప్పడ్డారు. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. ఇంకా ఆలస్యం చేయడం మంచిది కాదు అని.

సెంట్రల్ గవర్నమెంటు పేరా మీటర్సు ఏమిటని అడిగేరు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా హెక్టారుకు రూ.2 వేలకు మించి ఇవ్వదు. అది చాలా క్లియర్‌గా ఉంది. అది ఈనాటిది కాదు. ముందునుంచి వస్తున్నది. వాళ్లకేవో గైడ్‌లైన్సు ఉన్నాయి. వాటి ప్రకారం హెక్టారుకు రు.2 వేలు మాత్రమే ఇస్తారు. అంటే వాళ్లు ఇచ్చేది రూ.2 వేలే కదా. అంతకంటే వారు ఎక్కువ ఇవ్వరు కదా. ఇపుడు మనం ఇస్తున్నది గత సంవత్సరం లెక్క ప్రకారం రూ.1875. వాళ్లిచ్చేది రూ.2 వేలే కదా. రెండు వేలు కాదు రూ.1875 ను రెండింతలు చేద్దాం, let us not wait for Central Govt. వారిచ్చినా ఇవ్వకపోయినా, వాళ్లతో సంబంధం లేకుండా మన ఖజానా నుంచి ఇద్దామని, ఫైనాన్సు వారు కూడా భారత ప్రభుత్వం వారు ఇచ్చేది కొంతే ఉంటుంది అన్నారు. దానితో సంబంధం లేదు. ఈ ప్యాకేజి ఇవ్వవలసిందే. ఇవ్వండి అని గౌ. ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగింది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డిస్ట్రిబ్యూషనులో కూడా టెనెంట్ ఫార్మర్సు విషయంలో కూడ కొంత ప్రాబ్లెం ఉంది అధ్యక్షా. చట్ట పరంగా ఇక్కడ ప్రకటించడం గాని, నిర్ణయాలు తీసుకోవడం గాని ఇబ్బంది ఉండదు. ఇందులో టెనెంట్ ఫార్మర్సు కూడా ఉన్నారు. నేను రిక్వెస్టు చేసేది ఏమిటంటే, ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. పోయినసారి కూడా ఇదే విధమైన ఇబ్బందులు వచ్చాయి. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వర్షాలు వచ్చి, నష్టపోయారు. ఎందుకంటే, భూమి ఇచ్చిన రైతు ఆ కౌలుదారు నుంచి డబ్బు ముందే తీసుకుంటాడు. కౌలు రైతు అనగా పంట పెట్టిన రైతుకు నష్టపరిహారం వెళ్లదు. రైతుకు వెడుతుంది. రికార్డుల్లో నమోదు ఉండదు. అందువల్ల గ్రామాలలో పెద్ద మనుష్యులను, అధికారులను అందరినీ సహకరించమని ఆదేశాలిచ్చాము. రెవిన్యూ వారు గాని, పంచాయతీరాజ్ వారు గాని, అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు గాని, అందరినీ సహకరించమని చెప్పాము.

నేను కోరేది ఏమిటంటే, రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని. రైతులు చాలా మంచివారు. రైతులంత నిజాయతీపరులు మరొకరు ఉండరని చెప్పడానికి నేను ఏ విధమైన

సంకోచమూ పడను. ఎక్కడో ఒకరో ఇద్దరో ఆ విధంగా కాని వాళ్లు ఉంటారు. దయచేసి మీరందరూ కూడా చొరవ తీసుకుని, గ్రామాలలో ఎవరైతే యాక్చ్యువల్‌గా పంట పెట్టి ఉంటారో, కౌలు రైతైనా గాని, లేక భూమి ఆసామైనా గాని, వాళ్లకు ఇది అందించడానికి చట్ట పరంగా నేరుగా ఇవ్వలేము గాని, రైతు పేరిట ఇస్తాము. వారిని కూర్చోబెట్టి, వారికి సర్దుబాటు చేయాలి. పోయిన సారి అది సక్సెస్‌ఫుల్‌గా జరిగింది. ఉభయ గోదావరి జిల్లాలలో ఆల్‌మోస్టు 99 శాతం సక్సెస్‌ఫుల్‌గా జరిగింది. వీటిలో కూడా యాక్చ్యువల్‌గా పంట పెట్టినటువంటి రైతులను గాని, కౌలుదార్లను గాని చేర్పించడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను. Thank you.

శ్రీ ఎన్. రాజలింగం : అధ్యక్షా, ప్రకృతి వైపరీత్యాలు కలిగినపుడు డ్యామేజి గురించి కాలిక్యులేట్ చేసిన సందర్భంలో వలస బాధితులకు సంబంధించి నైజాం రాజుల నాటి చట్టం అమలులో ఉంది. కేవలం 50% కన్నా ఒక్క శాతం తక్కువగా వారికిచ్చే పరిస్థితి లేకుండా పోతున్నది. 51% నుంచి 90% వరకూ ఇస్తున్నారనుకోండి. దీనిలో గ్రామంలో ఉన్న అధికారులు రైతులను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంది. నష్టం నష్టమే. 10 నుంచి 15 శాతం వరకూ లెక్కలు తీసుకుంటే రైతులకు అన్యాయం కాకుండా ఉంటుంది. మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : రైతుల దగ్గర కౌలుకు తీసుకున్నపుడు లెక్కల్లో ఎక్కడా లేదన్నారు. అదివ్వడం చట్టపరంగా కష్టమన్నారు. కాని దేవాదాయ భూములను మాత్రం చట్టపరంగా ఆక్షనులో కౌలుకు తీసుకున్నారు. దానికి రికార్డు ఉంది. వాళ్ల విషయంలో ఏమైనా ప్రత్యేకంగా చేయగలరా?

శ్రీ బి. మోహన్‌రెడ్డి : మంత్రి గారు ఇళ్లు కూలిపోయిన వారి చెప్పిన లెక్కలతో కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు. రూముకు ఎంత మొత్తం చెల్లించాలని ఆదేశించారో అది చెబితే బాగుంటుంది.

శ్రీ సిహెచ్. సీతారాములు : ఉప్పు రైతులవి పరిశీలిస్తామని అన్నారు. తప్పకుండా చేయాలి. వాళ్లు ఇబ్బందులలో ఉన్నారు. ఎకరానికి సుమారు రూ.25 వేలు ఖర్చు పెట్టారు. ప్రభుత్వం పరిశీలించాలి. తర్వాత ప్రభుత్వ కౌలు భూములకు కూడా వచ్చే సంవత్సరం వెసులుబాటు కల్పించే విధంగా ప్రయత్నించాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇది కౌలుదారులకు సంబంధించి, ఎండోమెంట్సు ల్యాండ్సుకు సంబంధించి నాకు కన్‌ఫ్యూజన్ ఉంది. ఫిక్సు చేసి, కౌలు రద్దు చేయమనా? లేకపోతే ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇతరులకు ఇచ్చినట్లే ఇవ్వాలనా? ఇతరులకు ఇచ్చినట్లే చిన్న రైతులకు, మార్జినల్ ఫార్మర్సుకు ఆ ఎక్స్టెంట్ మేరకు ఇవ్వడం జరుగుతుంది.

మ.1.00

పోతే రికార్డ్సులో ఉండాలి, ఉంటుంది గనుక అది ఇవ్వడానికి అభ్యంతరం లేదు. కాని దేవాదయ శాఖ ఫిక్స్ చేసుకున్న కౌలు మొత్తాన్ని రద్దు చేసే అంశం. అది పర్టికులర్‌గా ఒక పర్పస్ కోసం దేవాలయ మెయింటెనెన్స్ కోసం. అది రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి ఉండదు, అది సమస్య లేదు.

తరువాత 50 పర్సెంట్ అనే దాని మీద, ఏదైనా ఒకటి విస్తృత స్థాయిలో ఒకటి ఫిక్స్ చేసుకున్నప్పుడు కొన్ని నారమ్స్ పెట్టుకుంటాం. ఈ డ్యామేజ్ అనేది మనం ఎలా క్యాలుక్యులేట్ చేస్తామంటే, క్వాంటిటీ, క్వాలిటీ రెండూ తీసుకొని 50 పర్సెంట్‌కి తగినట్లు తీసుకుందాం అనుకుందాం. ఈ నారమ్స్ ఫిక్స్ చేసుకున్నప్పుడు విస్తృత స్థాయిలో చేశాం. ఒన్ పర్సెంట్ అదేదైనా ఉంటే మళ్లీ మనం కూర్చొని, దాని మీద ఎక్సర్‌సైజ్ చేయాలి. ఏదోఒక గైడ్‌లైన్స్ క్రింద ఎక్స్‌ర్‌సైజ్ చేసే వాళ్లకు మనం ఇస్తాం. టాప్‌లెవెల్‌లో బ్యురోక్రాట్స్‌గాని ఆ ప్రతినిధులు గాని అందరం కలిసిచేస్తాం. అది కొద్దిగా ఇబ్బందే. ఒన్ పర్సెంట్ క్యాలిక్యులేట్ చేయడం, కచ్చితంగా ఉందనంటే, కొన్నిసార్లు ఉండకపోవచ్చు.

శ్రీ చేరుపల్లి శీతారాములుః 25 పర్సెంట్ పెట్టండి సార్.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అది మళ్లీ ఆ గైడ్‌లైన్స్ ఫిక్స్ చేసుకున్నప్పుడు, ఆ పెరామీటర్స్ పెట్టుకునే సందర్భం వచ్చినప్పుడు, ఇట్లాటివన్నీ పరిగణనలోకి తీసుకొని చేసుకుందాం. ప్రస్తుతానికి ఇది దేశంలోను, గతములో రాష్ట్రములోను ఎప్పుడు లేనటువంటిది. ప్రత్యేకంగా ఈ సందర్భాన్ని పెట్టుకొని, ఫిబ్రవరిలో వచ్చిన వర్షాల వలన కమర్షియల్ క్రాప్స్ పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి గనుక, వారిని ఆదుకోవడానికి చేసిన చాలా విషయాలు ఇందులో కవర్ అవుతాయి.

ప్రత్యేకంగా సెనగ విషయం ఇప్పుడే మంత్రిగారు చెప్పారు. వారు మార్క్ ఫెడ్ ద్వారా కొనిపించడం ద్వారా, చాలా సమస్యలు పరిష్కారం అయిపోతాయి. ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు కూడా రైతులు ముందుగా అడిగేదేమిటంటే, గడిచిన అనేక సందర్భాలలో కేలామిటి వచ్చినప్పుడు, ఇచ్చిన ఇన్ పుట్ సబ్సిడీ చాలా నామినల్‌గా వుంది. అది ఇచ్చినందువల్ల ఏమి ప్రయోజనం ఉండదండి. ఇది కొనిపించే ప్రయత్నం చేయండి అని అడిగారు.

అందుకోసమే చాలా ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు, ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని రూ.1100 చొప్పున కరీదుచేస్తున్న సెనగల్ని రూ.1700 పెట్టి కొనాలని నిర్ణయం తీసుకున్నారు. దీంట్లో ఎవరెవరు కవరవుతారంటే, కేవలం In put subsidy small and marginal farmers కి మాత్రమే ఇస్తాము. కాని, కొన్ని ప్రాంతాలలో వందేసి ఎకరాలు తీసుకొని సాగుచేస్తున్న రైతులున్నారు. ఇలాంటి వాళ్లందరికీ ఈ రేటు ఫిక్స్ చేసి కొనడం వల్లనే ప్రయోజనం కలుగుతుంది.

అలాగే, 50 శాతం కంటే తక్కువ నష్టపోయి నేడు ఇన్‌పుట్ సబ్సిడీ అందుకోలేని వారికి కూడా దాని వల్ల ప్రయోజనం కలుగుతుంది. చాలా విస్తృతంగా ఈ ప్రయోజనం ఉంది. అది రూ.20 కోట్లు కావచ్చు, రూ.100 కోట్లు కావచ్చు. ఎంతైనా అది ఇవ్వాలి, ప్రభుత్వమే నష్టాన్ని భరించాలనే నిర్ణయం ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు.

దేశంలో ఇలాంటి ప్యాకేజీ ఎక్కడా లేదు. తక్కువ ఎక్కువ అని మనం ఎలా అంటాం. గతములో ఎప్పుడైనా మనం ఇచ్చి ఉండాలి. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ఇచ్చి ఉండాలి. తక్కువ,

ఎక్కువ అంటే కేలామిటీస్‌లో నష్టపోయనది పూర్తిగా ఇరిగేషన్ మంత్రిగారు చెప్పినట్లు, నష్టపరిహారం అనేది ఇది కాదు. కేవలం ఇన్ పుట్ సబ్సిడీ మాత్రమే. దానికి మూడు రకాలు, పోయినటువంటి గింజలను కొనిపించడం, కొంత ఇన్‌పుట్ సబ్సిడీ రూపేణాఇచ్చి మళ్లీ పంటవేసుకోవడానికి దోహదం చేయడం. చేసిన అప్పుల్ని రీషెడ్యూల్డు చేయించడం, క్రొత్త అప్పు ఇప్పించే ప్రయత్నం చేయడం. ఇట్లాటివన్నీ తీసుకున్నాము, అందుకోసమే చాలా సమగ్రంగా వుంది. అన్నీ ఏది అవసరమైతే అది, మళ్లీ పంటపెట్టుకునేటప్పుడు ఆ విత్తనాన్ని బట్టి ఆ విత్తనంమీద సబ్సిడీ ఇప్పించడం, ఇవన్నీ తీసుకుంటున్నాం. గనుక ఇది ఇప్పటివరకు దేశంలోనూ రాష్ట్రంలోనూ ఇదే ఉత్తమమైన ప్యాకేజీ అని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ఇది తప్పకుండా, సభ్యులందరికీ, రైతులందరికీ కూడా కొంత సంతృప్తి కలిగిస్తుందని ప్రభుత్వం భావిస్తుంది.

## 311 వ నియమం క్రింద ప్రస్తావించబడు అంశాలు

MR.CHAIRMAN: All matters under Rule 311 are postponed at the request of the Members.

## ప్రకటన

## రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, రంగారావుగారు ఇందాక మాట్లాడుతూ ఒక ప్రశ్నకు సమాధానం చెపుతున్నప్పుడు మిత్రులందరూ ఒక డిమాండ్ చేశారు. అటువైపు నాగేశ్వరరావుగారు, ఇక్కడ మాణిక్యరావుగారు చాలామంది అడిగారు. రంగారెడ్డి జిల్లాలో ఒక్క గవర్నమెంట్ డిగ్రీ కాలేజి కూడా లేదు, ఒక కాలేజి ఇప్పించండని అడిగారు. నేను ఆలోచిస్తానని చెప్పాను. సంతోషంగా ఇప్పుడు చెప్పగలిగేది ఏమిటంటే, ముఖ్యమంత్రిగారితో చెప్పి క్రిందకి డిపార్ట్‌మెంట్‌కి వారి దగ్గరి నుండి ఉత్తర్వులు కూడా పంపించారు, త్వరలోనే, దీనిపై చర్యలు ప్రారంభమై అది పూర్తవుతుంది.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రిగారు లేచి సంతోషకరమైన జవాబు చెప్పారు కాబట్టి, చాలా సంతోషిస్తున్నాం, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డాక్టర్ కె.నాగేశ్వర్ః గౌరవ ఆర్థిక మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వెంటనే సానుకూలంగా స్పందించినందులకు ప్రభుత్వానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు చెల్లిస్తున్నాను.

మిష్టర్ ఛైర్మన్ః అందరితరపున ధన్యవాదాలు.

## 2008-2009 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ఇప్పటికే సమయం 1.00 గంటలు అయిపోయింది. మీరు 1.30 గం.లకే ముగిస్తానన్నారు. మళ్లీ దీనిని రేపుకంటిన్యూ చేయడానికి అనుమతిస్తారని ఆశిస్తూ, దీనిని కొనసాగిస్తాను. అధ్యక్షా, బడ్జెట్ సెషన్ అనేది ప్రజాస్వామిక వ్యవస్థలో కానివ్వండి ఏవ్యవస్థలో కానివ్వండి చాలా ప్రాధాన్యత కలిగినటువంటిది. గతములో అయితే బడ్జెట్ సెషన్‌కి, చాలా ఇంతకంటే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగేది. ఎప్పుడు ఏది అనౌన్స్ చేస్తారో అనేటువంటి ఉత్కంఠ చాలా ఎక్కువగా ఉండేది.

బ్రిటీష్ కామన్‌వెల్త్‌లో ఒక ఫైనాన్స్ మినిస్టర్‌గారు, ఒక ప్రెస్ పర్సన్ మార్నింగ్ పిలిచి, మధ్యాహ్నం 3.00 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టాలి. ఉదయం ప్రెస్ ఫ్రెండ్స్‌తో కూర్చొని మాట్లాడుతూ, సిగరేట్ ఆఫర్ చేసి, you take this సిగరేట్ అని అన్నాడు. ఏమిసార్ అని అంటే, రిలాక్స్‌గా ఉన్నారా అన్నారు. అంటే, tomorrow you will not get it at the same price అన్నాడు. ఓహో అలాగా అని సిగరేట్ మంత్రిగారితోబాటు తానుకూడా త్రాగి, బయటకు వెళ్లిపోయి, రేడియోకి ఈ సమాచారం ఇస్తే, రేడియోలో " సిగరేట్ రేట్లు రేపటినుండి పెరగనున్నాయి" అని ప్రకటన వచ్చింది. దానితో మధ్యాహ్నం బడ్జెట్ ప్రజంట్ చేయడానికి వచ్చిన ఫైనాన్స్ మినిస్టర్ గారికి, అపోజిషన్ నాయకులందరూ అది రిఫర్ చేసేసరికి, అతనికి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం లేక, తెల్లకాగితం తీసుకొని రాజీనామా సమర్పించే పరిస్థితి ఏర్పడింది.

శ్రీ బి.మోహన్ రెడ్డి : ఎవరూ, ఏమిటీ అని వివరంగా చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్: తరువాత వారికి సపరేట్‌గా చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు: వారికి తరువాత తప్పకుండా చెపుతాను. ఆర్థిక మంత్రిగారికి కూడా ఇవన్నీ తెలుసు. అంటే అంత ఉత్కంఠ ఉండేది. సరుకులరేట్లు పెరుగుతాయేమోనని, సరుకులను దాచడం మళ్లీ ఆ తరువాత వాటిని బ్లాకులో ఎక్కువ రేట్లకు అమ్ముకుందాం, అనే విధమైన పరిస్థితులు ఉండేవి.

ఎన్.టి.రామారావుగారి టైంలో కూడా లీకేజ్ జరిగి, ఆయనకు కోపం వచ్చి, 32 మంది మంత్రులను ప్రక్కన పెట్టేసిన పరిస్థితులు కూడా ఉన్నాయి. అందులో నేనొకడిని. అంటే విధానాలు అలా ఉంటాయి, పాలించే వాళ్లకి కోపం వస్తుంది, తప్పదు. ఇంత సీక్రెట్ బడ్జెట్ మనం ఈరకంగా బయటపెడుతున్నామనే పరిస్థితి. అదేవిధంగా, చంద్రబాబు నాయుడుగారి టైం వచ్చేసరికి, యనమల రామక్రిష్ణుడుగారు ఫైనాన్స్ మినిస్టర్‌గా వచ్చినప్పుడు, ఆయన ఒక నూతన విధానాన్ని, "జీరో బడ్జెట్ " సిస్టంను ప్రవేశపెట్టడం జరిగింది.

(జీరో బడ్జెట్ ప్రవేశపెట్టారు, జీరో అయిపోయారు అని ట్రెజరీ బెంచీల నుండి ఒక సభ్యుడు అన్నారు)

శ్రీ దాడి వీరభద్రరావు: ఎవరైనా జీరో అవకతప్పదు. ఏ అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. అది మనం తెలుసుకుంటే మనం బాగా ప్రవర్తిస్తాం. మనమే శాశ్వతంగా ఉందామనుకుంటే తప్పులు ఎక్కువ చేస్తాం. ఎప్పటికైనా మనం జీరో అవుతామనుకుంటే మనం తప్పులు ఎక్కువ చెయ్యం.

మిస్టర్ ఛైర్మన్: మీరు ఫిలాసఫీ మాట్లాడుతున్నారా? బడ్జెట్ మీద మాట్లాడుతున్నారా?

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మీరు, రోశయ్యగారు కూడా ఇలాంటిది అప్రీషియేట్ చేస్తారన్న ఉద్దేశంతో మాట్లాడుతున్నాను. తరువాత జీరోబడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఒక క్రొత్తవిధానం

ప్రవేశపెట్టారు. అదేవిధంగా ఈ బడ్జెట్‌ని ప్రజలలోకి తీసుకొని వెళ్లి, ఈ బడ్జెట్ లిట్రేచర్ అంతా కూడా 15 రోజుల ముందు ప్రజలలోకి పంపించి వాళ్లు చర్చలు చేసి, ఆ చర్చలు తాలూకు మినిట్స్ ఏదైనా ఉన్నట్లయితే, ఆ మినిట్స్‌ను క్యాబినెట్‌లోకి తీసుకొని వచ్చి, దానిని పరిశీలన చేసే విధానాన్ని ఆయన ప్రవేశపెట్టడం జరిగింది. అది ఒక విధానం.

ఇవాళ్ల రోశయ్యగారు ఇది వారికి మొదటి బడ్జెట్ ఏమి కాదు. సుమారుగా ఇది 13వ బడ్జెట్ అనుకుంటాను. చాలా ఎక్కువ బడ్జెట్స్‌ని వారు ప్రవేశపెట్టడం జరిగింది. వారు ఆరితేరినవారు. అయితే నేను ఈ బడ్జెట్ చూస్తే, బడ్జెట్‌లో నాకు రోశయ్యగారి తాలుకు అభిప్రాయాలుగాని, ఆశయాలుగాని వారితాలూకు కమిట్‌మెంట్స్ గాని, పేదలకు మనమీద ఉన్నటువంటి ప్రేమగాని అవేవి నాకు కనబడలేదు.

మ.1.10

ఈ బడ్జెట్ చూస్తే నాకు బడ్జెట్‌లో రోశయ్య గారి తాలూకు అభిప్రాయాలు కానీ ఆశయాలు కానీ వారి తాలూకు ఉన్న కమిట్‌మెంటు కానీ, పేదల మీద ఉన్నటువంటి ప్రేమ కానీ అవి ఏమీ నాకు కన్పిస్తున్నట్లు నాకు కనబడటం లేదు. ఇది రాజశేఖర్‌రెడ్డి గారి బడ్జెట్‌లా కన్పిస్తుంది తప్ప రోశయ్య గారి బడ్జెట్‌లా కనబడటం లేదు .

శ్రీ కె. రోశయ్య:- వీరభద్రరావు గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి . రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో నేను ఆర్థిక శాఖా మంత్రిని . ఈ బడ్జెట్ స్థూలంగా మేము చర్చ చేసిన తర్వాత రాజశేఖర్ రెడ్డి గారి ముద్రతో కూడిన బడ్జెట్ ప్రజెంటు చేస్తారు కానీ నా స్వంత బడ్జెట్ ఇంట్లో నా భార్య నేను కూర్చోని వ్రాయము .

శ్రీ దాడి వీరభద్రరావు:- అధ్యక్షా, పి.వి నరసింహ్మరావు గారు ప్రై మినిస్టరుగా ఉన్నప్పుడు నేను ప్రోటోకాల్ మినిస్టరును . వారు హైదాబాదు వచ్చినప్పుడు నేను కలిసి సార్ మీ బడ్జెట్ ప్రజెంటేషన్ బాగుందండీ, it is a good budget అని నేను compliment చేస్తే నేను పెట్టింది ఏముందయ్యా డా.మన్‌మోహన్ సింగ్ ప్రవేశ పెట్టాడు . The credit goes to him అని ఆయన అన్నాడు . ఆ విధంగా బడ్జెట్ ఎవరు తయారు చేశారు అన్నది ప్రాధాన్యం . మొదటి నుంచి కూడా ఆనవాయితీ ఏమిటంటే ముఖ్యమంత్రి గానీ, ప్రై మినిస్టర్ గానీ బడ్జెట్ తాలూకు చర్యలు తీసుకున్నటువంటి దాఖలాలు నాకు ఏం కనబడలేదు . ఎప్పుడు కూడా ఫైనాన్సు మినిస్టరుకే ఆ క్రెడిట్‌ను ఇవ్వడం అనేది ఆనవాయితీగా వస్తుంది . కాబట్టి క్రెడిట్ గానీ, డిస్ క్రెడిట్ గానీ ఫైనాన్సు మినిస్టరుకే చెందుతుందని నా అభిప్రాయం .

సార్, తర్వాత ఒక చిన్న quotation ఏం కాదండీ, ఒకరు మాట్లాడిన స్పీచ్‌ను రిఫర్ చేస్తాను. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికి నాలుగు సంవత్సరాలు అవుతుంది. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రతినిధులు, మంత్రులు ప్రజల కష్ట నష్టాలను పట్టించుకోకుండా స్వంత ప్రయోజనాల కోసం పాకులాడుతున్నారు . అవినీతి పరులుగా తయారవుతూ కోట్లు గడిస్తున్నారు. ప్రజల మద్దతుతో ఎన్నికైన వారు ప్రజా క్షేమం విడిచి నాయకులు తమ క్షేమం, స్వంత ప్రయోజనాల కోసం

పాకులాడటం శోచనీయం . ఇది ఎవరు చెప్పారో మీరు ఎవరైనా చెబుతారా? 2.10.1993 అనంతపురంలో జరిగినటువంటి సద్భావనా యాత్రలో నేటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడినటువంటి మాటలు ఇవి . ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మీద వారు చేసినటువంటి విమర్శలను ఈ రోజు మీకు చెబుతున్నాను . మరి ఇది ఈనాడు వ్రాసి ఉంటే తప్పు, రాజశేఖర్ రెడ్డి గారు చెబితే అది రైటు . సార్ నేను అనేది ఏమిటంటే ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారు ఏం స్టేట్‌మెంటు ఇచ్చారో అలాంటి వాతావరణం, అలాంటి పరిస్థితులు ఈనాడు కూడా ఈ రాష్ట్రంలో ఉన్నాయని చెబుతున్నాను . ఎవ్వరూ ఏం మాట్లాడ వలసిన అవసరం లేదు. Same conditions are prevailing now itself in the state. రాజశేఖర్ రెడ్డిగారు చెప్పిన మాటలు ఏవైతే ఉన్నాయో అవి ఆయన కరెక్టుగా చెప్పారు. కాంగ్రెసు ప్రభుత్వం తన స్వంత పార్టీ అయినప్పటికీ దాన్ని నిక్కచ్చిగా ఆయన మాట్లాడటం జరిగింది. చాలా బాగా కుండ బద్దలు కొట్టినట్టుగా చెప్పారు అని ఆనాడు మేము కూడా అభినందించాము. ఇప్పుడు అలాంటి పరిస్థితులే రావడం అనేది జరిగింది.

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, గౌరవ రాజశేఖర్ రెడ్డి గారు వ్రాసిన పుస్తకం కాదు అది. పేపర్లో ఉన్నది చదువుతున్నారు . దాన్ని ఆథెంటికేట్‌గా తీసుకుని ఒక చట్ట సభలో తీసుకుని అదే కరెక్టు అని చెప్పడం కూడా కరెక్టు కాదు . పేపర్లో రక రకాలుగా వస్తుంటాయి . ఈ చట్ట సభలో జరిగిన విషయాలు కూడా రేపు పేపర్లో వస్తాయి, అవి నాలుగు పేపర్లలో నాలుగు రకాలుగా ఉంటాయి . అందువల్ల మాట్లాడింది అది కరెక్టు అని, అదే పరిస్థితి ఈ రోజు కూడా ఉందని ఆ విధంగా ఆహ్వానించడం అది సరియైనది కాదు . ఏమైనా వివరాలు ఉంటే ఈ విధంగా జరిగింది అని చెప్పండి దాన్ని మేము చూస్తాం, పరిశీలిస్తాం, తప్పులు ఉంటే సరిదిద్దుకుంటాం, తప్పులు లేకుంటే చించి చెత్త బుట్టలో పడేస్తాము .

శ్రీ దాడి వీరభద్రరావు:- సార్, ఏదైనా ఒక స్టేట్‌మెంటును పేపర్లో వ్రాయడం జరుగుతుంది . ఈ వేళ టి.విలు కూడా ఉన్నాయి . ప్రతిదానికీ పేపర్లో పడిన దాన్ని మనం కాదు అనలేము . నిన్న ముఖ్యమంత్రి గారే కొన్ని పేపర్సు చదవకండి అన్న ముఖ్యమంత్రిగారే నిన్న కొన్ని పేపర్లు రిఫర్ చేయాల్సిన పరిస్థితి హౌజ్‌లో ఏర్పడింది . ఆయనే చెప్పారు నేను ఈ పేపర్లు చదువుతున్నాను ఆంధ్ర భూమిలో ఈ విధంగా పడింది అని చెప్పారు . ఏది ఏమైనా ఈ స్టేట్‌మెంటు తప్పో కాదో మీరు పరిశీలన చేయించాలనుకుంటే మీరు చెప్పండీ హౌజ్ కమిటీని వేస్తారు దానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు .

సార్, దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్నాడు గురజాడ . ఇవ్వాళ దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే కొండలోయ్ అంటున్నారు మీరు . దేశమంటే కొండలోయ్, దేశమంటే భూములోయ్, దేశమంటే ఇసుకలోయ్, దేశమంటే ఖనిజమోయ్, దేశమంటే జలయజ్ఞమోయ్, ధన యజ్ఞమోయ్ అంటున్నారు ఇవ్వాల్టి కాంగ్రెస్ వారు. ఇవ్వాళ స్వంత లాభం కొంత మానుకొని గట్టి మేలు తలబెట్టవోయ్ అని గురజాడ అంటే ఆ కొంత అయినా ఎందుకు మానుకోవాలి అంటున్నారు . పూర్తిగా స్వంత లాభంతోనే ప్రభుత్వాన్ని నడుపుదాం . పూర్తిగా స్వంత లాభంతోనే ప్రభుత్వ ఖజానాను వాడుకుందాం . ప్రభుత్వ నిధులను, ప్రధాన నిధులను మన స్వంత

ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందాం అనేటటువంటి తీరు ఇవ్వాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దుల మీద ఉంది అని నేను తెలియపరుస్తున్నాను .

అధ్యక్షా, ఇవ్వాల్టి బడ్జెట్ 1 లక్షా, 436 కోట్ల రూపాయలకు ప్రవేశ పెట్టారు . ఇది చాలా పెద్ద బడ్జెట్ అని ముఖ్యమంత్రిగారు చెప్పారు . ఇతర రాష్ట్రాలు యు.పి లాంటి రాష్ట్రాలను కూడా అధిగమించి మనం బడ్జెట్ చెప్పడం జరిగింది, సంతోషం . బడ్జెట్ ఎంత పెట్టారు అన్నది కాదు, ఆ బడ్జెట్‌లో ఉన్నటువంటి కాంపోనెంట్సు ఏమిటి . ఎవరి మీద మనం వసూలు చేస్తున్నాం . ఎవరి దగ్గర నుంచి మనం ఈ ఫైనాన్సెస్‌ను రాబడుతున్నాం . దీన్ని ఎవరి కోసం తిరిగి ఖర్చు పెడుతున్నాం, ఎవరి ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నాం అన్నటువంటిది చాలా ముఖ్యం . ఇందులో మరి చూసినట్లయితే 48 వేల 551 కోట్లు ప్రణాళికా బడ్జెట్ క్రింద చెప్పడం జరిగింది. కానీ మరి ఇందులో ఉన్నటువంటి కొన్ని items చూసినట్లయితే non-plan expenditureలో include అవ్వాల్సినటువంటి ఈ సమాచారం, సచివాలయం, భూమిశిస్తు పరిశీలన అనేవి ఏవైతే ఉన్నాయో అ items అన్నీ కలిపి 25 వేల 935 కోట్ల రూపాయలు ఈ planలో include అయినట్లుగా చూశాము . అంటే non-plan expenditure ను కూడా ఇందులో కలపడం జరిగింది . దీన్ని బట్టి చూసినట్లయితే మనకు నిజంగా ఖచ్చితమైనటువంటి ప్రణాళికా బడ్జెట్ 22 వేల 586 కోట్లు మాత్రమే అని మాకు కనిపిస్తుంది . అంటే టోటల్ బడ్జెట్‌లో 22 శాతం మాత్రమే ప్రణాళికా బడ్జెట్‌కు సంబంధించి ఖర్చు పెడుతున్నారు . 78 శాతం ప్రణాళికేతర ఖర్చులు పెడుతున్నారు అన్నది మాకు కనిపిస్తుంది . దీంట్లో మనం చూసినట్లయితే ఇందులో కూడా పూర్తి స్థాయిలో 2003-2004లో తెలుగు దేశం ప్రభుత్వం హాయాంలో 48 వేల 885 కోటికి బడ్జెట్ అయింది . ఇవ్వాళ చూస్తే దాన్ని డబుల్ చేశారు . వ్యవస్థ పెరిగింది, లాభాలు పెరిగాయి . కానీ ఇక్కడ పెరిగినటువంటి చూసినట్లయితే స్టేట్ టాక్సెస్ విపరీతంగా పెరిగాయి . కేంద్ర పన్నుల పెరుగుదల ఇవ్వాళ సర్వీసు టాక్సు అన్నీ కూడా రావడం జరిగింది . సుమారుగా సేల్స్ టాక్సు చూసినట్లయితే సేల్స్ టాక్సులో 2003-2004లో 9 వేల 187 కోట్లు ఉంటే ఇప్పుడు 24 వేల 887 కోట్లు ప్రొజెక్టు చేశారు . Excise చూసినట్లయితే 1915 కోట్లు ఉంటే 4 వేల 991 కోట్లకు మీకు ప్రొజెక్షన్ చేయడం జరిగింది . Stamps & Registration 11 వందల 12 కోట్లు ఉంటే 4 వేల 531 కోట్లకు మీరు ప్రొజెక్టు చేశారు . ఈ మూడు సంవత్సరాలలో టోటల్‌గా 20 వేల 609 కోట్ల రూపాయలు కేవలం స్టేట్ టాక్సెస్‌ను పెంపుదల చేయడం జరిగింది . దీనితో పాటుగా కేంద్ర పన్నుల పెరుగుదల చూసినట్లయితే ఇవ్వాళ సర్వీస్ టాక్సు వంటివి hundreds of items వచ్చాయి . దాని ద్వారా 7 వేల కోట్ల రూపాయలు ఇవి కాక సరిపోవు అన్నట్లుగా మళ్లీ మీరు అప్పులను 15 వేల 668 కోట్ల రూపాయలను అప్పులు తీసుకు రావడానికి provision పెట్టారు . ప్రజల దగ్గర వసూలు చేసిన డబ్బు అంతా చాలక ఇంకా అప్పులు చేసే పరిస్థితి రావడం అనేది, ఏ అప్పులైతే చేయకూడదు అని మీరు గతంలో చెప్పేవారో ఆ అప్పులే మీరు 15 వేల చిల్లర కోట్లు ఇందులో పెట్టడం జరిగింది . ఇది కూడా చాలక భూముల అమ్మకం ద్వారా 10 వేల కోట్ల రూపాయలను మీరు సంపాయించాలని ధ్యేయంగా పెట్టుకోవడం అనేది జరిగింది . ఇదంతా చూసినట్లయితే 53 వేల 277 కోట్లు ఈ items ద్వారాగా పెరగడం జరిగింది . Almost half of the amount .

మ.1.20

కాబట్టి దీని తాలుకూ sanctity చూసినట్లయితే, ఇదంతా ఒక boast up బడ్జెటు క్రింద కనిపిస్తుంది. figure పెంచడం కోసం, రాబడి పెరగడం కోసం చాలా కష్టపడ్డారు, ఇందులో ఏమాత్రం కూడ సందేహం లేదు. అయితే దీని వెనుక ఎంత మంది ప్రజల మీద ఈ taxation పడుతుందనేది ఆలోచన చేయాల్సినటువంటి అవసరం వుంది. మేము సంపూర్ణ మధ్యపాన నిషేధాన్ని దశల వారిగా అమలు పరుస్తాం అని ఎన్నికల ముందు ప్రవేశపెట్టినటువంటి ఈ ప్రభుత్వం, ఈ పార్టీ, ఈ వేళ దాన్ని మరచిపోయారు. దాన్ని దశల వారిగానూ వదిలేసి, దాని దిశనే మారిపొయేపరిస్థితిని మీరు తీసుకురావడమనేటువంటిది జరిగింది. కేవలం Excise Department లో అన్ని రకాలుగా మరి రాబడి పెంచుకోవాలనేటువంటి ఉద్దేశంతో మరి దీనిని పెంచడమనేటువంటిది కూడా జరిగింది. బెల్టు షాపులు లక్ష వరకు వున్నాయంటే, మన ముఖ్యమంత్రి గారు బెల్టు షాపులే లేవని ఒక దెబ్బకు కొట్టిపారేశారు అంతే. అందరి హయాంలో వున్నాయి. ఇవాళ బెల్టు షాపులు పెరిగిన టువంటి పరిస్థితులు చాలా ఎక్కువగా వున్నాయి. కాబట్టి ఎందుకు చెబుతున్నానంటే మీరు చెప్పినటువంటి విధానానికి, మీ తాలుకూ ఆశయాలకు, మీ ఆదర్శాలకు వ్యతిరేకంగా మీ బడ్జెటు వుంది. మీరు ఏవైతే ఆనాడు ప్రజలకు హామీలు ఇచ్చారో, ఆ హామీలకు వ్యతిరేకంగా వుంది. ఒక రూపాయ పన్ను extra వేయం మేము. మీ పన్నులు భరించలేము అని ఇవాళ అంటున్నారు మీరు. కాని ఖచ్చితంగా పన్నులు మీరు విధించారు. ఇంకా విధించబోతారు. ఇవన్ని boost up చేసినటువంటి figures ను materialize చేయడంకోసం అని చెప్పి మీరు ఖచ్చితంగా పన్నులు పెంచబోతారు, అందులో ఏ మాత్రం కూడా సందేహం లేదు. పురపాలక సం ఘ ఎన్నికలకు ముందు మీరు హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితులలోనూ పురపాలకసంఘాలలో పన్నులు విధించే ప్రసక్తే లేదని అన్నారు. నమ్మా రు జనం . పురపాలక సంఘాలకు అన్నిటికి ఇచ్చారు. immediate గా మీరు జి.ఓ. issue చేశారు. మొత్తం అన్నిటికి కూడా మున్సిపల్ కమిషనర్లనందరిని కూడా వాల్యుయేషన్ ఆఫీసర్ల క్రింద డిక్లేర్ చేస్తూ, మీరంతా పన్నుల్ని మీ ఇష్టమొచ్చినట్టుగా పెంచుకోండి అని ఉత్తర్వులు జారీ చేయడమనేటటువంటిది జరిగింది.

(అంతరాయం )

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్ : సార్ పన్నులు పెంచారు, మీరు అది కూడా కాదంటే ఎలాగండి?

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ విధంగా పన్నులు పెంచారు, మొత్తం కలిసి మీదన పడ్డారు. కార్పొరేషన్ ఎలక్షన్స్ వస్తున్నాయి.మీరు పన్నులు పెంచితే ఎలాగని కాంగ్రేసు వారందరుకూడా ముఖ్యమంత్రి గారి మీదన పడ్డారు. దాన్ని abeyance లో వుంచండి. విశాఖపట్టణాన్ని abeyance లో వుంచండి. హైదరాబాదును abeyance లో వుంచండి అని చెప్పారు. పురపాలక సం ఘలలో ఇంప్లిమెంటు చేయండి అని అన్నారు. పురపాలక సంఘాల చైర్మన్లు మీ పార్టికి చెందిన వారు వచ్చి గొడవ పెట్టినపుడు మీరు నిలిపివేయండి అని అది చెప్పడం నిజం కాదా. ఏది నిజం కాదండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వీరభద్రరావు గారు చదువుకొని అన్ని విషయాలమీద మంచి అవగాహన కల్గినటువంటి వారు. కాని నేను కోరేది ఒక్కటే,వాస్తవాలు మాట్లాడండి అని. 2002లో ఆనాటి ప్రభుత్వం ప్రతి ఐదేండ్లకి పురపాలక సంఘాల్లో ఈ రకమైనటువంటి పన్నులు పెంచాలి అని

ఒక పాలసీ స్టేటుమెంటుగా జి.ఓ. ఇవ్వడం జరిగింది. మేము వచ్చిన తరువాత ఆ జి.ఓ.ని అమలు చేయడమా, లేదా అని సందేహం వచ్చి కూడా, ఏమైనా వారు చేసిన నిర్ణయం కద ఐదేళ్లు అయ్యింది, ఆ నిర్ణయం ప్రకారం గా పెంచుకోండి అని అన్నాం . అంతకన్న మించి మేము ఇంత వేయమని కూడా చెప్పలేదు.2002లో ఇచ్చిన జి.ఓ.ని ఇంప్లిమెంట్ చేయమన్నాం . దానిమీదట పురపాలక సం ఘ ఛైర్మన్స్ కానివ్వండి, ట్రేడ్ పేయర్స్ కానివ్వండి, ప్రజాప్రతినిధులు కానివ్వండి, కార్పొరేషన్ ఏరియాలో వున్న వాళ్లు కానివ్వండి, వీళ్లందరు రెప్రజెంట్ చేస్తే రాజశేఖరరెడ్డిగారు ఒకటికి రెండు సార్లు మొట్టమొదట్లో ప్రాపర్టి టాక్స్ని ఒక 50% వరకు వుంచుదాంలే అనుకున్నారు. కాని మరొకసారి గట్టిగా వత్తిడి వచ్చే సరికి ఆయన ఎంత ఉదారత అంటే ఎవరిని కాదనేటువంటి పరిస్థితి వుండదు. వచ్చినటువంటి వారిని చూచి, ఓ.కే. అది కూడా వద్దులే అన్నారు. అంతే తప్ప ఇది క్రొత్తగా మేము జి.ఓ. తీసుకువచ్చి వేయటం కాని, సవరించుకోవటం కాని కాదు నెంబరు వన్. రెండు ఇంతకు ముందు మాట్లాడుతున్నవి కూడా ప్రతిమాటకు అడ్డం రావటం కూడా నాకు ధర్మం కాదు. మర్యాద కూడా కాదు. సార్ నేను ఏమంటానంటే మీరు మాట్లాడేటప్పుడు సరిగ్గా information ఇవ్వండి. ఇస్తే బాగుంటుంది. మీరు కూడా ఎవరో ఇచ్చిన information బేస్ చేసుకుని దయచేసి మాట్లాడడం బావ్యం కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, 2002లో ఇచ్చినటువంటి జి.ఓ.ని యథాతథంగా అమలుపరిచామని అంటున్నారు. నేను ఒక మాట అంటాను సార్, చంద్రబాబు నాయుడు గారు చేసినటువంటి పనులను, చంద్రబాబు నాయుడు గారు చేసినటువంటి జి.ఓ.లను, చంద్రబాబు నాయుడు గారు చేసినటువంటి చట్టాల్ని ,ఆయన చేసినటువంటి విధానాల్ని మేము కూడా అమలుపరచబోతున్నాం మాకు ఓటేయ్యండి అని మీరు అడిగారా. మీరు అడుగలేదు కదా,

(చప్పట్లు)

శ్రీ కె.రోశయ్య : సార్, వీరభద్రరావు గారు, ఇట్లా మాట్లాడం మొదలు పెడితే మీ ప్రసంగం సాగదు. ప్రతి మాటకు అడ్డు రావల్సి వస్తుంది. ఇది పద్ధతి కాదు. ఒకటి, నేను ఎందుకు ఇందాకటినుంచి మౌనంగా కూర్చున్నానంటే 1993-94లో ఆనాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంపూర్ణ మధ్యపాన నిషేదం కావాలని, మీ పార్టీ మహాత్మా గాంధీ బొమ్మను వేసుకుని, రాష్ట్రం అంతా తిరిగి, నెల్లూరు లో రైలు ఎక్కితే ప్రతి రైల్వే ప్లాట్‌ఫారంను మీటింగ్ ప్లేసుగా మార్చి ఇవాళ చేరవల్సినటువంటి రైలు మరుసటిరోజు ఉదయం వైజాగ్ తీసుకెళ్లెటట్టుగా రాష్ట్రం అంతా తిరిగి ప్రచారంచేసి అధికారం లోకి వచ్చిన తరువాత ఎంత కాలం సంపూర్ణ మధ్యపాన నిషేదాన్ని అమలు చేశారు, చెప్పండి. మీరు కాదు, ఏదన్న తప్పు వుంటే నేను యస్ తప్పు చేశామని చెబుతాను. చంద్ర బాబు నాయుడు గారు ఏదన్న మంచి నిర్ణయం చేస్తే వాటినన్నింటిని రద్దు చేస్తామని మేము ఎప్పుడు చెప్పలేదే. మేము కాదు. ఇప్పుడు బ్రిటీష్ వారంటే మనకు ఇష్టం లేదు. కాటన్ మహాశయుడు పరదేశీయుడు. అతను గోదావరి మీద, కృష్ణ మీద ప్రాజెక్టులు కట్టాడు. బిట్రీష్ వారిని వెళ్లమన్నాం . ప్రాజెక్టుకు పగల గొట్టామా. ఈ ప్రాజెక్టులు వద్దన్నామా, చంద్రబాబు నాయుడు గారు అనుసరిస్తున్నటువంటి over all విధానాలు మేము పనికిరాకుండా క్లోజ్ చేశాము. కాని చందబాబు నాయుడు గారు కొన్ని పనులు చేస్తే వాటిని కంప్లీట్‌గా వాటిని అమలు చేయమని మేము ఎక్కడ చెప్పలేదే, అన్ని రద్దు చేస్తామని మేము ఎక్కడా చెప్పలేదే. ఉదాహరణకు చూడండి సార్, వారు పవర్ చార్జీస్ పెంచారు 2000లో. మేము వద్దండి అని బ్రతిమాలాడాం . మేమే కాదు రాష్ట్రములో వున్నటువంటి అన్ని పార్టీలు except

రూలింగ్ పార్టీ on that day. వామపక్షాలు కలిసారు, రైతుసం ఘాలు కలిసారు, ప్రజానీకం మొత్తం కూడా efficient గా నడిపితే చాలు, చార్జీలు పెంచక్కర్లేదన్నాం . కాదని చెప్పి పెంచి ప్రజల్లో ఉద్యమం వస్తే కాల్పులు కూడా చేసినటువంటి సం ఘటనలు మీకు తెలుసు. మేము వచ్చిన తరువాత ఈ మూడు సంవత్సరాల పది మాసాల్లో ఒక్క పైసా టారీఫ్ పెంచామా. (చప్పట్లు) పెంచకపోగా, దయచేసి తరువాత మాట్లాడండి. కూర్చోవయ్యా తరువాత మాట్లాడుదువు కాని. రేవంత్ రెడ్డి గారు, ఛైర్మన్ గారి పర్మి షన్ తీసుకుని నేను మాట్లాడుతున్నాను. మీరు కూడా తీసుకుని మాట్లాడండి. కూర్చోండి.

(అంతరాయం)

వీరభద్రరావు గారు, దయచేసి నేను మొట్ట మొదట్లోనే చెప్పా, మీరు మాట్లాడుతున్నప్పుడు ప్రతి మాటకు అడ్డు రావడం ధర్మం కాదు. నాకు గౌరవం కాదని కూడా తెలుసు. ఇందాక మధ్య నిషేధం గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు కూడా నేను ఇక్కడే కూర్చున్నాను కదా, అప్పుడు లేచానా, లేవలేదు.కాని మునిసిపల్ టాక్స్ గురించి కూడా మీరు తీసుకున్నటువంటి నిర్ణయాన్నే మేము అమలు చేశామని చెబితే , చంద్రబాబు నాయుడు చేసిన నిర్ణయాలన్నింటిని మేము అమలు చేస్తామని మీరు ప్రజలకు చెప్పారా అని అడిగితే ఎట్లా . కనుక మీరు మామూలుగా మీరు చేసేటువంటి ప్రసంగం దయచేసి చేయండి. మేము లేచే అవసరం లేకుండా దయచేసి మీరు మాట్లాడండి. మీ మాటాలు వినటానికి సాఫీగా కూర్చుంటాం.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఇప్పుడు మనకు చాలా విషయాల్లో చంద్రబాబు నాయుడు గారి తాలుకూ, తెలుగుదేశం పార్టీ తాలుకూ విధానాల్ని వ్యతిరేకిస్తూ మీరు వాటినన్నిటిని కూడా rectify చేస్తాం, వేరే విధంగా పరిపాలన చేస్తాం, ఒక క్రొత్త ప్రభుత్వాన్ని ఇస్తాం, మీకు స్వర్గం చూపిస్తాం అని చెప్పడం వల్ల ప్రజలు మీకు ఓట్లు వేసారు, మీరు అధికారం లోకి వచ్చారు. ఆనాడు మిమ్ములను నమ్మారు, మమ్ములను నమ్మలేదు, ప్రజలు మీకు ఓట్లు వేశారు. సార్, ఇప్పుడు పవర్ గురించి మాట్లాడారు. పవర్ గురించి ఆనాడు ఏమి మాట్లాడారండి, రాజశేఖరరెడ్డిగారు.

మ.1.30

పవర్గురించి ఆనాడు రాజశేఖర రెడ్డి గారు ఏమన్నారంటే, రోల్ బ్యాక్ అన్నారు. అంటే పాత రేట్సును పునరుద్ధరించండి అని అన్నారు. We will role back అని హామీ ఇచ్చారు. మరి రోల్ బ్యాక్ చేశారా? మేము పెంచిన ఛార్జీలనే మీరు కూడా కొనసాగిస్తున్నారు. వాటిని రోల్బ్యాక్ చేసి పాత రేట్సును మీరు అమలు చేయలేదు. ప్రతి విషయంలోనూ కూడా మీరు విమర్శించి ఓట్లు సంపా దించుకున్నారు. ఆనాడు ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు గారి పేరు చెప్పుకుని ఓట్లు వేయించుకున్నారు. ఈనాడు ఎన్నికలకు పోయే ముందు కూడా చంద్రబాబు నాయుడు గారిని విమర్శించి బ్రతుకుదామనుకుంటున్నారు. ఇంతకంటే అవమానం కాంగ్రెసు ప్రభుత్వానికి ఉండదు అధ్యక్షా. మీరు చేయాల్సినవి మీరు చేయండి. మీరేం చేశారో అది చెప్పి ప్రజలలోకి వెళ్లండి. ఇప్పుడు కూడా మమ్మల్ని విమర్శించి, 9 ఏళ్లలో ఏం చేశారంటే ఎట్లా?

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారి పేరు ఎత్తకుండా ఒక్క రోజైనా గడిచిందా మీకు? చంద్రబాబు గారి భజన చేయకుండా మీరు చేసేది చెయ్యండి. ఈ రోజు కూడా చంద్రబాబు నాయుడు గారి పేరు చెప్పుకుంటూ బ్రతుకుతున్నారు. నాలుగు సంవత్సరాలైంది. మీరేం చేశారో చెప్పుకోలేక చంద్రబాబు నాయుడేం చేశాడు, ఎన్టీ రామారావేం చేశాడు, ఇవన్నీ ఎందుకు?

కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి 1999-2000 లో రూ.843 కోట్లు వస్తే, 2003-04 లో రూ.16,124 కోట్లు తీసుకురావడం జరిగింది. అంటే సెంటర్ నుంచి స్టేట్‌కు ఆల్‌మోస్టు డబుల్ ద ఎమౌంట్ తీసుకురావడం జరిగింది. కాని ఈ 4 సంవత్సరాలలో సెంటర్ ఫ్లోస్ రూ. 19,747 కోట్లు మాత్రమే మీరు ప్రాజెక్టు చేశారు. అంటే కేవలం రూ. 3 వేల కోట్లు మాత్రమే మీరు అదనంగా సెంటర్ నుంచి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రం లోను, రాష్ట్రంలోను మీ ప్రభుత్వం ఉంది. దీనిని అదనంగా పెంచడానికి మీరు చేసిన కృషి గురించి మీరు చెబుతారని ఆశిస్తున్నాను. అదే విధంగా మైన్స్ అండ్ మినరల్స్ లో నాన్‌టాక్సు రెవిన్యూ ఈవేళ రూ.1750 కోట్లకి మీరు ప్రాజెక్టు చేశారు. అంటే గతంలో కంటే 2004 కంటే రూ.978 కోట్లు ఎక్స్‌ట్రాగా తీసుకురావడానికి ప్రయత్నం చేశారు మైన్స్ అండ్ మినరల్సులో. ఒక పక్క మినరల్సు రేట్సు విపరీతంగా పెరిగాయి. 3-4 రెట్లు కంటే ఎక్కువ పెరిగాయి భూమి రేట్సు, మినరల్సు రేట్సు. మీరు పాత విధానాలను మార్చవలసిన అవసరం ఉంది. చట్టాలను మార్చవలసిన అవసరం ఉంది. First come first served అనే విధానమే ఇప్పటికీ కొనసాగుతోంది చట్టంలో. దీని వల్ల చాలా కాంప్లికేషన్సు రావడం జరుగుతోంది. కొంత మంది మాత్రమే ఖనిజాలను ఆక్రమించుకుని ఎంజాయ్ చేసే పరిస్థితి ఉంది. రాబడిని పెంచడానికి తగిన ప్రయత్నం చేస్తే, నిజంగా ఒక లక్ష కోట్ల రూపాయలు కేవలం మైన్స్ అండ్ మినరల్సు నుంచి వచ్చే అవకాశాలు చాలా కనిపిస్తున్నాయి. దానిని దృష్టిలో ఉంచుకుని ఫైనాన్సు మినిస్టరు గారు మైన్స్ అండ్ మినరల్సు విధానాలను మార్చి ఏ విధంగా ఎక్కువగా డబ్బు ఖనిజాల నుంచి రాబట్టుకోగలమో అనేది, ప్రకృతి సంపదను అమ్మి ఏ రకంగా మనం తీసుకోగలమో ఆలోచన చేస్తే బాగుంటుంది. రోశయ్య గారు ఆలోచిస్తే దీనిలో సాధిస్తాము. రాజశేఖర రెడ్డి గారు ఆలోచిస్తే మాత్రం మైన్స్ అండ్ మినరల్సు వెళ్లిపోవలసిందే. ఆ తేడా తప్పకుండా ఉంది. కాబట్టి మన ఆర్థిక శాఖా మంత్రి గారు తప్పనిసరిగా రాబడిని పెంచే ప్రయత్నం వారు చేయగలుగుతారని ఆశిస్తున్నాను.

పెర్‌క్యాపిటా ఇన్‌కం చూస్తే, ఆనాడు ఇండియా 2000-01 లో 5.08 కరెంట్ ప్రైసెస్ కింద రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 11.19 రావడం జరిగింది. అంటే ఎక్సెస్ పెర్‌క్యాపిటా ఇన్‌కం ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం జరిగింది. అదే విధంగా 1.83 కాన్‌స్టాంట్ ప్రైస్ ఉంటే, 7019 ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. 1.93 ఇండియాలో ఉంది. అంటే ఇక్కడ కూడా ప్లస్ కనిపించింది. 2001-02 చూస్తే 6.56 ఇండియాలో ఉంటే 8.05 ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. కాన్‌స్టాంట్ ప్రైస్ ఇండియాలో 3.66 ఉంటే 3.84 ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. అప్పుడు కరువు టైము. అంటే అప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఇండియా తాలూకు కాన్‌స్టాంట్ ప్రైస్ కంటే ఎక్సెస్ ఉంది. 2002-03 లో మాత్రమే తగ్గడం జరిగింది. 6.20 ఉంటే 5.04 ఉండటం జరిగింది. కరెంట్ ప్రైస్ 2.01 ఉంటే, మైనస్ 1.31 ఉంది. లెస్ అనేది కేవలం 2002-03 లో మాత్రమే ఉండటం జరిగింది. మిగిలిన అన్ని సార్లూ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్సెస్ గానే ఉంది. ఈవేళ 2004 నుంచి కాంగ్రెసు ప్రభుత్వం హయాములో మిగిలినవి మైనెస్‌లో ఉన్నాయి. కరెంటు ప్రైసెస్ 11.03 ఉంటే మైనస్ 7.78 ఉంది. అంటే మైనెస్ ఉండే పరిస్థితి ఉంది. కాన్‌స్టాంట్ ప్రైస్

చూస్తే ఇండియా 5.50 ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 4.80 మాత్రమే ఉంది. 2005-06 చూస్తే 11.88 కరెంట్ ప్రైస్ ఉంటే, 10.40 ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం జరిగింది. కాన్‌స్టాంట్ ప్రైస్ అయితే 7.93 ఉంటే 7.36 మాత్రమె ఇక్కడ ఉండటం జరిగింది. 2006-07 లో 14.20 కరెంట్ ప్రైస్ ఇండియాలో ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 12.80 ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. ఇది మైనెస్. కాన్‌స్టాంట్ ప్రైస్ 8.13 ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 7.04 మాత్రమే ఉంది. కంటిన్యూస్‌గా చూస్తే పాత కరెంటు ప్రైస్, కాన్‌స్టాంట్ ప్రైస్ రెండూ భారతదేశం కొలమానాలకు తగినట్లు కాకుండా మైనస్‌లో ఆంధ్రప్రదేశ్ ఉంది. ఈ సంవత్సరం 2007-08 లో మాత్రమే ప్లస్ వుండి, మీరు రెక్టిఫై చేయగలిగారు. 11.73 ఇండియాలో ఉంటే 14.83 కి తీసుకురావడం జరిగింది. ఇది ఈ సంవత్సరం మాత్రమే సాధించారు. కాన్‌స్టాంట్ ప్రైస్ చూస్తే ఇండియా 7.55 ఉంటే, 9.35 కు మీరు తీసుకురావడం జరిగింది. 3 సంవత్సరాలు ఏవరేజ్‌గా చూస్తే, మైనస్‌లో ఉండటం జరిగింది. ఈ ఆఖరు సంవత్సరం రెక్టిఫై చెసి, ప్లస్ లోకి తీసుకురావడం జరిగింది. 3 సంవత్సరాలు ఫెయిల్ అయినప్పటికి ఒక్క సంవత్సరం మాత్రం చేశారు. మరింత ఇంప్రూవ్ చేయాల్సిన అవసరం ఉంది.

జిఎస్‌డిపి చూస్తే ఆ లెవెల్సు ఈ రకంగా ఉండటం జరిగింది. ఏవరేజ్‌గా అన్నిటిలో 3 సంవత్సరాలకు తీసుకుంటే, భారతదేశం తాలూకు స్టాండర్డు 14.30 ఉంటే ఆంధ్రప్రదేశ్‌ది 12.15 ఉండటం జరిగింది.

మ.1.40

మూడు సంవత్సరాలలో ఆవరేజ్ చేస్తే, గత సంవత్సరం, ప్రస్తుత సంవత్సరం చూస్తే, 2007-08కి 13.01ఇండియన్ స్టాండర్డ్ ఉంటే, 15.08లకు మీరు తీసుకురావడం జరిగింది. ఈ సంవత్సరం ఇంప్రూవ్ చేశారు. కాన్‌స్టెంట్ ప్రైస్ చూస్తే, మూడు సంవత్సరాల్లో ఆవరేజీలో 8.82కి, 8.18 మాత్రమే సాధించడం జరిగింది. అక్కడ కూడా మీరు మైనస్‌లో ఉన్నారు. ఈ సంవత్సరం 8.73 ఇండియన్ స్టాండర్డ్ ఉంటే 10.37కి పెంచడం జరిగింది. ఈ సంవత్సరం ఉన్న GSDP కానీ, పర్ క్యాపిటా ఇన్‌కంలో ఈ సంవత్సరం రెక్టిఫై చేశారు. గత మూడు సంవత్సరాలు మైనస్‌లోనే ఉన్నారని తెలియజేస్తున్నాను. ఫుడ్ గ్రేన్స్ విషయానికి వస్తే, మీ ప్రభుత్వ కాలంలో వర్షాలు ఎక్కువగా పడ్డాయి. అంతకు ముందు చాలా కరువు పరిస్థితులు ఉండేవి. ఆంధ్ర ప్రదేశ్‌లో కరవు పరిస్థితి 2000-01లో చూస్తే ,160.27 లక్షల టన్నులు ఆ రోజు ఫుడ్ గ్రేయిన్స్ రావడం జరిగింది. 2002, 2003 2004 సంవత్సరంలో తగ్గించడం జరిగింది. మీరు వచ్చిన తరువాత పెరిగిందా అంటే అదీ కనపడలేదు. 2004,2005 సంవత్సరంలో 133.94 ఉంటే, 2005-06 సంవత్సరంలో 169.50 ఉంటే, 2006-07వ సంవత్సరంలో 162.29గా ఉండడం జరిగింది. అంటే కేవలం 2000-01వ సంవత్సరంలో వచ్చిన 160 లక్షల టన్నుల కెపాసిటీ, కేవలం 2005-06లో సంపాదించారు. అంత కంటే ఎక్కవ సాధించాల్సిన అవసరం ఉంది. వర్షాలు బాగా పడ్డాయి. ప్రకృతి సహకరించింది. ప్రకృతి సహకరించినా వీటిని పెంచ లేదు. రైతాంగానికి, వ్యవసాయ రంగానికి ఇక్కడ లోపం ఉందా అంటే అదీ కాదు. దానంతట అది అభివృద్ధి చెందినా, వర్షాలపై ఉన్న అంచనాల కనిపిస్తున్నాయి. ప్రభుత్వ పరంగా సపోర్టు తక్కువైంది. ప్రభుత్వ పరంగా ఇచ్చిన సపోర్టు పెంచితే హెచ్చు రిజల్ట్స్ వచ్చేవని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ముగించండి.

శ్రీ దాడి వీరభద్రరావు : రేపు కంటిన్యూ చేయడానికి అవకాశం ఇస్తారా? రేపు మాట్లాడడానికి అవకాశం ఇస్తానంటే ఆపేస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : ఐదు నిమిషాలు, పదిహేను నిమిషాలంటే ఎట్లా.

శ్రీ దాడి వీరభద్రరావు : తమరు నేడు సభని వాయిదా వేసి, రేపు టేకప్ చేస్తే, నేను రేపు కంటిన్యూ చేస్తాను. ఇప్పుడు ఐదు నిమిషాల్లో పూర్తి చేసే అవకాశమే లేదు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పటికే చాలా సమయం ఇచ్చాను.

శ్రీదాడి వీరభద్రరావు : నేను విప్ గారితో ఇందాకనే చెప్పాను. నాకు గంటన్నర సమయం కావాలి. లేకపోతే నేను పూర్తి చేయలేను.

మిస్టర్ ఛైర్మన్ : ఐదు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు : లీడర్ ఆఫ్ అపోజిషన్‌కి టైమ్ ఇవ్వాలి. ఒకటిన్నర గంటలు నాకు సమయం కావాలి.

మిస్టర్ ఛైర్మన్ : మ్యాగ్జిమం టైమ్ ఇచ్చాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఎక్కడ ఇచ్చారు. నాకు ఇప్పటికి 20ని.లే అయింది.

శ్రీ కె. రోశయ్య : లీడర్ ఆఫ అపోజిషన్ తరపున కూడా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. మీకు ఇబ్బంది లేకపోతే ఈ రోజు మధ్యాహ్నం రెండు గంటల వరకు సభ జరుపుకొందాము. Let him complete. రేపు మిగతా వారు మాట్లాడడానికి అవకాశం వస్తుంది. మీరు నేడు సఫీషియంట్ టైమ్ తీసుకొన్నట్లు అవుతుంది. రెండు గంటల వరకు మీరు మాట్లాడండి.

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రి గార్కి అన్ని విషయాలు తెలుసు. లీడర్ ఆఫ్ అపోజిషన్ కి ఇంత తక్కువ సమయం ఇస్తే కష్టము. కనీసం అరగంటపైనైనా ఇవ్వాలి. రెండు గంటల్లోపు ముగించమంటే సాధ్యం కాదు.

మిస్టర్ ఛైర్మన్ : రెండు గంటల వరకు మాట్లాడండి.

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ విధంగా టైమ్ లిమిట్ పెట్టి, బెల్ కొట్టి ఆపమంటే నాకూ టెన్షన్‌గా ఉంటుంది. నాకు మీ అధికారుల ద్వారా వచ్చిన ఇన్ఫర్మేషన్ ఏమంటే, ఈ రోజు నన్ను ఇనీషి

యేట్ చేయమని, తరువాత రేపు ఉదయం కంటిన్యూ చేయమని ఛైర్మన్ గారు చెప్పారని అధికారులు చెప్పారు. దీనిపైనే నేడు మాట్లాడం జరుగుతోంది.

మిస్టర్ ఛైర్మన్ : రెండు గంటల వరకు పూర్తి చేయండి. నేను ఇంత సేపు మాట్లాడతానని you cannot fix the time. You leave it to me. Complete it by 2'O clock. Your efficiency lies there.

శ్రీ దాడి వీరభద్రరావు : నాకు మినిమం అర గంట కావాలి. రేపు కంటిన్యూ చేయమంటే చేస్తాను. ఇప్పుడు కంటిన్యూ చేయమంటే చేస్తాను. అది మీ డిస్క్రీషన్‌కే వదిలి పెట్టాను.

MR. CHAIRMAN : If everybody dictates like that, it is not possible.

శ్రీ దాడి వీరభద్రరావు : మేము ఎవ్వరం డిక్‌టేట్ చేయలేదు. మీరు ఇస్తానంటే నేను పూర్తి చేస్తాను.

MR. CHAIRMAN : I am not giving.

SRI. DADI VIRABHADRA RAO ; O.K. Thank you Sir.

(అంతరాయం)

శ్రీ కే. రోశయ్య : వీరభద్రరావు గారు, మనం సభను ఒక సామరస్య భావంతో నడుపుకోవాలి. మీరు అలగడం కానీ, ఇటు ఇంకొకరు అలగడం కాని పద్ధతి కాదు. ఇప్పటి వరకు ఎంత సమయం తీసుకొన్నారని కూడా నేను అడగడం లేదు. ఛైర్మన్‌గారు క్లోజ్ చేయమంటే, నేను ఇంటర్వీన్ అయి మీ మాటకు సపోర్ట్ చేస్తూ, రెండు గంటల వరకు సమయం ఇవ్వాలని అడుగుతున్నాను. మనం ఐదు నిమిషాలు అటు ఇటు సర్దుకోవాలి. లేకపోతే, నేను మాట్లాడను అంటే అది గౌరవానికి భంగంగా ఉంటుంది. దయచేసి కంటిన్యూ చేయండి. ఈ రోజు లీడర్ ఆఫ్ అపోజిషన్ కంటిన్యూ చేస్తే రేపు మిగతా వారు కంటిన్యూ చేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : టైమ్ ఫిక్స్ చేయమని మన అసెంబ్లీ రూల్స్‌లో ఉంది. టైమ్ ఫిక్స్ చేసి ఇంత సమయం ఇస్తున్నానని, మీరు ఇచ్చి దాని తరువాత ఆపేయండి అంటే నేను ఆపేస్తాను. అది లేదు. మీరు అంతా ఎంతంత సేపు మాట్లాడారని నేను అడగలేదు. ఛైర్మన్ గారు నువ్వు ఆపేసేయి అంటే నేనేమి చేయలేదు.

(అంతరాయం)

ఛైర్మన్ గారు ఏమి చెపుతారో దాని ప్రకారం చేస్తాను. నాకు ఎంత సమయం ఇస్తారో చెపితే దాని ప్రకారం నేను అడ్జుస్ట్ చేసుకొంటాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు మాట్లాడండి. మీరెంత సేపూ మాట్లాడుతూనే ఉన్నారు కదా. దయ చేసి ముగించండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : నేను కంపల్సరీగా మాట్లాడతానని అనడం లేదు. ఎమ్.ఎల్.ఏ. గారు లంఛ్‌కి పిలిచారు. దానికి వెళతామని ఎమ్.ఎల్.ఏ.లు రెక్వెస్ట్ చేశారు. అది ఛైర్మన్ ఇష్టం.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :అధ్యక్షా, మనం సభా సాంప్రదాయాలను గౌరవించాల్సిందే. సభ్యులను సంతృప్తి పరచడానికి మీరు చేసే ప్రయత్నాన్ని అభినందించాల్సిందే. ఏదేమైనా ఇక్కడ కొంత మందిమి షుగర్ పేషంట్స్‌మి ఉన్నాము. వారిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. మిమ్మల్ని మేము దృష్టిలో పెట్టుకొంటాము. With due respect to the Chair, Opposition leader అంత ఓపెన్‌గా హౌజ్‌లో అడిగిన తరువాత ..... ఈ రోజు మ. 1.30 వరకు సభని నడుపుకొందామని అనుకొన్నాము. కుదరలేదు. ఇంకా 15 నిమిషాలు అయింది. రోశయ్య గారు 15 ని.లు ఖర్చు చేశారు. ఆ 15 నిమిషాలు కూడా ఇస్తామన్నాము.

మ. 1.50

Sir, let us understand the things. It has already become late. అర్థం చేసుకోండి. రేపు కొనసాగిద్దాము. అరగంటో, 20 నిమిషాలో ఇవ్వాళ ఇక్కడ జరగదండీ.

శ్రీ కె. రోశయ్య : నాగేశ్వర రావు గారూ, వారు 2 గంటలతో ముగించమంటే ఇంకో 15 నిమిషాలు కావాలన్నారు. దానికి కూడా మేం అంగీకరిస్తున్నాం . ఇప్పుడు షుగర్ పేషెంట్సు అన్నారు నిజమే, కొన్ని సందర్భాలలో లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతున్నప్పుడు వారు కోరినంత టైం ఇచ్చి వారు ప్రసంగం పూర్తి చేస్తే , మిగిలిన వారు రేపు మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. ఆ ఉద్దేశ్యంతోనే, నాకూ ఇబ్బందే. మీరు చెప్పిన విధంగా అయినా కూడా వారు ఈ ప్రసంగాన్ని కొనసాగించి ఇవ్వాళే ముగించమని కోరుతున్నాం .

శ్రీ దాడి వీర భద్ర రావు: ఛైర్మన్ గారు నన్ను మధ్యలోనే ఆపుతారు అది తప్పదు. టైం ఎక్కువ తీసుకుంటే వారికి కూడా ఇబ్బందే కదా?

శ్రీ కె. రోశయ్య: ఒక వేళ ప్రిపేర్ కాకపోతే, ప్రిపేర్ కాలేదని అడగండి. అంతేగానీ , మాట్లాడితే ఛైర్‌ని చూపించి మీరు ఆపుతారు అనడం ఏమిటి? వారికి అవకాశం ఇవ్వాల్సిందిగా అందరం కలసి అడుగుతూ ఉంటే వారు ఛైర్మన్ గారు కూడా అంగీకరించారు, మీరు కొనసాగించమని వారు చెప్పారు.

శ్రీ దాడి వీరభద్ర రావు: చెప్పమనండి. కొనసాగించమని, వారు చెబితే నేను కొనసాగిస్తాను. తమ ఇష్టం . (అంతరాయం) కోపంగా ఉన్నారు నా మీద .

శ్రీ బి. మోహన రెడ్డి : ప్రారంభించండి. ఎంత విలువైన సమయం వేస్ట్ అయిందో చూడండి.

శ్రీ దాడి వీరభద్ర రావు : మీ డైరెక్షన్ కావాలండీ.

మిస్టర్ ఛైర్మన్ : ఏం డైరెక్షన్ కావాలి? వాట్ మోర్ .... మైకు ఇచ్చాము. అన్నీ ఇచ్చాం . ఇంకేం కావాలి?

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, సంవత్సరానికి ఒక్కసారి వచ్చే ఆపర్చ్యూనిటీ సార్ ఇది.

మిస్టర్ ఛైర్మన్ : అందరికీ తెలిసిందే కదా ఇది.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఈ బడ్జెటును ప్రవేశ పెట్టేటువంటి అవకాశం కాంగ్రెసు పార్టీకి ఇది ఆఖరు సారి సార్. అందుచేత.......

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు ఇదంతా ఎందుకు? దానిగురించా అండీ మాట్లాడేది. దాని గురించా మాట్లాడటం . సంబంధం ఉందా? నీవు వీరబ్రహ్మంవా?

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, ప్రభుత్వాన్ని విమర్శించవద్దంటారా?

మిస్టర్ ఛైర్మన్: ప్రభుత్వం ఇంత టైం ఇచ్చి మిమ్మల్ని మొదలు పెట్టమంటే ఇదా?

శ్రీ దాడి వీరభద్ర రావు : ఇట్స్ ఎ పార్ట్ ఆఫ్ మై స్పీచ్ సార్.

మిస్టర్ ఛైర్మన్ : మాట్లాడమంటే మాట్లాడకుండా 5 నిమిషాలు కూర్చున్నావు సీట్లో. మళ్లా నన్ను పట్టుకుని.....

శ్రీ దాడి వీరభద్ర రావు : మీరు నన్ను కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేయకండి సార్. నేనెలా మాట్లాడాలో దయచేసి మీరు నన్ను కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేయకండి సార్. నేనెలా మాట్లాడాలో మీరు కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధంగా కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తే మాత్రం అవదుసార్.

మిస్టర్ ఛైర్మన్ : స్టార్ట్ చేయమని చెబితే మీరు.....

శ్రీ దాడి వీరభద్ర రావు : అంటే ఒక సెంటెన్సు నేను మాట్లాడటానికి ప్రయత్నం చేస్తే తమరు అడ్డంకి వస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : నువ్వు బిగిన్ చేయవయ్యా. వాళ్లు ఎవరూ మాట్లాడరు.

శ్రీ దాడి వీరభద్ర రావు : నేను ఏం తప్పు మాట్లాడాను సార్?

మిస్టర్ ఛైర్మన్: నువ్వు ఆఖరు అన్నావు.

శ్రీ దాడి వీరభద్ర రావు: అవును ఆఖరు అన్నాను. తమ బాధ ఏమిటండీ? నేను ఆఖరు బడ్జెటు సమావేశం అన్నాను. ఛైర్మను గారికి వచ్చిన బాధ ఏమిటి?

మిస్టర్ స్పీకర్ : వీరభద్ర రావు గారూ, ఎవరు ఎన్ని చెప్పినా ప్రజలు అర్థం చేసుకోవద్దని చెప్పండి. నేను ఇంతసేపూ చెప్పాను. మిమ్మల్ని అడిగాను . అందరూ ఏకగ్రీవంగా మిమ్మల్ని అడిగారు. మొదలు పెట్టమని చెబితే సీట్లో కూర్చుని లేచి ఇది ఆఖరు అంటారా? ఏం మాట్లాడతారండీ?

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : వీరభద్ర రావు గారూ .....

మిస్టర్ ఛైర్మన్ : వారిని మాట్లాడమని చెబితే, 5 నిమిషాలు సీట్లో కూర్చుని , ఇప్పుడు రెచ్చగొడితే, నేను ఎవరిని అనాలి? అటువారిని, ఇటువారిని సైలెన్సుగా ఉండమని చెప్పాను. ఎవరైనా సరే లిమిట్‌లో ఉండాలి. 5 నిమిషాలు సీట్లో కూర్చున్నావు. చెప్పమని చెబితే లేచి , ఒక సందర్భంలో చెబితే శుద్ధి ఉందిగాని, సందర్భం లేదు ఏం లేదు, ఏం మాట్లాడతావయ్యా నీవు.

(అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : వీరభద్ర రావు గారూ, నాగేశ్వర రావు గారూ, మీరందరూ పెద్దలు, సాక్షులు. నిన్న మైక్ విరగదీసి పారేశారు. ఇప్పుడు మాట్లాడమని అందరూ రిక్వెస్టు చేస్తూ ఉంటే,

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు : మర్యాదగా మాట్లాడండి. ప్రభుత్వాన్ని విమర్శించకుండా మాట్లాడాలా?

శ్రీ కె. రోశయ్య : చాలా మర్యాదగా మాట్లాడుతున్నాం . మిమ్మల్ని కరెక్టు చేయడానికి కూడా కాదు. మీరేమన్నారు. ఇదే ఆఖరిబడ్జెటు అన్నారు. మేం విమర్శించ కూడదు అని మేమేమీ దయనీయంగా అడగడం లేదే. అడగలేదే. ఆ దుర్గతి మాకు పట్టలేదే? మీరు మాట్లాడిన ప్రతి మాటకూ రెండింతలు గట్టిగా జవాబు చెప్పగల సత్తావున్న వాళ్లమే తప్ప, వద్దు మాట్లాడబాకండి అడగం . ఒకటి మీరు ఆఖరి బడ్జెటు అన్నారు. టేకిట్ లైట్లీ. ఇంకో బడ్జెటు ఉందండీ? మీరెందుకు

ఆ విధంగా వస్తారు? వీరభద్ర రావు గారూ, నిన్న మీరు మైకు విరగదీసి పారేస్తే, మీ మీద కోపమే ఉంటే అలా ఊరుకుంటారా? ఏమిటండీ ఇది? మీరు ఇప్పటికి 15, 16 నిమిషాలు అయింది, వాద ప్రతివాదాలలోనే సమయం గడచిపోతోంది.

(అంతరాయం)

మాట్లాడవద్దా అంటారేమిటి? మాట్లాడమని చెప్పానుకదండీ.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఛైర్మన్ గారు అడ్డుకుంటున్నారు.

శ్రీ కె. రోశయ్య : మీ ఉద్దేశ్యం అంటే వారు అక్కడ గానీ, మేం ఇక్కడ గానీ లేకుండా ఉంటే మాట్లాడతారా? ఏమిటండీ ఇది ? చదువుకున్న వారు మాట్లాడే మాటలా ఇవి?

శ్రీ దాడి వీరభద్ర రావు : చివరి బడ్జెటు అని అనకూడదా?

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, వాస్తవంగా బడ్జెటు మీద రాజకీయం మాట్లాడుతున్నారు. మీరు కరెక్టుగా నడుపుతున్నారు. అనవసరంగా ఆఖరి బడ్జెటు అంటే ఎవరికి అయినా కోపం రాదా?

(అంతరాయం )

శ్రీ దాడి వీరభద్ర రావు : ఇది ఆఖరి బడ్జెటు. అందులో ఏమీ తేడా లేదు. (అంతరాయం ) వారు మా పట్ల పక్షపాతం చూపుతున్నారు. టిడిపి అంటే కోపం. వారు ఆ విధంగా మాట్లాడ కూడదు. మేం మాట్లాడటం మొదలు పెట్టగానే, ఒక్క సెంటెన్సు మాట్లాడగానే అడ్డుతగులుతున్నారు. వారు కాంగ్రెసు ఏజెంటా? ........

(గౌరవ సభ్యులు శ్రీ పల్లె రఘునాథ రెడ్డి, శ్రీమతి మసాల పద్మజ, శ్రీ సిహెచ్.సీతారాములు, శ్రీ వై.వి. బాబూ రాజేంద్ర ప్రసాద్ తదితరులు తమ సీట్ల నుంచి బయటకు వచ్చి నిలబడ్డారు)

మిస్టర్ ఛైర్మన్: మీ మీ సీట్లలో కూర్చోండి. ప్లీజ్ గో టు యువర్ సీట్స్ .

శ్రీ వై.వి. బాబూ రాజేంద్ర ప్రసాద్: ఆయనను మాట్లాడనీయండి అధ్యక్షా. మీరు చెప్పింది వినడానికా మేం ఇక్కడకు వచ్చింది? కూర్చోవడానికా ఇక్కడకు వచ్చింది?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఇది పెద్దల సభ. ఒక్క నిమిషం . మీరు వెల్‌లోకి రావలసిన అవసరం లేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ దాడి వీరభద్ర రావు : వారు బాగా పక్షపాతం చూపిస్తున్నారు. తెలుగు దేశం పార్టీ అంటే వారికి చాలా కోపం . వారు కాంగ్రెసు వారి పక్షం ఉన్నారు. ఛైర్మన్ గారు మా మాటలు వినాలి. వారు మాకు అవకాశం ఇవ్వనందుకు నిరశనగా మేం వాకౌట్ చేస్తున్నాం .

(అంతరాయం )

**(Then Telugu Desam Party Members staged a walk-out from the House)**

మ. 2.00

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ఇది చాలా దురదృష్టం సార్, పెద్దల సభకు కళంకం తె చ్చేరీతిలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎం.ఎల్.సీలు ఇక్కడ ప్రవర్తించడం అనేది చాలా దురదృ ష్టం. దీనిని పూర్తిగా మేము ఖండిస్తున్నాం. ఇక్కడ మేము అంతా ఉన్నాం సార్, అందరు కూడా ముక్తకంఠంతో కండిస్తున్నాం. 20 నిమిషాలు మీరు మైక్ ఇచ్చినారు, మైక్ ఆన్‌లోనే ఉంది.

MR. CHAIRMAN: No, No hear me at 12.50 p.m. you have closed your statement. 12.50 కి వాళ్లు బిగిన్ చేశారు, మధ్యలో కంటిన్యూగా మాట్లాడుతూనే ఉన్నారు. I said 5 minutes, 5 minutes, 3 టైమ్స్ I had exteded it. మళ్లీ వాళ్లు లేచి సబ్జెక్ట్ ఏదో మాట్లాడమంటే. ఆ సబ్జెక్ట్ వదిలేసి, ఇదే ఆఖరి బడ్జెట్ అంటే, న్యాచురల్‌గా సభ్యులు రియాక్ట్ అయ్యారు. నేను అన్నా ఇట్లా మీరు అన్నప్పుడు వాళ్లు రియాక్ట్ అవుతారు. ఈ సబ్జెక్ ఏదైతే ఉందో, దానిపైన డిస్కషన్ చెయమని నేను చెప్పాను. అది కాదు ఏదైనా సభను భంగపరచాలి, సభను ఇబ్బంది పెట్టాల, మనుషులను ఇబ్బందులు పెట్టాల. ఎవరినో ఇబ్బందులు పెట్టాలని ఒక నెపము ప్రొటెస్టు చేశారు. అందువల్ల time was given, even at the request of the Members and everybody had agreed for that also. 2.15 వరకు కూడా చేయమన్నాం. అంటే దాదాపు ఒక గంటన్నర టైం కూడా ఇచ్చాము. అందువల్ల ఇవ్వమంటే మళ్లీ రెచ్చగొట్టవద్దని చెప్పాను. మనుషులను అనవసరంగా ఏ సభ్యుడిని ప్రొవోక్ చేయవద్దు. You continue your discussion on general budget అన్నప్పుడు కూడా వారు ఇదే ఆఖరి బడ్జెట్ అని 5 నిమిషాలు సైలెంట్‌గా ఉండి, మరలా మొదలుపెట్టారు. There I said it is not good on the part of the any Member to provoke anybody. ఎవరినీ ప్రొవోక్ చేయవద్దని చెప్పాను.

అంతేగాని, It is my right to guide the House properly, and to use its time properly. I want to go on record. టైమ్ ఎవరు కూడా ప్రొవోక్ చేయకుండానే మొదటి నుండి కూడా చెపుతున్నాను. ఇక్కడ అక్కడ అందరికీ చెపుతున్నాను. ఆరోజు రాజేంద్ర ప్రసాద్ ప్రొవొకేషన్ లేకుండానే, అన్నప్పుడు ఏమి యాక్షన్ లేకుండా రియాక్ట్ ఏమిటని కూడా అన్నాను. నిన్న ఆయన మైక్ విసిరివేసినప్పుడు కూడా I said no, దానిని కూడా నేను పట్టించుకోలేదు. వాళ్లు, మీరందరూ, రాజేంద్ర ప్రసాద్ గారు అన్నారు. ఎందుకు అనవసరంగా వీధినాటకం అన్నప్పుడు కూడా మీరు అపాలజీ అడిగితే నేను అన్నా, He realized his mistake, so, forget it అని నేను I protected him also.

ఎక్కడ అవసరం ఉందో నాకు తెలుసు, రీజనబుల్‌గా protecting everybody, I have got my own limitations ఈ యొక్క సభాసమయాన్ని వృధా కాకుండా కాపాడే బాధ్యత కూడా నాపై వుంది. అందరికీ వర్తిస్తుంది. ప్రభుత్వానికి వర్తిస్తుంది, మినిష్టర్స్‌కి వర్తిస్తుంది, ప్రతిపక్ష సభ్యులకు వర్తిస్తుంది. రూలింగ్ పార్టీలో అందరికీ వర్తిస్తుంది. ఈవిధంగా, సభను మనము అనవసరంగా వృధాచేసుకోకూడదనే ఉద్దేశంతో that is my anxiety and my appeal and appeal to everyone of you to utilize the time properly.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ఇది చాలా దురదృష్టం, మీరేదైతే బాధపడుతున్నారో తప్పకుండా మేము కూడా షేర్ చేసుకుంటున్నాము. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ లేకపోతే ఆయన లీడర్ ఆఫ్ ద అపోజీషన్ ప్రిపేర్ కాలేదనేది చాలా స్పష్టంగా అర్థమవుతుంది. 15 నిమిషాలు మీరు సమయం ఇచ్చిన తరువాత కూడా సభను రెగ్యులేట్ చేయాల్సిన బాధ్యత ఛైర్‌కి ఉంది సార్. చివరికి వాళ్లు అసమర్థత, వాళ్ల చేతకాని తనంతో, మీరు రెగ్యులేట్ చేస్తావుంటే, మీమీద అంటే ఛైర్ మీద అస్పర్షన్స్ లేకపోతే motives attribute చేయడం, ఏమాత్రం మంచిది కాదు సార్. ఇప్పుడు వాళ్లు ఎందుకు వాక్ అవుట్ చేశారు సార్.

నేను అడుగుతున్నాను, మేమందరం ఇక్కడ కూర్చోవడానికి 2.15 నిమిషాలు గాని, 2.30 నిమిషాలు అయినా గాని మేమందరం కూర్చుంటామన్నాం, ఎందుకు వాళ్లు వెళ్లిపోయినారు. ఈరోజు మీమీద కూడా వాళ్లు మాట్లాడేటువంటి మాటలు చూస్తే, సరుకు లేకుండా మీమీద త్రోసి బయటకిపోవడం అనేది సరైనది కాదు. మీమీద ఎవరైనా ఏదైనా చేస్తే, మేము దానిని పూర్తిగా ఖండిస్తున్నాము. మా రిక్వెస్ట్‌సార్, మా రిక్వెస్ట్‌ని దయచేసి ఇంకో సభ్యునికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని మిమ్ములను కోరుతున్నాము సార్. If they are not ready, ఇక్కడ మా సభ్యులు మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నారు.

MR.CHAIRMAN: Mr.Padmaraj is on the list.

శ్రీ చేరుపల్లి సీతారాములుః మీవైపు నుంచి కూడా కొన్ని సందర్భాలలో సమయాన్ని వృధా చేసే విధంగా అతిగా వ్యవహరిస్తున్నప్పుడు, మీ వైపు నుంచి కూడా కొద్దిగా ఓపిక ఉండాలి కదా సార్.

డా.కె.రోశయ్యః సీతారాములుగారు దయచేసి ఆలోచించండి. వారికి టైం ఎంతకావాలంటే అంత ఇవ్వమని చెప్పడం మా దగ్గర నుండి సహకారమా? వ్యతిరేకమా? వారు ఎంతవరకు మాట్లాడాలంటారో అంతవరకు సమయం ఇవ్వడని, వారికి ఇష్టం ఉన్నా లేకపోయినా సభ్యులు నాగేశ్వరరావుగారు అన్నట్లుగా, మాలాంటి వారికి కొద్దిగా ఇబ్బందిగా ఉన్నా, ఇబ్బందిని కూడా సర్దుకొని, మేము వింటామండి కంటిన్యూ చేయండి, ఇవ్వాళ్ల మాట్లాడండి అని అంటే. మాట్లాడకుండా 15 నిమిషాలు నిలుచోని, మాట్లాడమంటారా? అనడం ఏమిటిది? అట్లాటి వాటిని మీరు సమర్థిస్తారా? అట్లా నిలుచుని 15, 20 నిమిషాలు మాట్లాడకుండా, మాట్లాడమంటారా? అని అడగడం న్యాయమేనా?

కనుక దయచేసి ఇటువైపు అటువైపు అని కాదు. సభలో అందరికీ కూడా సమానమైన బాధ్యత వుంది. సంఖ్యరీత్యా ఒకరికి అవకాశం వస్తుంది అధికారానికి, మరొకళ్లకు రాకపోవచ్చు అంతమాత్రంతో అటుకూర్చున్నవాళ్లు విలువ తక్కువ అనుకుంటే పొరపాటు, మేము ఎప్పుడూ అనుకోవడం లేదు. సభలో అందరూ కూడా కలిస్తే, వారు నడపగలుగుతారు. మనం ఇలా అడుగడుగునా అడ్డగించి, సభామర్యాదలను అతిక్రమించి, ఛైర్మన్‌గారి పట్ల రెస్పెక్ట్ లేకుండా మా ఇష్టం అన్నటుగా వ్యాఖ్యానాలు చేయడం ఇది పద్ధతి కాదు. దయచేసి, మనవరకు మనం మర్యాద కాపాడుకుందామని నిన్నకూడా మనవిచేశాను. ఇవ్వాళకూడా చేస్తున్నాను. ప్రతి రోజు ఈ మనవే పునఃశ్చరణ చెసేదానికి ఆస్కారం లేకుండా చూసుకుందాం, సరే మాట్లాడించండి.

శ్రీ జల్లి విల్సన్ః అధ్యక్షా, ఈ సంవత్సర బడ్జెట్‌లో మా పార్టీ వైపు నుంచి పాల్గొనే అవకాశం నాకు కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ చర్చను రేపు కొనసాగించేందుకు అవకాశం ఇవ్వవలసినదిగా తమరిని కోరుకుంటున్నాను.

శ్రీ ఆర్.పద్మరాజుః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిన 2008-09 సంవత్సంపు వార్షిక బడ్జెట్‌పైన నా అభిప్రాయాలను, నా స్పందననుగాని సభముందు ఉంచడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దీనికి ముందుగా గత ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన మేరకు 22 సంవత్సరాల తరువాత, శాసన మండలిని పునరుద్ధరింపజేసి, వెంటనే ఈ సభలో నాకు సభ్యత్వం కల్పించినందుకు, కాంగ్రెస్ పార్టీకి మా నాయకుడైన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారికి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూన్నాను.

2008-09 వార్షిక బడ్జెట్‌లో వివిధ రంగాలకు ఆర్థిక శాఖా మంత్రిగారైన డా.కె.రోశయ్యగారు కేటాయించిన నిధుల మోతాదును విశ్లేషణ చేసినట్లయితే, సమీప భవిష్యత్తులో ప్రభుత్వం యొక్క ఆస్తుల విలువ పెరగడంతోబాటు, ప్రజల సంపద కూడా గణనీయంగా పెరుగుతుందనడానికి ఈ బడ్జెట్ తేటతెల్లమని చెప్పి, ఈ సభముఖంగా చెపుతున్నాను.

గత 3½ సంవత్సరాలుగా ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రజలనుంచి సానుకూల స్పందన లభించినందువల్లే, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సాహసోపేతమైన నిర్ణయాలతో కూడిన బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందనేది సుస్పష్టమని, ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

నీరుమీరు అనే పేరుతో నీటిపారుదల రంగాన్ని అస్తవ్యస్తం చేసిన గత టి.డి.పి ప్రభుత్వం, మూడు ఏళ్లక్రితం డా.రాజశేఖర్ రెడ్డిగారు చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమాన్ని అవహేళన చేసిన వైనం మనందరికీ తెలిసినదే. అసెంబ్లీ ఆవరణలో పూజ్య బాపూజీ విగ్రహం ప్రతిష్టించిన టి.డి.పి ప్రభుత్వం, ఆ మహనీయుడు కాంక్షించిన గ్రామీణ వికాసాన్ని, రైతు శ్రేయస్సును పూర్తిగా విస్మరించి, స్థానిక స్వపరిపాలనను తుంగలో త్రొక్కిందనే విషయం మనందరికీ తెలుసు. అంతేగాక గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం, గత ప్రభుత్వం విస్మరించిన రైతు సంక్షేమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

మ. 2.10

ఈనాడు గత ప్రభుత్వం విస్మరించిన రైతు సంక్షేమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని తమ పొలాలకు అవసరమైన సాగు నీరు అందిస్తే తప్ప రైతుల వెతలు తీరవనే వాస్తవాన్ని తమ పాదయాత్రలో అనుభవ పూర్వకంగా మా నాయకుడైనటువంటి రాజశేఖర్‌రెడ్డి గారు ఆకలింపు చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిగా తమ కళలను సహకారం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని నేను మనవి చేస్తున్నాను . ప్రతి పొలానికి జలం, ప్రతి రైతుకు సేధ్యం అనే నానుడి వాస్తవికతను చెప్పించడం కొస్త జలయాజ్ఞాన్ని వై.యస్.రాజశేఖర్‌రెడ్డి గారు చేపట్టారని చెప్పి నేను మనవి చేస్తున్నాను . మరి నాలుగు సంవత్సరాల క్రితం కేవలం నాలుగు కోట్ల బడ్జెట్‌తోనే సాగినటువంటి ఇరిగేషన్ శాఖ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 16 వేల 500 కోట్ల రూపాయల నిధులతో 2009 వ సంవత్సరానికి 30 లక్షల ఎకరాలతో నీటి ప్రాజెక్టులు చేపట్టి దాంట్లో ఇప్పటికే 12 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి రాబోయే 2009 వ సంవత్సరానికి 22 ప్రాజెక్టులు కూడా సంపూర్ణంగా చేయడం ద్వారా 30 లక్షల 43 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్న సంకల్పంతో ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెల్తుంది అని మనవి చేస్తున్నాను . అదే విధంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలతో కోటి ఎకరాలకు అదనంగా సాగునీరు అందించాలన్న ఆశయంతో ఈనాడు శరవేగంగా నీటిపారుదల ప్రాజెక్టులు ముందుకు వెల్తున్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . గత ప్రభుత్వం హయాంలో పక్కన ఆధునికీకరణ పేరుతో తెలుగుదేశం ప్రభుత్వం కాలం సాగించింది . దానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు కేంద్రంలోని UPA ప్రభుత్వం రూపొందించినటువంటి భారత నిర్మాణం కానీ జాతీయ ఉపాధి హామీ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ అదే సమయంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు తీసుకురావడం కోసం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేస్తూ 5 వేల 850 కోట్ల రూపాయలు తాజా బడ్జెట్ కేటాయింపులే ఈనాడు మీరు చూస్తున్నారు . ఇందిరమ్మ పథకం ద్వారా రాబోయే 2009 సంవత్సరాంతానికి, మార్చి నాటికి 60 లక్షల గృహాలు నిర్మించాలి, పేదలకు గూడు కల్పించాలి అనే ఆశయంతోనే నడుం బిగించిందని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను . తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలైన పేద కళాకారులకు కళలతోనే వారియొక్క జీవితాన్ని నమ్ముకుని కళ కోసమే అంకితమైన ఆ ప్రభుత్వం ఈనాడు 1 కోటి 40 లక్షల రూపాయలకు పెన్షన్‌లు ఇస్తుంటే ఈ బడ్జెట్‌లో 6 కోట్ల 44 లక్షలు దానికి పెంచడం కూడా పేద కళాకారులపైన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అభిమానం, ప్రేమ కనిపిస్తుంది . ఈనాడు చూడండి వృద్ధప్య వితంతు, వికలాంగుల పెన్షన్‌లు మాత్రం ఒక్కసారి చూసినట్లయితే తెలుసగు దేశం ప్రభుత్వం హయాంలో 17 లక్షలు మాత్రమే ఇచ్చినటువంటి పెన్షన్‌లను రాజశేఖర్ రెడ్డి గారు వచ్చిన తర్వాత వారు ఇచ్చినటువంటి రూ.75/-లను రూ.200/-లకు పెంచుతానని చెప్పి గత ఎన్నికల ప్రణాళికలోనే దాన్ని రూ.200/-లకు పెంచాం . దాన్ని 18 లక్షల నుంచి 48 లక్షలకు పెంచిన ఘణత ఈ ప్రభుత్వానికే దక్కింది . వృద్ధాప్యపు పెన్షన్‌లు రూ.200/-లకు పెంచి Sr.Citizens యొక్క ముఖాలలో ఆ ఆనందాన్ని చూసినప్పుడు మా హృదయం ఉప్పొంగి పోతుందని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను .

ప్రాంతీయ విభాగం లేకుండా జల యజ్ఞం కానీ గృహ నిర్మాణం కానీ, పెన్షన్‌ల పంపిణీ కానీ, స్త్రీలకు పావలా వడ్డీకే ఋణాలు ఇవ్వడం కానీ ఈ విలక్షణమైన పథకాలతో పాటు ఆరోగ్యశ్రీ పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్నటువంటి వై.యస్.గారి ప్రభుత్వం అహర్నిషలూ కృషి చేయడం వల్ల

ఈనాడు సాధన సంపత్తితో విశ్వసనీయత పెరిగిందని చెప్పి నేను ఈ సందర్భంగా చెబుతున్నాను . గత మూడు ఏళ్లుగా జరిగినటువంటి ఎన్నికల ప్రణాళిక చూసినట్లయితే ఈ రాష్ట్రంలో జరిగినటువంటి అభివృద్ధి గడిచిన మూడు సంవత్సరాల స్థానిక సంస్థలలో జరిగినటువంటి ఎన్నికలలో చవిచూసినటువంటి విజయాలు అని నేను మనవి చేస్తున్నాను . ఈనాడు మూడు సంవత్సరాలలో స్థానిక సంస్థలలో జరిగిన ఎన్నికలలో మండల జిల్లా పరిషత్ ఎన్నికలు కానీ పురపాలక సంస్థ ఎన్నికలలో కానీ, సహకార సంఘాల ఎన్నికలలో కానీ 90 శాతం విజయాన్ని కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుందంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఎంత విశ్వసనీయత ఉందో ఇదే దృష్టాంతం అని నేను ఈ సందర్భంగా నా ప్రతిపక్షం వారికి చెబుతున్నాను . అదే విధంగా మీకు తెలుసు గర్జన జనవరి 9 వ తారీఖున జరిగిన సాగునీటి కోసం జరిగిన ఎన్నికలలో ఒక్కసారి చూడండి . ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి రైతాంగం అంతా కూడా ఆనందంతో సాగునీటి సంఘాలలో కాంగ్రెస్ పార్టీ అత్యధికమైన సీట్లు సాధించింది మీకందరికి తెలియదా అని చెప్పి అది ఈ రాష్ట్రంలో జరిగే అభివృద్ధే కారణం అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . అదే విధంగా తెలుగు దేశం ప్రభుత్వం దుకాన్, మకాం, రోషిణీ వంటి పథకాలను పెట్టి 49 కోట్ల రూపాయలు వెచ్చించి ఆ వర్గాలను ఊరడించే ప్రయత్నం చేస్తున్నటువంటి తెలుగు దేశం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విధానాన్ని విమర్శించడం సబబు కాదని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . వచ్చే ఆర్థిక సంవత్సరంలో మునుపెన్నడూ లేని విధంగా 181 కోట్ల రూపాయల కేటాయింపులతో మైనారిటీ వర్గాల అభివృద్ధితో పాటు మైనారిటీలకు ప్రత్యేకమైన పాఠశాలలు కూడా ఏర్పాటు చేయడం ద్వారా వారి యొక్క అభివృద్ధికి మేము దోహద పడుతున్నాం . ఇది అన్ని వర్గాల వారికి సముచితమైన న్యాయం చేయాలన్న గమా ఆకాంక్ష మా ముఖ్యమంత్రి గారికి ఇది ఒక దృష్టాంతం అని చెప్పి నేను ఈ సభకు తెలియజేస్తున్నాను . ఉపాధి హామీ పథకం కానీ అదే విధంగా జలయజ్ఞం ద్వారా నేటి నీటి ప్రాజెక్టుల నిర్మాణం ఏ విధంగా జరుగుతున్నాయో స్వయంగా తెలుసుకోవడానికి ఇతర రాష్ట్రాల నుచి అధికారులను కూడా మన రాష్ట్రానికి వచ్చి చూస్తున్నారు . అదే విధంగా విదేశీ ఆర్థిక సంస్థల ప్రతినిధులు సైతం కూడా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో పర్యటించడాన్ని బట్టి వై.యస్. ప్రభుత్వం రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి త్వరితగతిన పయనం చేస్తుంది అని చెప్పి మనవి చేస్తున్నాను .

MR.CHAIRMAN;- The House is adjourned , to meet again at 10.00 A.M., tomorrow, the 27th February, 2008.

Then the House adjourned at 2.17 P.M to meet again at 10.00 A.M., on 27th February,2008.